టెక్స్‌మో మోటార్లు అండ్ పంపులు
ఒకసంవత్సరము గ్యారంటీ * ఫోన్ 3347-గ్రామ్స్: TEXMOTOR
నకిలీలనుచూసి మోసపోకండి
టెక్స్‌మో ఇండస్ట్రీస్ కోయంబత్తూరు

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

Regd H. NO. 506 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 55, సంచిక 210

విజయవాడ, ఆదివారం 3-11-1968 THE ANDHRA PATRIKA ఉదయం *** 10 పుటలు : 15 పైసలు

శ్రేష్ఠమైన వజ్రములు
నాణ్యమైన నగలు
బాపలాల్ & కంపెనీ
రతన్ బజారు, మద్రాసు

యుద్ధాన్ని కొనసాగించడానికే ఉత్తర వియత్నామ్ నిర్ణయం

జాన్సన్ చర్యకు బదులుగా హనోయ్ రేడియో ప్రకటన

శాంతి పునరుద్ధరణకు అమెరికా సేనలు వైదొలగాలని పునశ్చరణ

సింగపూర్, నవంబరు 2:

సంపూర్ణ విజయం సాధించేవరకు అమెరికాతో తాను జరుపుతున్న యుద్ధాన్ని కొనసాగించగలనని ఉత్తర వియత్నాము నేడు స్పష్టంగా ప్రకటించింది.

తమ దేశంపై బాంబింగు విరమించడానికి అమెరికా నిర్ణయించడం, విమాన దాడులు జరిగిన కాలంలో ఇంతవరకు తమ సేనలు 3200 విమానాలను కూల్చివేయడం, విజయసాధనలో పెద్ద ముందడుగు వేయడమేనని పేర్కొంటూ, ఉత్తరవియత్నామ్ ప్రభుత్వం విడుదల చేసిన అధికార ప్రకటనను హనోయ్ రేడియో నేడు ప్రసారం చేసింది.

రేడియో ప్రకటన వియత్నామ్ భాషలో ప్రసారం చేయబడింది.

యుద్ధాన్ని అంతంచేసే విషయమై హనోయ్ ప్రభుత్వం అమెరికా, దక్షిణ వియత్నామ్ ప్రతినిధులతో పారిస్‌లో సంభాషణలు జరుపనున్నదని పై ప్రకటనలో పేర్కొనబడింది.

అధ్యక్షుడు గుయెన్‌వాన్‌థియు నాయకత్వానగల సైగాన్ ప్రభుత్వాన్ని వియత్నామ్ ప్రజల ప్రతినిధిగా హనోయ్ గుర్తించబోదని స్పష్టం చేసింది.

వియత్కాంగ్ గెరిల్లాల రాజకీయ విభాగమైన జాతీయ విముక్తి సంఘటన (ఎన్. ఎల్. ఎఫ్.) ఒక్కటే దక్షిణ వియత్నామ్ ప్రజల తరపున మాట్లాడే అధికారాన్ని కలిగివున్నదని ఈ ప్రకటన తెలిపింది.

ఉత్తర వియత్నామ్‌పై విమానదాడుల విరమణకు అమెరికా అధ్యక్షుడు జాన్సన్ తీసుకున్న నిర్ణయం వియత్నామ్ ప్రజాస్వామ్య రిపబ్లిక్‌కు, జాతీయ విముక్తి సంఘటనకు గొప్ప విజయమని హనోయ్ రేడియో ప్రకటించింది.

ఉత్తర వియత్నామ్‌పై అన్ని రకాల యుద్ధ చర్యలను విరమించి, దక్షిణ వియత్నామ్‌నుంచి తన సైనిక దళాలన్నింటినీ ఉపసంహరించు కొనాలని ఉత్తర వియత్నామ్, అమెరికా ప్రభుత్వాన్ని కోరింది.

పూర్తి విజయం సాధించబడేవరకు, దక్షిణ వియత్నామ్‌ను విముక్తి చేసేవరకు వియత్నామ్ ప్రజలు పోరాటం కొనసాగిస్తారని హనోయ్ ప్రభుత్వం స్పష్టీకరించింది.

దక్షిణ వియత్నామ్ నుంచి అమెరికా తన సైన్యాలను ఉపసంహరించాలని కోరవలసిందిగా వియత్నామ్ ప్రజల పోరాటాన్ని బలపరుస్తున్న అన్ని దేశాలకు హనోయ్ విజ్ఞప్తి చేసింది.

అమెరికా బాంబింగు విరమిస్తున్నట్టు ప్రకటించిన 24 గంటల తర్వాత హనోయ్ రేడియో ద్వారా అధికార ప్రకటన వెలువడడం ఇదే ప్రథమం.

హనోయ్ రేడియో ప్రకటనలో ఇంకా ఈ క్రింది అంశాలు వున్నవి:

"వియత్నామ్‌లో అమెరికా పెద్ద వోట మివి ఎదుర్కోవలసి వచ్చినందున, ప్రపంచ న్యాయంగా ప్రజలు తీవ్రంగా ఖండిస్తూ ఒత్తిడి అధికం చేసినందున ఉత్తర వియత్నామ్‌పై విమాన దాడులను అమెరికా విధిలేక విరమించింది. ఇది యావన్మంది వియత్నామీయులకు ఘన విజయం.

"పారిస్ చర్చలలో దక్షిణ వియత్నామ్ ప్రభుత్వాన్ని కూడా చేర్చడానికి అంగీకరించడమంటే ఆ కీలుబొమ్మ ప్రభుత్వాన్ని వియత్నామ్ ప్రజాస్వామ్య రిపబ్లిక్ గుర్తించినట్లు అర్థం చేసుకోరాదు.

"జాతీయ విముక్తి సంఘటన ఒక్కటే దక్షిణ వియత్నామ్ ప్రజల నిజమైన, అధికారయుతమైన ప్రతినిధి."

"ఉత్తర వియత్నామ్ ఈ క్రింది ప్రతిపాదనలను పునరుద్ఘాటిస్తున్నది:

"1. యావత్తు వియత్నాంలో అమెరికా దురాక్రమణ చర్యలకు వెంటనే స్వస్తి చెప్పాలి.

2. దక్షిణ వియత్నామ్ నుంచి అమెరికా సైన్యాలు, దాని మిత్ర రాజ్యాల సైన్యాలు ఉపసంహరించబడాలి.

3. వియత్నామ్‌లో తన అన్ని స్థావరాలను అమెరికా తొలగించాలి.

4. వియత్నామ్ ప్రజల అంతరంగిక సమస్యల పరిష్కారాన్ని వియత్నామ్ ప్రజలకే విడిచి పెట్టాలి. ఈ విషయాలలో విదేశీ జోక్యానికి తావు లేదు."

మిగత 4 వ పేజీలో

పారిస్ చర్చలలో సైగాన్ పాల్గొనదు

థియూ స్పష్టీకరణ

సైగాన్, నవంబర్ 2: వచ్చే బుధవారం నాడు జరుగనున్న పారిస్ చర్చలలో తమ ప్రభుత్వం పాల్గొనబోదని దక్షిణ వియత్నామ్ అధ్యక్షుడు గుయెన్ వాన్‌థియు నేడిక్కడ ప్రకటించారు.

బుధవారంనాడు జరిగే సమావేశానికిగాను విధించబడిన షరతులకు తమ ప్రభుత్వం అభ్యంతరం తెలుపుతున్నదని అన్నారు.

అధ్యక్షుడు థియు నేటి ఉదయం పార్లమెంటు ఉభయ సభల సంయుక్త సమావేశంలో పై విధంగా ప్రకటించారు. ఈ ప్రకటన వినగానే సభ్యులు పెద్ద పెట్టున హర్ష ధ్వానాలు చేశారు.

హనోయ్, సైగాన్‌ల మధ్య ముఖాముఖి చర్చలు జరిగినప్పుడే శాంతికి దారితీసే పరిష్కారములు ఏర్పడగలవని, హనోయ్ చెప్పు చేతలలో వున్న జాతీయ విముక్తి సంఘటనకు ప్రత్యేక ప్రతిపత్తి కలదని అంగీకరించి తమ ప్రభుత్వం సంప్రతింపులు జరిపేందుకు ఎప్పుడూ మన్నించబోదని గుయెన్‌వాన్

పోలీసు సంక్షేమం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 2: వర్షాకాలంలో జరిగే హైదరాబాద్ గుర్రప్పందెములో వసూలు అయ్యే ఆదాయాన్ని పోలీసు సంక్షేమ నిధికి ఇవ్వాలని గుర్రపందెం అధికారులు నిర్ణయించినట్లు పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఆత్మజయరామ్ నేడు విలేకరులతో చెప్పారు.

"విశాలాంధ్ర పాఠకులకు విజ్ఞప్తి"

విశాలాంధ్ర పత్రికను తన పేరుతో ప్రచురించటానికి వీలు లేదని సివిల్ కోర్టులో శ్రీ కాటంగడ్డి రాజగోపాలరావు నిన్న (1-11-68) తాత్కాలిక ఇంజంక్షన్ పొందినందున పత్రిక ప్రచురణ కొలది రోజులు నిలిపివేయటం అనివార్యం అయిందని తెలపటానికి చింతిస్తున్నాము. త్వరలో తిరిగి పత్రిక వెలువడగలదని ఆశిస్తున్నాం. తాత్కాలికంగా వచ్చిన యిబ్బందిని పాఠకులు, ఏజెంట్లు, ప్రకటనదారులు సహృదయముతో అర్థము చేసుకొని మన్నించుతారని ఆశిస్తున్నాము.

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, తేది 2-11-68 — టి. వెంకటేశ్వరరావు, జనరల్ మేనేజర్.

భద్రతామండలికి నేపాల్ ఎన్నిక

సమితి కార్యాలయం, నవంబరు 2: భద్రతా మండలిలో రెండు సంవత్సరాలపాటు సభ్యులుగా నేపాల్, జాంబియా, స్పెయిన్, ఫిన్లాండ్, కొలంబియాలు నిన్న ఎన్నికైనాయి.

సభ్యత్వ కాలపరిమితి ముగిసిన భారత్, ఇథియోపియా, డెన్మార్క్, కెనడా, బ్రాజిల్ దేశాల స్థానంలో పై దేశాలు ఎన్నికైనాయి.

ఈజిప్టు పౌర స్థావరాలపై ఇజ్రేల్ విమానం దాడులు

అస్వాన్ డామ్‌వద్ద ట్రాన్స్‌ఫార్మర్‌కు నష్టం

కైరో, నవంబరు 2:

ఇజ్రేలీ దళాలు మొన్న రాత్రి ఈజిప్టు భూభాగంపై దాడిచేసి [illegible] నుంచి విద్యుచ్ఛక్తి సప్లయిచేసే ట్రాన్స్‌ఫార్మర్‌కు, నైలునదిపై గల ఒక వంతెనకు నష్టం కలిగించినవి [illegible] ఉత్తరంగా 200 కిలోమీటర్ల [illegible] నాగ్‌హమాది అనే గ్రామం [illegible] త్రి 10 గంటలకు ఈ దాడి జరిగింది. ఈ సంఘటనలో ఒక పౌరుడు మరణించాడని, ఇద్దరు గాయపడ్డారని ఇక్కడి అధికారప్రకటన తెలియజేసింది.



ఆంధ్రప్రదేశ్ 13 వ వార్షికోత్సవ సందర్భంగా నవంబర్ 1 వ తేదీన చార్మినార్‌వద్ద జరిగిన బహిరంగసభలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రసంగిస్తున్న దృశ్యం.

విద్యాసంస్థల్లో నైతిక బోధన

—ముఖ్యమంత్రి విజ్ఞప్తి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, నవంబరు 2:

విద్యార్థులు స్వయంక్రమశిక్షణను అలవాటు చేసుకొనటానికై విద్యాసంస్థలలో అన్ని మతాల నైతిక నియమాలను బోధించాలని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు గట్టిగా కోరారు.

విద్యా సంస్థలలో ఏ మతానికి చెందిన నైతిక విలువలను బోధించకపోవటంవల్ల, మతాలు, ఉద్బోధిస్తున్న ఆత్మ నిగ్రహం వారిలో బాగా లోపించిందని వివేకవర్ధనీ విద్యాసంస్థ వజ్రోత్సవాలకు అధ్యక్షత వహిస్తూ ముఖ్యమంత్రి వివరించారు.

సర్వమత సమానతను తాము గౌరవిస్తామని ముఖ్యమంత్రి చెబుతూ, మత తత్వం, మతము ఒకటిగా భావించరాదని ప్రజలను కోరారు.

మతమునకు, మత తత్వానికి సంబంధం లేదు. పాఠశాలల్లో శాస్త్రీయ విజ్ఞానం, మత బోధన జరగాలి. శాస్త్రీయ విజ్ఞానం వలన వస్తు విజ్ఞానం పెరుగుతుంది. మత విజ్ఞానంవలన వ్యక్తి విలువ తెలుస్తుంది అని ముఖ్యమంత్రి అన్నారు.

ఉత్సవాలకు ప్రారంభోత్సవం చేసిన గవర్నర్ శ్రీ ఖండుభాయ్‌దేశాయ్ ప్రసంగిస్తూ ప్రజలు ప్రయోజనంగల జీవితం గడిపేటట్లు విద్యాసంస్థలు శ్రద్ధ తీసుకొనాలని అన్నారు.

విద్యారంగం విశేషంగా విస్తృతం కావటం చేత విద్యా స్థాయి తగ్గిపోయిందని ముఖ్యమంత్రి, గవర్నరుకూడా తమ ప్రసంగంలో అభిప్రాయం వ్యక్తం చేశారు.

విద్యా సంస్థలను అభివృద్ధిలోకి తీసుకొనిరావటంలో ప్రజలు బాగా కృషి చేయాలని గవర్నరు తమ ప్రసంగంలో అన్నారు. విద్యా సంస్థల అభివృద్ధికి కృషి చేసే ప్రజా సంస్థలకు ప్రభుత్వం తగు ఆర్థిక తదితర సహాయం చేయగలదని గవర్నరు పేర్కొన్నారు.

విద్యారంగం విస్తృతం చేయబడినప్పటికీ అంత సవ్యంగా లేదని ముఖ్యమంత్రి తమ ప్రసంగంలో అన్నారు. స్పష్టంగా తెలుసుకొనకపోయినప్పటికీ విద్యారంగంలో ఏదో లోపం ఉన్నదని మనుకు తెలుస్తున్నది. సమాజంలో ఆత్మ విశ్వాసం లోపించింది. ఇది ప్రమాదకరమైనదని శ్రీ బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు.

ఆర్థిక పుంగోతి వలన ప్రజలలో శీల సంపద పెరుగుతుందని అనుకోవటం ప్రాథమికంగా తప్పు. స్వయం క్రమశిక్షణవలననే శీలసంపద పెరుగుతుంది అని ముఖ్యమంత్రి అన్నారు.

గవర్నరుకు, ముఖ్యమంత్రికి విద్యా సంస్థ అధ్యక్షుడు శ్రీ గోస్వామి రాజా ధనరాజగిర్ జీ స్వాగతం చెప్పారు. సంస్థ కార్యదర్శి శ్రీ వాడేకర్ వందనసమర్పణ చేశారు.

10 సంవత్సరాల క్రితం వివేకవర్ధనీ సంస్థ స్వర్ణోత్సవాలు చేసుకున్నప్పుడు ఆ ఉత్సవాలలో పాల్గొనే అవకాశం శ్రీ బ్రహ్మానందరెడ్డికి లభించింది. ఆ సంస్థ దినదినాభివృద్ధి చెందినట్లుగానే తమ రాజకీయ జీవితాన్ని కూడా ముఖ్యమంత్రి అభివృద్ధి చేసుకున్నారు.

పై అంశాన్ని ముఖ్యమంత్రి తమ ప్రసంగంలో ప్రస్తావించి తమ రాజకీయ జీవితంలో అవిచ్ఛిన్నంగా 12 సంవత్సరాలు మంత్రిగా కొనసాగే అవకాశం లభించినట్లు తెలిపారు. అయితే ఈ సంస్థ ప్లాటినం ఉత్సవాలు జరిగేవరకు తాము ఈ పదవిలో కొనసాగదలచినట్లు అర్థం కాదని ముఖ్యమంత్రి ఛలోక్తిగా అన్నప్పుడు సభికులు నవ్వారు.

బాలలకు ముఖ్యమంత్రి వరం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 2: తలవని తలంపుగా రాజధాని నగరంలో బడి పిల్లలకు నేడు సెలవు లభించింది.

ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవంలో నిన్న పాఠశాల విద్యార్థులు వేలమంది ఉత్సాహంతో పాల్గొన్నారు. వారి ఉత్సాహం చూసి నిన్న ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి చార్మినార్ వద్ద జరిగిన ఉత్సవంలో తమ ఆనందాన్ని ప్రకటించారు.

ముఖ్యమంత్రిని ముగ్ధుణ్ణి చేసిన బడి పిల్లలు తమకొక వరమువ్వదని దానికి అంగీకరించమని ఆయనను అడిగారు. అయితే కోరిక ఏమిటో చెప్పండి అని ఆయన అన్నారు. రేపు మాకు సెలవు ఇప్పించండి అని వారు అడిగారు. అయితే ఇచ్చేశాము వెళ్ళండి అని శ్రీ బ్రహ్మానందరెడ్డి వారికి చెప్పి ఈ రోజు సెలవు ప్రకటించమని విద్యా శాఖాధికారులను ఆజ్ఞాపించారు.

ఈ సెలవు నిన్న గౌరవాభినందన ఉత్సవాలలో పాల్గొన్న పాఠశాలల విద్యార్థులకే ఆ దిలో పరిమితమైంది. కాని తరువాత యీ సంగతి విన్న మిగిలిన విద్యార్థులు వారితోపాటు తమకు కూడా సెలవు యిప్పించమని కోరారు. సరే అని వారికి కూడా సెలవు ఇచ్చారు. నేడు బడి ఉంటుందని వెళ్ళిన విద్యార్థులు సెలవు ప్రకటించగానే సంతోషంతో కేరింతలు కొడుతూ గంతులు వేస్తూ సంతోషంతో గృహాలకు వెళ్ళిపోయారు.

నిన్న ఆంధ్రప్రదేశ్ అవతరణోత్సవంలో 20 వేల మంది విద్యార్థులు చలిని ఎండను లెక్క చేయకుండా ఆరు గంటల సేపు పాల్గొన్నారు. ఇది ముఖ్యమంత్రి ప్రశంసకు ముఖ్య కారణమైంది.

గన్నవరంలో సీమపందుల పెంపకం నమూనా కేంద్రం

స్థాపనకు ప్రపంచ ఆహారసంస్థతో ఒప్పందం

న్యూఢిల్లీ, నవంబరు 2: దుర్భిక్షాలు నిరోధక సంస్థ సహాయంతో ఆంధ్రప్రదేశ్‌లోని గన్నవరంలో సీమపందుల పెంపకం నమూనా కేంద్రాన్ని నెలకొల్పడానికి ప్రపంచ ఆహార సంస్థతో భారతదేశం ఒక ఒప్పందాన్ని చేసికొంది.

ఈ ఒప్పందం ప్రకారం యీ సంస్థ 130 ఉత్తమజాతి పందులను సరఫరా చేస్తుంది. నీటి ఖరీదు రు: 1లక్షకు పైగా ఉంటుందని అంచనా.

గన్నవరంలో బేకన్ ఫ్యాక్టరీని సమీపాన రు. 50 లక్షల ఖర్చులో భారత ప్రభుత్వం నెలకొల్పుతున్నది. ఈ ఫ్యాక్టరీ పరిసర గ్రామాలలోని పందుల పెంపకం దార్లకు బాగా పందులను సరఫరా చేస్తారు. సాధారణ ఆహారంలో బలవర్ధక పౌష్టిక పదార్థాలను సరఫరా చేయడమే యీ ప్రాజెక్టు లక్ష్యం.

ఇదే కార్యక్రమం క్రింద ఆంధ్రప్రదేశ్‌లోని దేశీయ సమీపప్రాంతంలో ఒక్కొక్క పౌలు రాజడిని పెంచేందుకుగాను సీమజాతి స్త్రీ గిత్తలను కూడా దిగుమతి చేసుకొంటారు.

[illegible] లక్షకు సహాయం చేసేందుకు 11 గిత్తలను, 80 పందులను ఉచితంగా దిగుమతి చేసుకొంటారు.

హైదరాబాద్ నుండి సాగర్‌కు డీలక్స్ బస్సులు

హైదరాబాద్, నవంబర్ 2: యాత్రీకుల సౌకర్యార్థం 1968 జులై 26 నుండి హైదరాబాద్‌నుండి నాగార్జునసాగర్‌కు డీలక్స్ బస్సులను రాష్ట్రరవాణాసంస్థ నడుపుతున్నది.

సాగరంనుండి డీలక్స్ బస్సు ఉదయం 7-00 గంటలకు బయలుదేరి, ప్రాజెక్టుకు రాత్రి 10.30 కు చేరుతుంది. వెళ్లేటప్పుడు ఈ బస్సు లేక్‌వ్యూ పాయింట్ సైలాన్, డాం సైట్‌లో మీటుగా వెడుతుంది. నాగార్జునసాగర్‌నుండి సాయంత్రం 3.05 గంటలకు బయలుదేరే డీలక్స్ బస్సు ఎడమ కాలువ వెంబడి ప్రయాణంచేసి హైదరాబాద్‌కు సాయంత్రం 6.30 కి చేరుతుంది.

ఆంధ్రలో గ్యాస్ సిలెండర్ ఫ్యాక్టరీ

అవకాశాలపై పరిశీలనకు ఈ నెల 15 న హైదరాబాద్‌కు నిపుణుల బృందం రాక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) న్యూఢిల్లీ, నవంబర్ 2:

ఆరుకోట్ల రూపాయలతో ప్రభుత్వ రంగంలో ఏర్పాటు చేయదలచిన గ్యాస్ సిలెండర్ కర్మాగారం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రయత్నిస్తున్నది. కేంద్ర పారిశ్రామిక మంత్రిత్వశాఖ ప్రతిపాదించిన ఈ కర్మాగారం స్థాపనకై మరో మూడు రాష్ట్రాలు కూడా ప్రయత్నిస్తున్నాయి.

సంవత్సరానికి ఒక లక్ష సిలెండర్లు ఉత్పత్తి చేసే విధంగా ఈ కర్మాగారాన్ని ఏర్పాటు చేయాలని కేంద్ర పారిశ్రామిక శాఖ భావిస్తున్నది.

కేంద్ర పారిశ్రామికాభివృద్ధి మంత్రిత్వ శాఖ కోరికపై ఈ నెల 15వ తేదీన ఒక నిపుణుల బృందం హైదరాబాద్ వస్తున్నది. రెండవ పరిశీలక బృందం మధ్యప్రదేశ్‌కు, మద్రాసులకు, మూడవ పరిశీలక బృందం ఉత్తరప్రదేశ్‌కు వెడుతుంది.

ఈ కర్మాగారం స్థాపన విషయమై విదేశీ సహకారం పొందడానికి ఒక ప్రతినిధి వర్గం రేపు విదేశాలకు కూడా వెడుతున్నది.

కొత్తగా ఏర్పాటు చేయదలచిన సిలెండర్ కర్మాగారం మొదట్లో భారీ ఉత్పత్తి చేపట్టక పోయినప్పటికీ దానిని విస్తృతపరచి దక్షిణ పరికరాలుకూడా ఉత్పత్తి చేసే దశకు కొనిపోవటం ఖాయమని తెలుస్తున్నది.

ఏ విధంగా చూసినా ఈ కర్మాగారం స్థాపనకు హైదరాబాద్ సరియైన స్థలమని భావిస్తున్నారు. ప్రభుత్వరంగంలో గాని, ప్రయివేటురంగంలోగాని ఏ కర్మాగారం స్థాపించినప్పటికీ రాష్ట్రప్రభుత్వం తగిన సహాయం సౌకర్యం సమకూరుస్తుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అనేకసార్లు హామీ ఇచ్చారు. సిలెండర్ కర్మాగారాన్ని రాష్ట్రంలో స్థాపించేయటానికి రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్ర ఎం.పి. లు కృషి చేయగలరని భావిస్తున్నారు.



ఆర్. కృష్ణమూర్తి - కడప

నీవు యిచ్చటనుంచి వెళ్ళి 3 నెలలు అయినది. నీ జాడ తెలియక నీ తల్లి, తండ్రి, భార్య దుఃఖముతోయున్నారు. చి. సర్మ నాన్న అని కలవరించుచున్నది. వెంటనే కడపకు తిరిగి వచ్చేది. లేక క్షేమము వ్రాసేది.

ఆర్. శేషాచార్లు, కడప.

రేడియో ఇంజనీరింగ్

మీరు ఇంటియందుండే స్వయముగా రేడియోను తయారుచేయు తెలుగు భాషయందే నేర్పించు తొలి సంస్థ. మా పాఠశాలయందు ప్రవేశం వెంటనే 1 రూపాయి మనియార్డరు చేసి మా ప్రిం పెడు ప్రాస్పెక్టస్‌ను పొందండి.

NANDAGOPAL RADIO HOME, 29. KappalPoluChettySt, Madras-21.

నోటీసు

ఇందుమూలముగా సకలమైన వార్కి తెలియజేయడం ఏమనగా శ్రీ యల్. నాగోజీరావు, S/o యల్. గంగారావు of అదోని అయిన నేను కర్నూలు శ్రీరాధాకృష్ణ టాకీస్‌లో యల్. నాగేందర్‌రావు, యల్. బుడ్డురావుగారి భాగభాగం అనగా 0—50 పైసలను పూర్తి కొన్నుంతో 27—7—68 నుండి కరీదుచేసి ఇతర భాగస్తుడయిన యల్. గుండూరావుగారితో కలసి వ్యాపారం చేయుచున్నాము. సదరు యల్. గుండురావుగారి స్వంత బాకీలకు నేను మాత్రం బాధ్యుడను కాను, అని ఇందు మూలకముగా అందరకుతెలియజేయడమైనది

యల్. నాగోజీరావు
మేనేజింగ్ పార్టనర్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
కలప వేలము ప్రకటన

ఇందుమూలముగా సమస్త జనులకు మరియు ముఖ్యజర్లకు తెలియజేయునది మేమవగా 1969 సం. యొక్క కట్టెకూపులు, బోరాన్ స్లీటులు, ఇతర సామాన్యమైనటివి సంవత్సర మరియు జప్తు చేయబడిన 1968 సం. యొక్క తునికి ఆకుం వేలము పట్టిక ప్రకారము తేది 22 నవంబరు 1968 శుక్రవారము ఉదయము 11 గంటలకు నుజేదారి తక్షన్ హాలులో బహిరంగముగా వేలము వేయబడును.

ఇతర వివరములు జిల్లా ఆటవీ శాఖాధికారి కార్యాలయము నుండి తెలుసుకోగలరు.

డి. వి. రావు,
జిల్లా ఆటవీ శాఖాధికారి, వరంగల్.

దర్శి గ్రామ పంచాయతీ
టెండరు నోటీసు

నెల్లూరు జిల్లా, దర్శి గ్రామ పంచాయతీ—ఒక ట్రాక్టర్ (డాన్‌స్టెట్ చెత్తబండి 45 cft గల 5'×3'×3' కొలతలు గల 400/19 ADV టైరు బండి) సప్లయి చేయుటకు సీలుమేసిన టెండర్లు 15—11—68 సాయంకాలం 4 గంటల లోపల ఈ క్రింది నంతకముచేసిన వారిచేగాని వారిచే అధికారము పొందినవారిచేగాని తీసుకోండి, అదే రోజున సాయంకాలము 4—30 గం. అప్పటికి హాజరయిన టెండరు దార్ల సమక్షములో గాని వారి అనుమతి పత్రము పొందినవారి సమక్షములో, వచ్చిన టెండర్లను తెరువబడును. ఇందుకుగాను డిపాజిట్టు రూ. 50—కట్టవలయును. ఇతర వివరములు గ్రామ పంచాయతీ ఆఫీసు పనివేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

ప్రం. యం మహబూబ్, బి.ఎ.,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.
దర్శి గ్రామ పంచాయతి,
29—10—68

ఆంధ్రప్రదేశ్
స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు
విద్యుత్ సౌధ, హైదరాబాద్—4.

చార్టర్డ్ అకౌంటెంట్లు కావలెను

అకౌంట్సు ఆఫీసర్లు 7 ఉద్యోగములకు రు. 600—30—900 స్కేలుపై, నిబంధనల ననుసరించి డి. ఎ, యితర అలవెన్సులపై నియోగింపబడుటకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

ముఖ్యమైన అర్హతలు:— చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా ఇన్‌స్టిట్యూట్‌లో అసోసియేట్/ఫెలో మెంబరుగ వుండవలెను.

అనుభవము:—ప్రసిద్ధి గాంచిన పారిశ్రామిక లేక వాణిజ్య సంస్థ నొకదానియందు ఫైనాన్స్ అండ్ అకౌంట్సు డివిజన్‌లో కనీసము 5 సంవత్సరములకు తక్కువ కాని అనుభవము వుండవలెను.

అదనపు అర్హతలు:—కాస్ట్ అండ్ వర్క్స్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా, ఇన్‌స్టిట్యూట్‌లో అసోసియేట్ మెంబరుగా వుండుట కోరతగినది.

వయసు: 1—10—68 నాటికి 27—35 సం.ల మధ్య వుండవలెను.

పై వివరములు తెలియబరుస్తూ దరఖాస్తులు అభ్యర్థుల స్వదస్తూరితో ఈ క్రింది సంతకపుదారునికి 25 నవంబరు, 1968 లోగా చేరునట్లు కోరబడుచున్నవి. ఇంటర్వ్యూనకు పిల్చిన వారికి రానుపోను రెండవతరగతి ప్రయాణ బత్తెములు చెల్లింపబడును.

వయసుసహా అన్ని సర్టిఫికేట్లయొక్క అటెస్టెడ్ కాపీలు జతపర్చి పంపవలెను.

డి శంకర గురుస్వామి,
సెక్రటరీ,
ఎలెక్ట్రిసిటీ బోర్డు.

విజయవాడలో
కొత్త పాలడిపోలు

విజయవాడ, నవంబర్ 2: ప్రజల సౌకర్యార్థం విజయవాడపట్టణంలో మరి ఆరు పాల విక్రయ కేంద్రాలు వెలకొల్పారు. విద్యాధరపురం, కేదారేశ్వరిపేట, టిప్‌పేట, కన్యకా పరమేశ్వరి క్షేత్రం, ఆలంకార్ థియేటర్, గవర్నర్‌పేటలోని జిల్లా వెటర్నరీ కార్యాలయం వద్ద వీటిని నెలకొల్పారు.

1వతేదీనుంచి విజయవాడ,గుడివాడ, ఏలూరులలోని పాల వినియోగదారులకు పంపిణీ ఎక్కువ ప్రోత్సాహకాల (సబ్సిడీ) పాలు లీటరు రూపాయి చొప్పున చేస్తున్నారు.

కొత్త కార్డులు జారీ చేయడం కొనసాగుతున్నదని, పాత కార్డుల పునర్ధరణ నవంబర్‌లో జరుగుతుందని అసిస్టెంట్ మిల్క్ కమీషనర్ శ్రీ వి. జస్టిన్‌రావు విడుదల చేసిన ప్రకటన తెలుపుతున్నది.

విజయవాడ, నవంబరు 2: ఆంధ్ర రాష్ట్ర గ్రామోద్యోగుల కార్యవర్గం సమావేశం విజయవాడలోని తాలూకా గ్రామోద్యోగుల సంఘం భవనంలో నవంబర్ 4వతేదీన జరుగుతుంది.

కోళ్లు, పశువులకు

పేత మరియు ఫిష్‌మీల్, మినరల్ మిక్చర్, పౌల్ట్రీ లివర్ ఆయిల్, షెల్‌గ్రిట్ & షెల్ Topioca Meal మొదలగునవి దొరకును.

క్వాలిటీ జనరల్ ఇండస్ట్రీస్, చంద్రపాలెం (వయా) పిటాపురం (తూ. గో)

వైద్యము

నత్తియుందా? డా. సూరత్‌కర్ "ఆంటీ స్టామర్ పెట్" వాడి చక్కగా మాట్లాడండి. అనేకులు లాభపడ్డారు. Ramakant Bros 480, Shanwarpeth, Poona-2. ఉత్తరాలు ఇంగ్లీషులో వ్రాయవలెను.

అమ్మకము

హైదరాబాద్ (ఆం.ప్ర) అబిడ్స్ లో పెద్ద ఒక పెద్ద గృహము అమ్మకమునకు కలదు. వివరములకు మంతాజ అహ్మద్‌ఖాన్‌ను శలవు గాని రోజులలో పోన్ 36493 లో ఉదయం 10 30 నుంచి 2 వరకు, శెలవు రోజులలో నెం. 49555 లో ఉదయం 11 లోగా సంప్రదించ వచ్చును.

ఖాళీ ఉద్యోగ స్థానము

శస్త్రచికిత్స, ప్రసవకర్మ శాస్త్రమునందు అనుభవముగల క్రైస్తవ డాక్టరు ఆంధ్రప్రదేశములో విడుబ్రోలు నందు 100 పడకల గిల్ మివన్ జనరల్ ఆసుపత్రి యందు పనిచేయుటకు కావలయును. యోగ్యతానుభవమును బట్టి జీతము నిర్ణయించ బడును. పూర్తి వివరములతో ఈ క్రింది వారికి దరఖాస్తు చేయవలెను. శ్రీ రాష్ట్రీయ వాయుకులు, దక్షిణ సైన్య ముఖ్య స్థానము, 1—సి, రిథర్‌డన్ రోడ్డు, పేపేరి, మద్రాసు—7.

వేలము అమ్మకము

ఫెరస్, టిన్‌ఓలబుల్ స్క్రాప్, గర్డర్స్, 45 గాలను పీపాలు, పనికిరాని లోలింగ్ స్టాకు వగైరాలను, మైసూరు నందలి సదరన్ రైల్వే జనరల్ స్టోర్స్ డిపో, యందు, 6—11—68 తేదీనాడున్న పెరంబూరు నందు 13—11—68 తేదీననూ, రెండు దినములలోను ఉ. 9 గంటలకు కలెక్టరేట్ ఆఫ్ స్టోర్సు వారి ఉత్తర్వుల ప్రకారము, ముగ్రే & కంపెనీ, మద్రాస్—1 వారిచే వేలములో అమ్మబడును.

ది చోడవరం కో ఆపరేటివ్ అగ్రికల్చరల్ అండ్ ఇండస్ట్రియల్ సొసైటీ లిమిటెడ్
గోవాడ, చోడవరం తాలూకా
విశాఖపట్నం జిల్లా

టెండరు నోటీసు

1968—69 చెరకు ఆట సీజనులో విశాఖపట్నం జిల్లాలోని ఫ్యాక్టరీ వ్యవహార స్థలములో చెరకు ఉత్పత్తి చేయు గ్రామములనుండి ఫ్యాక్టరీలోని కేన్ కేరియర్‌వరకు చెరకు చేరవేయుటకుగాను కంట్రాక్టు పద్ధతి లారీలు నడుపుటకు లారీ యజమానులు గాని వారి అనుమతి పొందిన ఏజంట్లుగాని మరియు ఇతరులనుండి సీలువేయబడిన టెండర్లు 15—11—1968 తేదీ సాయంత్రం 4గంటలవరకు ఆహ్వానింపబడినవి.

ఇతర టెండరు షరతులమైన్యోలు ఫ్యాక్టరీ ఆఫీసునుండి రు 5—లు నగదుగాగాని మనియార్డరు ద్వారాగాని చోడవరంలో చెల్లింపబడు బ్యాంకు డ్రాఫ్టు రూపములోగాని చెల్లించి ఫ్యాక్టరీ పని చేయు దినములలో పనివేయు గంటలలో పొందవచ్చును.

ఎస్. ఆర్. గోవింద రాజన్, I.A.S.
ఆఫీసర్—ఇన్‌చార్జి
గోవాడ, తేది 24—10—1968

ది నెల్లూరు కో ఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్సు లిమిటెడ్,
కస్తూరిదేవి నగర్, పొగతోట, నెల్లూరు—1

సవరణ నోటీసు

తేది 30—10—68 గల విజయవాడ & మద్రాసు దినపత్రికల 2వ పేజీ 1 & 2 కాలములలోని పై ప్రకటన 1వ ప్యారా iii వ లయిటులో "టెండర్లు అమ్మకమునకు గడువు కాలము 18—11—68 నుండి 2—11—68 వరకు" అని పొరబాటున ప్రకటింపబడినది. సదరు తేదీలను "18-11-68 నుండి 22-11-68 వరకు" అని సవరించి చదువుకోగోరడమైనది.

బాంబింగ్ విరమణ: సైగాన్ సమ్మతి

సైగాన్, నవంబర్ 2: ఉత్తర వియత్నాంపై బాంబింగ్ విరమణ ఎప్పుడు తమ లాంచనప్రాయమైన ప్రాతినిధ్యాన్ని దక్షిణ వియత్నాం అధ్యక్షుడు ఎన్ గుయెన్ వాన్ థియూ నేడు ఉపసంహరిస్తూ, పారిస్ శాంతిచర్చల్లో చర్చిస్తున్న వియత్నాం పాల్గొనే ప్రశ్నను ఉటంకిస్తూ వ్రాసి లేఖ పంపారు.

బాంబింగ్ నిలుపుదలకు, శ్రీ జాన్సన్‌తో కలసి సమిష్టి ప్రకటన చేయడానికి ఆయన అధికారం వ్యతిరేకత ప్రకటించి ఉన్నారు.

ఆయన నిన్న తమ ప్రాసాదంనుంచి ఒక ప్రకటన చేస్తూ, బాంబింగ్ విరమణను దక్షిణ వియత్నాం వ్యతిరేకించడం లేదని, యుద్ధ నిర్బంధాన్ని తగ్గడానికి ఉత్తర వియత్నాం దోహదం చేస్తున్నదో, మొండి వైఖరి కొనసాగిస్తున్నదో దక్షిణ వియత్నాం గమనిస్తూ ఉండగలదని పేర్కొన్నారు.

శాంతి చర్చల్లో జాతీయ విమోచన సంఘటన పాల్గొనడాన్ని సైగాన్ ప్రభుత్వం గట్టిగా వ్యతిరేకిస్తూ వచ్చింది. నాలుగుపక్షాల చర్చలు జరగాలన్న శ్రీ జాన్సన్ సూత్రాన్ని శ్రీ థియూ ఆమోదిస్తారో లేదో అన్నది సందేహాస్పదమే.

కాని, ఆయన చివరకు ఆ ప్రతిపాదనను అంగీకరించవచ్చునని ఆయన సన్నిహిత వర్గాలవారు చెప్పారు. బుధవారం గడువు సమీపించేవరకు ఆయన తన నిర్ణయాన్ని ప్రకటించకపోవచ్చునని వారు అన్నారు. (యు.ఎన్.ఐ.)

—:o:—

వరదలలో 604 గురిమృతి

డార్జిలింగ్ జిల్లాలో

డార్జిలింగ్, నవంబర్ 2: డార్జిలింగ్ జిల్లాలో క్రింపటి నెలలో వరదవల్లను, మట్టిపెళ్లలు విరిగిపోవడంవల్లను 604 గురుకు పైగా మరణించారని అధికారుల తాజా లెక్కలను బట్టి తేలుతోంది. దీనివల్ల రు. 4.60 కోట్ల విలువగల పంటకూడా నష్టమైంది.

217 గ్రామాలలో 3500 ఇళ్లు పూర్తిగా పాడయ్యాయి. సుమారు ఏభై వేల మంది ప్రజలు బాగా దెబ్బతిన్నారు.

ఒరిస్సా వరదలు: 55 గురు మృతి

ఒరిస్సాలో ఇటీవల వచ్చిన వరదలవల్ల మరణించినవారి సంఖ్య నేటి సాయంకాలానికి 55 కు పెరిగింది.

—:o:—

సుఫల 20:20 ఎరువు ప్రయోజనం

ఫర్టిలైజర్ కార్పొరేషన్ ప్రాంతీయ అధికారి ప్రకటన

విజయవాడ, నవంబరు 2: పుష్కర పారిశ్రామిక వ్యాపారాయక ప్రదర్శనలో ఏర్పాటు చేయబడ్డ ఫర్టిలైజర్ కార్పొరేషన్ వారి సుఫల 20:20 వాడిన ప్రదర్శనశాలను పలు ప్రాంతాలనుండి 10 వేల మందికి పైగా రైతులు దర్శించి ప్రయోజనం పొందారని ట్రాంబే కేంద్ర ఏరియా మేనేజరు డా. కె.ఎన్. ముఖార్య ఇక్కడ పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో ప్రకటించారు.

చెరకు, వరి, ప్రత్తి, మిరకపు, పంగ, టొమాటో, మొదలగు పైరులు ఈ ప్రదర్శనంలో ఈ ఎరువు ప్రయోజనాన్ని ప్రకటిస్తోందని, ఈ ప్రదర్శనానికి హాజరైనవారందరికి స్టాల్ పద్ధ ఉన్న సిబ్బంది ఈ ఎరువుపై గురించిన వివరాలన్నీ అందించారని అయన తెలియజేశారు.

ఈ ఖరీఫ్ పంటకుగాను ఆంధ్ర దేశంలో 300 ప్రదర్శనాత్మక కేంద్రాలు నిర్వహింపబడ్డాయని, రబి పంటకు పలో 600 ప్రదర్శన కేంద్రాలు సుఫల ఎరువు ప్రయోజనాన్ని ప్రకటించగలవు అని ఆయన వివరించారు. 5000 కేసులలో భూసారం పరీక్షించటం జరిగిందని, ఈ ఎరువు వాడకం పట్ల రైతులు ఎంతో ఆసక్తి ప్రకటిస్తున్నారని అయన నివేదం చేశారు.

4 పక్షాల మధ్య పారిస్ చర్చలు

ఉత్తర వియత్నాం ప్రకటన

పారిస్, నవంబర్ 2: వియ్యబుధవారంనాడు పారిస్‌లో జరిగే వియత్నాం శాంతి చర్చలలో పాలుగొన్న నాలుగు పక్షాలు పాల్గొని గలవని ఉత్తర వియత్నాం నిన్న ప్రకటించింది.

ఈ చర్చలలో పాల్గొంటున్న ఉత్తర వియత్నాం ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ థులు ప్రకటించారు.

5 గురు బెస్తవారి గల్లంతు

విజయవాడ, నవంబర్ 2: కృష్ణాజిల్లా రాజోల్ గ్రామం నుంచి గత నెలలో సముద్రంలో చేపలు పట్టడానికి వెళ్లిన ఆయిదుగురు బెస్తవారి జాడ తెలియు లేదని నిన్న క్కడకు వార్త అందింది.

బాంబింగ్ విరమణ పచ్చి మోసం

చైనా పత్రిక విమర్శ

పీకింగ్, నవంబర్ 1: ఉత్తర వియత్నాంపై బాంబులదాడి విరమిస్తూ అమెరికా అధ్యక్షుడు జాన్సన్ చేసిన ప్రకటన "పచ్చిమోసం"పని, చైనా వార్తాపత్రిక ఒకటి నిన్న తన సంపాదకీయంలో నిర్వచించింది.

అమెరికా అధ్యక్షుడు నవంబర్ నెలలో అధ్యక్షుడు జాన్సన్ పచ్చి పూర్తి కంగా తన చర్య గైకొన్నారని, తన పార్టీకి ఓట్లు తెచ్చుకొనడం కోసం, "మోసపు శాంతి" సాధన కోసం అయన ఈ పని చేశాడని ఆ పత్రిక పేర్కొన్నది. (యు. ఎన్. ఐ.)

—:o:—

'సోయుజ్-3' వ్యోమగామికి మాస్కో స్వాగతం

మాస్కో, నవంబరు 2: "సోయుజ—3" వ్యోమ నౌకనుంచి దిగివచ్చిన కర్నల్ జార్జీ బెకనోవోట్ మాస్కోకు వచ్చారు. అయనకు రెడ్స్క్వేర్ వాయుకక్రయం ఘనస్వాగతం ఇచ్చారు.

విమానంనుంచి దిగగానే ఈ వ్యోమగామికి సకల లాంఛన సహితమైన ఎర్రతివాచీ స్వాగత సత్కారం గౌరవం లభించింది. రష్యా అధ్యక్షులు శ్రీ నికొలాయ్ పొడ్గోర్నీ ప్రథమ కార్యదర్శి లియొనిడ్ బ్రెజ్నేవ్ ప్రధానమంత్రి కొసిగిన్ బెరెగోవాయ్ భార్య, తల్లి మొట్టమొదటలతనికిస్వాగతం తెలిపి సత్కరించారు.

—:o:—

సరార్ స్వరణ్‌సింగ్

న్యూఢిల్లీ, నవంబరు 2. లక్షణమంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్ ఇవాళ మాస్కోనుంచి తిరిగి వచ్చారు. ప్రధానమంత్రిని సందర్శించి మాట్లాడారు.

జాన్సన్ ఉత్తర్వు పూర్తిగా అమలు

సైగాన్‌లోని సైనిక ప్రతినిధి ప్రకటన

సైగాన్, నవంబరు 2: ఉత్తర వియత్నాంపై అమెరికా వైమానిక, నౌకా, శతఘ్ని దాడులను జాన్సన్ ఉత్తర్వుపై నిన్న రాత్రినుంచి పూర్తిగా నిలిపివేసినట్లు అమెరికా సైనిక ప్రతినిధి ప్రకటించారు. అయితే దక్షిణ వియత్నాంలో చర్యలు మామూలుగానే కొనసాగగలవని ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

దక్షిణ వియత్నాంలో వియత్కాంగ్‌లుకూడ పోరాట విస్ఫోటనను తగ్గించిన సూచనను ఏమీకూడా లేవు. జాన్సన్ ప్రకటనకు 2 గంటల ముందు ఇక్కడ జరిగిన ఒక గని పేలుడువల్ల ఒక అమెరికా నావిక పొయి నది. 16 మంది అమెరికా నావికులు చని పోయారు. ఒక రాకెట్ దాడివల్ల 12 మంది అమెరికన్లు, సైగాన్‌లోని 33 మంది వియత్నాం పౌరులు చనిపోయారు

ఉత్తర వియత్నాంలోని దక్షిణాది ప్రాంతాలపై నిన్న అమెరికా యుద్ధ విమానాలు దాడులు చేశాయి. కాని నిన్నటి సైనిక మండలం ఉత్తర ప్రాంతంనుంచి స్థానిక కాలమానం రాత్రి 9 గంటలలోగా ఆ ప్రాంతాన్ని విడిచి వచ్చి వేయాలని ఉత్తర్వు చేశారు.

ఆఖరి రోజున జరిగిన సంఘటన వివరాలు 2వ గాని తెలియవని అమెరికా సైనిక ప్రతినిధి ప్రకటనలో పేర్కొన్నారు.

'శుభవార్త': ఢిల్లీ వ్యాఖ్య

న్యూఢిల్లీ, 1: ఉత్తర వియత్నాంపై బాంబింగ్ విరమిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు జాన్సన్ చేసిన ప్రకటన "ఈ ఏడాది శుభవార్త" అని ఢిల్లీలో హర్షాన్ని వ్యక్తం చేశారు.

నిన్న సాయంకాలం అధికార ప్రతినిధి ఒకరు ఎత్రికలవారితో మాట్లాడుతూ జాన్సన్ నిర్ణయాన్ని తమ ఎర్రాల ద్వారా ఢిల్లీలో ముందుగానే పూహించామని చెప్పారు. ఈ పరిణామాలపై అమెరికా రాయబార కార్యాలయం అప్పటప్పుడు కొన్ని సూచనలు చేస్తూ వచ్చిందని చెప్పారు.

జాన్సన్ ప్రకటనపై హనోయ్‌నుంచి భారతదేశం ఏమి ఆశిస్తుందని ప్రశ్నించగా "శాంతి పంథాలో మరో చర్య" అని అయన జవాబు చెప్పారు.

వియత్నాంలో శాంతి సాధనకు ఉత్తర వియత్నాంపై బాంబుల విరమణ చాలా పెద్ద మెట్టు అని భారతదేశం భావిస్తోంది.

జాన్సన్ ప్రకటనను కేవలం న్యూఢిల్లీ ఎత్తుగా ఢిల్లీలోని అధికార వర్గాలు భావించడంలేదు. ప్రకటనను పీరు సార్థం పస్తావం చేశారు కాని తరువాత చర్య వియత్నాంలో నున్నారి శాంతికై జరుగవలసి ఉన్న సంప్రదింపులు రెండిటా శాంతి సంప్రదింపులు మొదలైన చాలా క్లిష్టమైనవి చాలవని వీరు భావిస్తున్నారు.

ఉగోల్ సంతృప్తి

జాన్సన్ ప్రకటనపట్ల తాము పూర్తిగా సంతృప్తి చెందినట్లు ఫ్రెంచి అధ్యక్షుడు డిగోల్ ప్రకటించారు.

జాన్సన్‌పట్ల ఇందిరాగాంధి అభినందన లేఖ

ఎంతో విజ్ఞతతోను, ధైర్యంతోను తీసుకున్న నిర్ణయానికి అమెరికా అధ్యక్షుడు జాన్సన్‌ను అభినందిస్తూ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నిన్న ఒక లేఖ వ్రాశారు.

ఈ లేఖను వాషింగ్టన్‌లోని భారత రాయబారి శ్రీ అలి యావర్‌జంగ్ అమెరికా అధికారులకు అందజేశారు.

—:o:—

భారత్‌కు రష్యా ఆయుధాలు

సోవియట్ రక్షణమంత్రి వివరణ

మాస్కో, నవంబరు 2: భారత్ సాయుధ దళాలు తమ దేశపు స్వాతంత్ర్యాన్ని గౌరవ ప్రదంగా పరిరక్షించుకోవడానికిగాను, వాటిని పటిష్టంచేయడంలో తోడ్పడడానికి సోవియట్‌యూనియన్ సిద్ధంగా వున్నదని, సోవియట్ రక్షణ మంత్రి మార్షల్ అంద్రి గ్రెచ్‌కో చెప్పారు.

భారత రక్షణ మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ తమ గౌరవార్థం యిచ్చినవిందులో ఆయన పై ప్రకటన చేయగా సదస్యులు హర్షధ్వానాలు మిన్నుముట్టాయి.

భారత సోవియట్ దేశాల మధ్య ఆదేశాల ప్రజల మధ్య ఏలాంటి పట్టింపులు రారాదని తాము కోరుతున్నామని ఉభయ దేశాలోనేనలు ఏనాడూ ఒక దానిపై ఒకటికత్తిగట్టలేదని ఉభయ సేనలు శాశ్వతంగా కలసిమెలసి ఉండాలని తాముకోరుతున్నామని ఆయన చెప్పారు.

—:o:—

ఈజిప్టులో రెండు వంతెనలు ధ్వంసం

ఇజ్రేలీ సేనల చర్య

టెల్‌అవీవ్, నవంబరు 2: ఇజ్రేలీ సేనలు సెనాయి పెనిన్సులా లోని మెరపు దాడి సైనికులు గురువారము రాత్రి హెలికాప్టరులలో ఈజిప్టులోకి ప్రవేశించి రెండు వంతెనలను, ఒక విద్యుత్ కేంద్రాన్ని ధ్వంసం చేసి సురక్షితంగా తిరిగివచ్చినట్లు నిన్నచెప్పిన ఒక సైనిక ప్రతినిధి తెలియచేశారు.

ఈ చర్యను సమర్థిస్తూ ఇజ్రేలీ ప్రధాని కార్యాలయంనుండి ఒక ప్రకటనకూడా వెలువడింది.

రాత్రిపూట మొదలు కాబ్రుల పిరమిడ్‌లను ఉల్లంఘించి సూయజ్ కాల్వ ప్రాంతంలో కాల్పులు జరిపిన కారణంగా ఇజ్రేలీ మెరపు దాడి సేనలు ఈ చర్య తీసుకున్నట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. రాత్రిపూట మొదలు సూయజ్ కాల్వ దాటినట్లు సమితి పరిశీలన బృందంకూడా ధృవీకరించింది. తమపై దాడుల చర్యలు ప్రతీకారం తీర్చుకొనే ఇజ్రేలీలను గెలవని నిరూపించడానికే ఈ చర్య కైకొన్నట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

అక్టోబరు 20 న 230 కిలోమీటర్ల పొడవులోగల వంతెనలను ఇజ్రేలీ సైనికులు నాశనం చేశారు.

మద్యనిషేధంపై ఎ.ఐ.సి.సి. చర్చ

రిక్విజిషనిస్టుల తీర్మానంలో మార్పులు అవసరమని కార్యవర్గం భావన

గోవా ఎ. ఐ. సి. సి. సమావేశం దక్షిణాంశాలపై

నాగపట్టి, నవంబర్ 2: కాంగ్రెస్ కార్యవర్గం నిన్న యిష్టాగోష్ఠిగా చర్చి జరిపి, మద్యనిషేధంపై రిక్విజిషనిస్టుల తీర్మానం ఆమోదించడానికి ముందు దానిలో కొన్ని మార్పులు చేయవలసివున్నదన్న అభిప్రాయం ప్రకటించింది.

తిల్మాపురంలోని సూత్రాన్ని సూత్రంగా అమోదించినప్పటికీ, కాంగ్రెస్ పంక్తుల చేతులను గట్టిగా కట్టి వేయరాదని పాయకులు భావించినట్లు తెలుస్తున్నది.

మద్యనిషేధంతోపాటు, గాంధిజీ నిమ్నజనుల నర్మాణ కార్యక్రమాలలో కొన్నింటిని గాంధిజీ శతజయంతి ఉత్సవాల సందర్భంగా కాంగ్రెస్ వాదులు కార్యాచరణ కార్యక్రమంగా చేపట్టాలని భావించడం జరిగింది.

గాంధిశతజయంతి ఉత్సవాలపై ఒక అధికార తీర్మానం ప్రవేశపెట్టబడ వచ్చునని భావించబడు తున్నది.

నవంబర్ 4వ తేదీన గోవా సమావేశానికి ముందు కార్యవర్గం సమావేశమైనప్పుడు మద్యనిషేధంపై నాయకత్వం పైఖరి మరింత స్పష్టంగా వెల్లడి కాగలదు.

మద్య నిషేధం భారత రాజ్యాంగంలోను కాంగ్రెస్ పార్టీ నిబంధనావళిలోను ఆమోదించబడిన విషయాన్ని మద్య నిషేధం పై డాక్టర్ సుశీలానయ్యర్ సహా పందమంది రిక్విజిషనిస్టులు ప్రతిపాదించిన తీర్మానం ప్రస్తావించింది. మద్యనిషేధవిధానంనుంచి దూరమయ్యే రోజులే పెరుగు తున్నదని తీర్మానం పేర్కొన్నది.

ఏ కాంగ్రెస్ ప్రభుత్వమూ మద్య నిషేధాన్ని యుక్తిపై నజడరించరాదని, సడలింపుకై గైకొన్న చర్యలను ఉపసంహరించాలని కార్యవర్గం ఆదేశించాలని తీర్మానం కోరింది.

గాంధిజీ శతజయంతి జరిగే 1969 అక్టోబరు 2 నాటికి అన్ని ప్రాంతాలకు మద్య నిషేధాన్ని విస్తరింపజేయడానికి లక్ష్యణ చర్యలు గైకొనాలని తీర్మానం కోరింది.

గోవా సమావేశంలో నాలుగవ ప్రణాళికపై చర్చ జరుగదని తెలుస్తున్నది. ముఖ్యమైన ఈ అంశానికి లభ్యంకాగల వ్యవధిలో న్యాయం జరుగదని కార్యవర్గంసభ్యులు భావించారు. జనవరిలో హర్యానాలో జరిగే కాంగ్రెస్ మహాసభ ప్రణాళికపై చర్చకు అత్యుత్తమ సమయం కాగలదని వారు అన్నారు.

ప్రణాళికలోని కొన్ని అంశాలు, వియత్నాం వంటి ప్రధాన అంతర్జాతీయ పరిణామాలు ఎ. ఐ. సి. సి. చర్చలో ప్రస్తావనకు రావచ్చు.

స్వల్పవ్యవధిలో ఏర్పాటైనా నిన్నటి సమావేశానికి కాంగ్రెస్ అధ్యక్షుడు, ప్రధానమంత్రి ఉపప్రధాని దేశీయాంగమంత్రి, ఆహార మంత్రి శ్రీ జగజ్జీవనరామ్, డాక్టర్ రామ్‌సుభాగ్‌సింగ్ ప్రభృతులు హాజరైనారు.

—:o:—

విద్యుత్ సిబ్బందిపై అత్యవసర నిబంధనలు

రాష్ట్రసంస్థ నిర్ణయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 2: కేంద్ర ప్రభుత్వ అత్యవసర సర్వీసుల నిర్వహణ చట్టం నిబంధనలను గత రెండు నెలలుగా 'నిబంధనల మేరకు పని' సాగిస్తున్న సిబ్బందిపై గట్టిగా వ్యవహరించడానికి రాష్ట్ర విద్యుచ్ఛక్తి సంస్థవారు నిర్ణయించడానికి నిశ్చయించారు. పనిభారం తగ్గించడంకోసం తదితర కోర్కెల సాధనకు నిబంధనల మేరకు పని ఉద్యమాన్ని నిర్వహిస్తున్న సిబ్బంది సాగిస్తున్నారు.

ఇంతవరకు 94 మందిని సస్పెండు చేయడం, 15 మందిని సర్వీసునుంచి తొలగించడం జరిగిందని ఎస్.జి.ఇ.ఎ సంఘం అధ్యక్షుడు శ్రీ ఎ. శ్రీరాములు పేర్కొన్నారు.

చట్టం నిబంధనలు అమలుపరచడానికి చర్యలు తీసుకోవలసిందిగా అధికారులను సంస్థవారు కోరారు.

నిరసనగా కార్యాచరణను రూపొందించడానికి మూడవ తేదీన రాష్ట్ర ఎస్.జి.ఇ.ఎ సంఘం కార్యవర్గం సమావేశమవుతున్నది.

—:o:—

నాగా నాయకుల అపహరణ

న్యూఢిల్లీలో అధికారప్రతినిధి వ్యాఖ్య

న్యూఢిల్లీ, నవంబర్ 2: అజ్ఞాత నాగాలలోని తీవ్రవాద నాయకులు నవారణ, అజ్ఞాత నాగాలలోగల తీవ్ర అభిప్రాయాలు కలిగిన ఉద్యమకారులు న్యూఢిల్లీలో అధికారవర్గాలవారు పరిశీలిస్తున్నారు.

ఎత్తుకు పొయిన వారినిప్పుడిప్పుడే ఒక విధమైన నిర్బంధంలో ఉంచినట్లు నిస్సందేహ తున్నదని అది 'చల్లని చిరుచర్యమని చెప్పవలసి వస్తుందని అధికారి ఒకరు అభిప్రాయపడినది ఒకరు అన్నారు.

—:o:—

లండన్, నవంబరు 2: ఉత్తర వియత్నాంపై బాంబింగ్ ఆపుటకు సిద్ధపడిన దన్న వార్తలను ఖండిస్తూ నిన్న వియత్నాంలో బంగారం, వెండి ధరలు తగ్గిపోయాయి.

ఆకాశవాణి

తెలుగులో వార్తలు: ఉ.7_00 మ. 1_50, సా.7_00. ఆంగ్లంలో వార్తలు. ఉ 6_40. 8 00 మ. 1.30, సా. 6_00 రా. 8_00

సోమవారం, నవంబరు 4

హైదరాబాద్ - ఎ

(405.4 మీ)

ఉ. 6.30 పండేమాతరం 6.45 భక్తి రంజని 7.15 అయిదవ్వాసం 7.30 సంస్కృత పాటం 7.45 వాద్యసంగీతం 7.55 సూక్తిముక్తావళి 8.30 ఎస్. రాజమణ్యుఖం మ. 11.45 పాటశాలకు 1.00 ఎ. రాజమణ్యుఖం 1.40 చిత్రసీమ 2.00 లలితసంగీతం

సా. 5.55 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.30 వ్యవసాయిక విషయాలు 7.15 ఆల్బర్టా 7.30 చిత్రసీమ 7.45 కథా తరంగిణి 8.30 నయీజీ 9.15 ఢిల్లీనుండి తెలి 9.30 జానపదగీతాలు 9.45 రమణం 10.00 నయీజీ 10.40 జనగణమన.

హైదరాబాద్ బి

కడప (333.3 మీ)
విశాఖపట్నం (322.6 మీ)
సా. 5.55 నుండి రా. 10.40 వరకు

(283 మీ)

మ. 2.00 శాస్త్రీయ సంగీత 2.20 సుగం సంగీత

రా. 8.40 శాస్త్రీయ సంగీత 9.00 చిత్రపటాలు 10.00 వేణువు 10.30 జనగణమన.

విజయవాడ

(357.1 మీ)

ఉ. 6.30 పండేమాతరం 6.10 భక్తి రంజని 6.45 సూక్తిముక్తావళి 6.50 పాటం పనుల 7.15 హైదరాబాద్‌వలె 7.30 సంస్క

రాష్ట్రాలకు కేంద్రంచే వుంటో 100 కోట్లు

ఐదవ ఫైనాన్స్ కమీషన్ తాత్కాలిక నివేదికలో సూచన:ఆంధ్ర వాటా 7 కోట్లు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) న్యూఢిల్లీ, నవంబరు 2:

ఐదవ ఫైనాన్స్ కమీషన్ తన తాత్కాలిక నివేదికలో చేసిన సిఫార్సుల ఫలితంగా, 1969-70 సంవత్సరంలో రాష్ట్రాలకు కేంద్రం నుంచి అదనంగా రు. 100 కోట్లు లభించవచ్చునని విశ్వసనీయంగా తెలిసింది.

ఈ తాత్కాలిక నివేదికను కమీషన్ అధ్యక్షుడు శ్రీ మహావీర్‌త్యాగి రాష్ట్రపతి డా. జాకీర్ హుస్సేన్‌కు అక్టోబరు 31 న తేదీన సమర్పించారు.

ఆంధ్రప్రదేశ్‌కు రు. 7 కోట్లు అదనంగా లభించవచ్చునని అంచనా వేయబడింది.

పార్లమెంటు శీతాకాలం సమావేశం ఈనెల రెండవ వారంలో ప్రారంభం కానుంది. ఫైనాన్స్ కమీషన్ తాత్కాలిక నివేదికను దానికి అందజేయడం జరుగుతుంది.

రాబడివన్నులు, ఎక్సైజు సుంకాలవల్ల ఆదాయం బాగా పెరిగినందువల్లనే కేంద్రం, రాష్ట్రాలకు అదనంగా ముట్టచెప్పాలని కమీషన్ సిఫార్సు చేసింది.

ఫైనాన్స్ కమీషన్ ఇప్పుడు తన తాత్కాలిక నివేదికను అందజేసింది కాబట్టి, రాష్ట్ర ప్రభుత్వాలు సమర్పించిన తుది నివేదికలను ఇకపై పరిశీలిస్తుంది. ఇంతవరకు ఎవిధి రాష్ట్రాలు తుది నివేదికలను సమర్పించాయని తెలిసింది. సత్వరం ఆ నివేదికలను అందజేయవలసిందిగా మిగతా రాష్ట్రాలను కోరడం జరిగింది.

రాష్ట్రప్రభుత్వాల ప్రతినిధులతో చర్చలు జరిపేందుకు వివిధ రాష్ట్రాలను సందర్శించాలని కూడా ఫైనాన్స్ కమీషన్ సంకల్పించింది. ఈ సందర్భంలో కమీషన్ సందర్శించనున్న మొదటి రాష్ట్రం పంజాబ్. ఈనెల 18 వ తేదీన కమీషన్ అక్కడకు వెడుతుంది. తదుపరి అది రాజస్థాన్, అస్సాం రాష్ట్రాలకు వెడుతుంది.

ఆంధ్రప్రదేశ్‌కు డిసెంబరు 29 వ తేదీన వెళ్లి, జనవరి 1 వ తేదీవరకు అక్కడ చర్చలు జరపాలని కమీషన్ నిర్ణయించుకున్నట్లు తెలిసింది.

1969 ఫిబ్రవరి మాసంనాటికి అన్ని రాష్ట్రాలలో పర్యటన పూర్తి చేసుకోవచ్చు అని కమీషన్ ఆశిస్తోంది.

రాబడివన్నులు, ఎక్సైజు సుంకాల మూలంగా అదనంగా రు. 60 కోట్లు ఆదాయం వచ్చి పట్లు "ఆంధ్రపత్రిక" ప్రతినిధికి విశ్వసనీయంగా తెలియవచ్చింది. ఈ అదనపు ఆదాయాన్ని రాష్ట్రాలకు పంచిపెట్టవలసిందిగా కమీషన్ సిఫార్సు చేసింది. అదనంగా ఇవ్వాలని మాచించిన మిగతా రు. 40 కోట్లు కేంద్రం అదనపుగ్రాంట్ల రూపంలో వుంటుంది. ఈ రెండు పద్దులక్రింద ఆంధ్రప్రదేశ్‌కు ఆరేడు కోట్లు లభించవచ్చునని అనుకుంటున్నారు.

ఆంధ్ర, తెలంగాణా భేదాలు అర్థరహితం

శ్రీ బి. వి. గురుమూర్తి హితవు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 2: "ఒకప్పుడు అంతా ఏకంగా ఉన్నటువంటి తెలుగువారు తైవదుర్విపాకమువలన విడిపోవలసి వచ్చింది. మళ్ళీ తెలుగుభాష మాట్లాడేవారంతా 12 ఏండ్ల క్రితం ఏకరాష్ట్రంలో కలిసిపోయారు. ఆంధ్ర, తెలంగాణమనే బేదాలను పెద్ద చేస్తున్నవారు ఇతర భాషలవారుతప్ప, నిజమయిన తెలుగువారు ఎవరూ చేయటం లేదు. తెలుగు ప్రజలంతా త్యాగసాహసాలతో సాధించుకొన్న రాష్ట్రాన్ని సౌభాగ్యవంతంచేయటానికి సడుములిగించి ఏకోన్ముఖంగా కృషి చేయాలి",అని రాష్ట్ర పరిశ్రమల మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి నిన్నరాత్రి శాలిబండలో జరిగిన ఆంధ్రావతరణ దినోత్సవ సందర్భంగా మాట్లాడుతూ చెప్పారు. ఈ సమావేశానికి యువజన కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ కిషన్ అధ్యక్షత వహించారు.

శ్రీ గురుమూర్తి తమ ప్రసంగంలో ఇలా చెప్పారు: "తెలుగువారు కృత్రిమంగా ఒక కృత్రిమ ఏర్పాటు వల్ల రెండు ప్రాంతాలలో ఉండిపోవలసి వచ్చింది. శ్రీ పొట్టిశ్రీరాములుగారి ఆత్మార్పణమువల్ల,అనండి, ఆంధ్రుల ఆందోళనవలన అనండి, మొదట ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది. ప్రజల వాంఛపుట్టి విశాలాంధ్రకూడా వచ్చింది. ఇతర భాషా రాష్ట్రాలుకూడా ఏర్పడే బాట ఏర్పడింది. విద్య వ్యాప్తి పొందింది. విద్యుచ్ఛక్తి విస్తృతమయింది. వ్యవసాయం వృద్ధి పొందింది. పరిశ్రమలు విరసిల్లుతున్నవి. ప్రజలలో చైతన్యం పెరిగింది. ఇతర భాషలవారు కూడా రాష్ట్రములో సుఖంగా వుంటున్నారు. ఇటువంటి అన్నదమ్ములవలే ఉంటున్న ప్రజలలో బేధభావం పురికొల్పటం సమంజసంకాదు. కృష్ణా, గోదావరిలో ఉన్నవాళ్ళు ఇరాలుకాదా? ఇతర భాషలు మాట్లాడేవారు ఎంతోమంది మనకు ఆప్తులా? ఈ తెలంగాణ, [illegible] వంటి యీ వ్యత్యాసాలు [illegible] వాళ్ళు అట్టివారే. తెలుగువారు అనే పేరు అదిలాబాద్‌లో ఉన్నా, శ్రీకాకుళంలో ఉన్నా, బందరులోనున్నా, ఆదోనిలో నున్నా ఒకే తల్లి బిడ్డలు. ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలలో ఉండేవారంతా కూడా ఒకే జాతివారమనినమ్మి రాష్ట్ర అభ్యుదయమునకు కృషి చేయ దీక్ష వహించాలి."

అడవులలో పశువుల మేపకం

1968 ఏప్రిల్ నుండి రుసుం లేకుండా అనుమతి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 2 : ప్లాంటేషన్‌లు నిమిత్తం మిగిలిన లివత్వు అడవులలో గొర్రెలు కాకుండా మిగిలిన అన్ని పశువులను ఉచితంగా మేపుకొనడానికి 1968 ఏప్రిల్ ఒకటినుండి రాష్ట్రప్రభుత్వం అనుమతి ఇచ్చి ఉన్నది.

ఈ ఉత్తర్వును ఉల్లంఘించి అటవీ శాఖకు చెందిన ఏ అధికారి అయినను పశువులు మేత రుసుంను వసూలు చేస్తే దానిని ఆయా డివిజన్‌లో అధికారులు ఫిర్యాదు చేయవలసిన ప్రభుత్వం కోరుతున్నది.

—:o:—

రంజీట్రోఫీ క్రికెట్:

కాజీపేట - మద్రాసు ఎక్స్‌ప్రెస్‌కుప్రమాదం

ఒక బోగీ బోల్తా

విజయవాడ, నవంబరు 2 : కాజీపేటనుంచి మద్రాసు వెళ్లే ఎక్స్‌ప్రెస్ ట్రెయిన్ 52 కు చెందిన ఒక బోగీ ఈ తెల్లవారుజామున దుగ్గిరాల—తెనాలి స్టేషన్ల మధ్య పట్టాలు తప్పింది. ఇంజన్‌నుంచి 5 వ బోగీ ఇది—లతిమ్మా బోగీలను తెనాలి తీసుకుని వచ్చారు. పట్టాలు తప్పిన బోగీలోని ప్రయాణీకులలో ఎవ్వరికీ ఎటువంటి గాయాలు తగులలేదు.

ఈ ప్రమాదాన్ని గురించి దక్షిణ మధ్య రైల్వేవారు పత్రికా ప్రకటన చేస్తూ ఈ ప్రమాదంలో ఒక పోలీసు కానిస్టేబుల్‌కు స్వల్పంగా గాయాలు తగిలినవని వివరించారు. ప్రమాద కారణాలు దర్యాప్తు చేస్తున్నారన్నారు.

పట్టాలు తప్పిన బోగీని 10—20 గంటలకు తిరిగి పట్టాల మీదకు ఎక్కించారని, సరాసరి రైలు ప్రయాణీకులకు అంతరాయం కలగలేదని తెలియజేశారు.

పట్టాలు తప్పగా మిగిలిన బోగీలను తెనాలినుంచి 37 జనతా ఎక్స్‌ప్రెస్‌కు తగిలించి మద్రాసు ప్రయాణం చేయించారని వివరించారు.

జయంతిలాల్ చేసెంచరీ

హైదరాబాద్ జట్టు 3వికెట్లకు 197 : ఆంధ్ర 85కు ఆలౌట్

గుంటూరు, నవంబరు 2 : ఆంధ్ర, హైదరాబాద్ క్రికెట్ జట్ల మధ్య నేడిచ్చట ప్రారంభమైన రంజీ ట్రోఫీ పోటీలో ఆట ముగిసే సమయానికి హైదరాబాద్ జట్టు తమ మొదటి ఇన్నింగ్స్‌లో 3 వికెట్ల నష్టానికి 197 పరుగులు చేసింది. అంతకుముందు ఆంధ్ర జట్టు తమ మొదటి ఇన్నింగ్స్‌లో 86 పరుగులకు అందరూ అవుటయ్యారు.

హైదరాబాద్ జట్టులో మొదటిసారిగా రంజీట్రోఫీ పోటీలో పాల్గొంటున్న జయంతిలాల్ 100 పరుగులు చేసి ఇంకా అవుటు కాలేదు. (యు.ఎన్.ఐ.)

జైసల్మీర్ ప్రాంతాలలో ప్రధాని పర్యటన

బర్మార్, నవంబర్ 2: ప్రస్తుత పరిస్థితి చిక్కాను, అవకాశాన్ని కూడా కలుగచేస్తున్నదని అందువల్ల ప్రస్తుత పరిస్థితిని మనం ప్రయోజనకరంగా వినియోగించుకోవాలని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడిక్కడ పేర్కొన్నారు.

జంటనగరాలలో రౌడీల ఆటకట్టు

కమీషనర్ కల్యాణరావు వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 2 : జంటనగరాలలో రవుడీలపైనా, సంఘ విద్రోహకశక్తులపైనా దాడులు గట్టిగా జరిగాయని ఎక్కువగా ఉన్న రవుడీ దోరణి తగ్గిందని, ఇప్పుడు అది సమస్య కాదని నగర పోలీసు కమీషనర్ శ్రీ బి. ఎన్. కల్యాణరావు పేర్కొన్నారు.

ఆయన పత్రికా విలేఖరుల సమావేశంలో ప్రసంగించారు.

గూండాల బెడద తగ్గిందని ప్రజానీకం భావిస్తున్నట్లు ఆయన చెప్పారు.

రవుడీలపై తగిన చర్య తీసుకోవడం ద్వారా రవుడీలను అణచడంలో ప్రత్యేక పోలీసువారు గట్టి వైఖరిని ప్రదర్శించారన్నారు. ఈ చర్యలు రవుడీలకు భయాన్ని కలిగించాయని వారు తమ రవుడీ దోరణిని తగ్గించుకున్నారని అన్నారు.

మత తత్వానికి చెందినవారు నూరుమంది రవుడీలు ఉన్నారని శ్రీ కల్యాణరావు అన్నారు. వారిలో 20 మంది కార్యకలాపాలు పారిశ్రామికరంగానికి పరిమితమైనాయి. మామూలుగా 483 మంది రవుడీలు ఉన్నారు. వివిధ నిబంధనల కింద వారిపై చర్య తీసుకోవడం జరిగింది.

ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేయడంలో 47 మందిని రవుడీ లిస్టులో ఉంచడం జరిగింది. 39 మందిపై చర్య తీసుకొన్నారు.

పాఠశాలలకు వెళ్లే బాలికలపట్ల అసభ్యముగా ప్రవర్తిస్తూ ఇబ్బందికరంగా తయారైనవారిపై నిఘా ఉంచడం జరిగింది. 60 మంది రోడ్డు రోమియోలను కట్టించడం జరిగింది.

ఈ చర్యలవల్ల ఇటీవల ఆడపిల్లలకు వారి బాధ తగ్గిందన్నారు.

వ్యభిచార నేరంకింద 88 మంది మహిళలపై కేసులు పెట్టారని పోలీసు కమీషనర్ అన్నారు.

జూదానికి సంబంధించిన 81 కేసులు పెట్టారు. ఎక్సైజుకు సంబంధించిన 1051 కేసులు నమోదుచేసి చర్య తీసుకోవడం కోసం ఎక్సైజు శాఖకు బదిలీ చేశారన్నారు.

మత తత్వాన్ని రెచ్చగొట్టే ప్రయత్నంగా రచనలు, ఉపన్యాసాలు చేసినందుకు 12 మంది వ్యక్తులపై, వార్తాపత్రిక సంపాదకులపైన చర్య తీసుకోవడం జరిగిందన్నారు. వీరు కేసులు కోర్టులో దాఖలు చేశారు. అయిదు కేసులలో ఇంకా దర్యాప్తు సాగుతోంది.

నేరాల పరిశోధన

రాష్ట్రమంతటా నేరాల పరిశోధన 55.3 శాతం మేరకు చేరిందని శ్రీ కల్యాణరావు పేర్కొన్నారు.

రూ. 574605ల విలువగల ఆస్తి సంబంధమైన నేరాలు జరిగినట్టు ఫిర్యాదులు వచ్చాయి. రూ. 364004 ల విలువగల ఆస్తి కనుగొన్నారు.

ఆస్తికి సంబంధించిన కేసులలో అభియోగం శాతం 33 కు పైగా ఉంది. 2122 కేసులు వచ్చాయి. 1232 కేసులలో శిక్ష చెప్పారు. 180 కేసులు విచారణ జరుగుతున్నవి ఉంది. 472 కేసులు దర్యాప్తులో ఉన్నాయి. ఆరు కేసులలో విడుదలయినారు. 232 కేసులు ఇంకా అన్వేషించవలసి ఉంది.

నేర పరిశోధనకు సంబంధించిన కార్యక్రమం మొత్తంమీద సంతృప్తికరంగానే ఉందన్నారు.

—:o:—

తపాలాశాఖ తెలుగు సాహితీ సమితి

హైదరాబాదులో ఏర్పాటు

హైదరాబాద్, నవంబర్ 2: ఇక్కడి తంతితపాలాశాఖలోని కొందరు తెలుగు ఉద్యోగులు, సాహితీ ప్రియులు ఇటీవల సమావేశమై, "తంతి, తపాలాశాఖ తెలుగు సాహితీ సమితి" అనుపేర ఒక సాంస్కృతిక సంస్థాన్ని ఏర్పాటు చేసుకున్నారు. అప్పుడప్పుడు సాహితీ సమావేశాలు—గ్రంథ చర్చలు జరుపడం, సమితి పక్షాన ఒక గ్రంథాలయాన్ని నెలకొల్పుకోవడం ఒక పత్రికను స్థాపించుకోవడం యిత్యాది కార్యక్రమాలు ఏర్పాటు చేసుకున్నారు. ఈ సమితికి అధ్యక్షుడుగా శ్రీ వి. విశ్వం, కార్యదర్శిగా శ్రీ గుత్తికొండ సుబ్బారావు ఎన్నికయ్యారు.

కళాశాలస్థాయిలోసాధ్యమైనంతతొందరగా బోధనాభాషగా తెలుగును ప్రవేశ పెట్టవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఒక తీర్మానాన్ని ఆమోదించారు.

కార్యదర్శి గుత్తికొండ సుబ్బారావు వందన సమర్పణ చేశారు.

ఉత్తరవియత్నాంను చర్చలకు ఒప్పించాలి

హనోయ్‌పై అమెరికా బాంబింగ్ విరమణ కోరిన దేశాలకు డీన్‌రస్క్ విజ్ఞప్తి

న్యూయార్క్, నవంబరు 2 :

ఉత్తరవియత్నాంపై అమెరికా బాంబింగ్ విరమించాలని కోరిన దేశాలన్నీ ఇప్పుడు వియత్నాంలో శాంతిసాధనకు ఉత్తరవియత్నాం ప్రభుత్వం చర్యలు తీసుకోవడానికి వీలుగా హనోయ్‌పై తమ వలుకుబడిని ఉపయోగించాలని విదేశాంగ మంత్రి డీన్‌రస్క్ కోరారు

శ్రీ రస్క్ నిన్న ఇక్కడ ఎత్రికా విలేఖరులతో సమావేశంలో మాట్లాడుతూ, అమెరికా ఉత్తర వియత్నాంపై బాంబింగ్ విరమించిన దరిమిలా ఇప్పుడు తాము ఏమి చెయ్యాలని అమెరికా ఆశిస్తున్నదో హనోయ్‌కి స్పష్టంగా తెలుసునని అన్నారు.

హనోయ్, అమెరికాల మధ్య జరగాల్సిన దానిగురించి వివరాలను తాను చెప్పజాలనని, కాని రానున్న రోజులలో ఇవి తెలియగలవని ఆయన చెప్పారు.

దక్షిణ వియత్నాంలోని తిరుగుబాటు సేనలలో 75 శాతం ఉత్తర వియత్నాం సేనలు కలవని ఆయన పేర్కొంటు, ఈ సేనల ఉపసంహరణ జరగాలన్నారు.

ఉత్తర వియత్నాం సేనలు ఉపసంహరింపబడితే అమెరికా తీసుకునే చర్య ఏమిటని ప్రశ్నించగా, మనిలా ప్రకటన షరతుల ప్రకారం అమెరికా సేనలు కూడా ఉపసంహరింపబడగలవన్నారు.

పశ్చిమ ఐరోపాలో హర్షం

లండన్, నవంబరు2 : ఉత్తర వియత్నాంలో బాంబింగ్ నిర్విరామంగా అధ్యక్షుడు శ్రీ జాన్సన్ చేసుకున్న నిర్ణయం పట్ల పశ్చిమ ఐరోపాలో తక్షణం హర్షం వ్యక్తమైంది. అయితే సంపూర్ణమైన శాంతియుత పరిష్కారం ఇంకా చాలా దూరంలో ఉండవచ్చునన్న గుర్తింపు కూడా కనిపిస్తోంది.

యుద్ధం అంతమొందించడానికి అమెరికా ప్రభుత్వం సంసిద్ధంగా ఉన్నదని ఈ నిర్ణయం మరోసారిని రూపిస్తున్నట్లు పశ్చిమ జర్మనీ ప్రభుత్వం పేర్కొన్నది.

ఈ నిర్ణయం ప్రాముఖ్యాన్ని అవగాహన చేసుకొనవలసిందని ప్రభుత్వ సమాచార శాఖ జారీ చేసిన ఒక ప్రకటన కమ్యూనిస్టులకు విజ్ఞప్తి చేసింది. దీనివల్ల వియత్నామీలకు న్యాయమైన పరిష్కారం లభించగలదన్న ఆశాభావాన్ని కూడా ఆ ప్రకటన వ్యక్తం చేసింది.

ఇది గౌరవ ప్రదమైన పరిష్కారానికి దారితీయాలని మేము గాఢంగా ఆశిస్తున్నాం అని బ్రిటిష్ కన్సర్వేటివ్ పార్టీ విదేశీ వ్యవహారాల ప్రతినిధి శ్రీ రెగినాల్డ్ మాడ్లింగ్ అన్నారు.

ఆస్ట్రేలియా ప్రధాని వ్యాఖ్య

కాన్‌బెర్రా, నవంబరు2: ఉత్తర వియత్నాంపై బాంబింగ్ నిర్విరామంగా అధ్యక్షుడు శ్రీ జాన్సన్ చేసిన ప్రకటనపట్ల ఆస్ట్రేలియా ప్రభుత్వం జాగ్రత్తతో కూడిన వైఖరిని ప్రదర్శించింది.

"ఉత్తర వియత్నామీల సైనిక కార్యకలాపాలలో తగ్గుదల కనిపిస్తేనే ఉత్తర వియత్నాంపై బాంబింగ్ సస్పెండ్ చేయాలని ఆస్ట్రేలియా ప్రభుత్వం భావిస్తూ వచ్చింది. అలాంటి ఫలితం సమకూరుతుందని విశ్వసించడానికి తమకు అవకాశమిచ్చిన సమాచారాన్ని యావత్తు అమెరికన్లు మాకు తెలియజేశారు. వారి నిర్ణయానికి తగు ఆధారాలు ఉన్నాయని, అవి సవ్యమైనవేనని భవిష్యత్ సంఘటనలు నిరూపించగలవనీ మేము విశ్వసిస్తున్నాం." అని ఆస్ట్రేలియా ప్రధాన మంత్రి శ్రీ జాన్ గోర్టన్ అన్నారు.

జపాన్ హర్షం

టోక్యో, నవంబరు 2 : ఉత్తర వియత్నాంపై అమెరికా బాంబింగ్ నిర్విరామంగా వియత్నాంలో శాంతి సాధన అవకాశాలను మెరుగు పరచే చర్య" అని జపాన్ ప్రభుత్వం హర్షం వ్యక్తం చేసింది.

పారిస్ చర్చలలో ఏర్పడిన ప్రతిష్టంభన ఈ చర్య మూలంగా తొలగుతుందన్న ఆశాభావాన్ని మంత్రివర్గ ప్రధాన కార్యదర్శి శ్రీ టోషియోకి ముర అధికార రీత్యా జారీ చేసిన ఒక ప్రకటన వ్యక్తం చేసింది.

"వియత్నాంలో శాంతి స్థాపనకు ఒక అంగీకారానికి వస్తే నిమిత్తం ఉభయ పక్షాలు ప్రయోజనాత్మకమైన చర్యలు జరుపగలవని నేను చిత్తశుద్ధిగా ఆశిస్తున్నాను." అని ఆయన ఆ ప్రకటనలో వివరించారు.

టుంకు సూచన

కౌలాలంపూర్, నవంబరు 2 : ఉత్తర వియత్నాంపై బాంబింగ్ నిర్విరామంగా నిలిపివేస్తున్నట్లు అమెరికా చేసిన ప్రకటన పట్ల మలేసియా ప్రధాని టుంకు అబ్దుల్ రహమాన్ హర్షం వ్యక్తంచేస్తూ, వియత్నాంలో శాంతి రక్షణ మార్గంగా ఆదేశాన్ని కొత్తగా విభజించాలని సూచించారు.

కమ్యూనిస్టులు, కమ్యూనిస్టులు వ్యతిరేకులు కలసికట్టుగా ఉండి, యావత్తు వియత్నాంను పరిపాలించదగారని మలేసియా కమ్యూనిస్టులలో తాము గమనించిన ఆనుభవాన్ని పురస్కరించుకుని చెబుతున్నామని ఆయన పత్రికా విలేఖరులకు తెల్పారు.

—:o:—

ఉద్యోగులు-ఉద్యోగాలు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

పెద్దాపురం, నవంబరు 2 : తూర్పు గోదావరి జిల్లాలో పెద్దాపురానికి చెందిన శ్రీ ఆకెళ్ల వ్యాఘ్రప్ప శ్రీ తమ్మన వెంకటరావు ఫస్టుక్లాసు మేజిస్ట్రేటులుగా నియమితులయినారు.

తూర్పుగోదావరి జిల్లాలో పెద్దాపురానికి చెందిన శ్రీ ముప్పన సోమరాజు, శ్రీమతి సి. పద్మకుమారి, శ్రీ ఎస్.బలరామమూర్తి, శ్రీ తాళ్లూరి వెంకటరాజు, శ్రీ ఎస్. ఆర్. వి. వి. నరసింహరాజు మూడవ తరగతి మేజిస్ట్రేటులుగా నియమితులయినారు.

పశ్చిమ గోదావరి జిల్లాలో ఏలూరుకు చెందిన శ్రీ కె. వి. నరసింహారావు, శ్రీ ఎస్. కృష్ణమూర్తి రెండవ తరగతి మేజిస్ట్రేటులుగా నియుక్తులయినారు.

పశ్చిమ గోదావరి జిల్లాలో ఏలూరుకు చెందిన శ్రీ ఎస్. వి. పాపాసాహెబ్, శ్రీ వి. రాజగోపాల్ వెంకటరత్నం, శ్రీ టి. నారాయణమూర్తి, శ్రీమతి జి. సావిత్రి, మూడవ తరగతి మేజిస్ట్రేటులుగా నియమించబడ్డారు.

శ్రీ ఎస్. వి. సుబ్బారావు విశాఖపట్నం జిల్లాలో మొదటి తరగతి మేజిస్ట్రేటుగా నియమించబడినారు.

హైదరాబాద్‌లోని అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ప్రిన్సిపాలుగా నవంబరు 1 నుంచి బదిలీ స్వీకారం చేసిన శ్రీ ఎస్. పి. సేన్.

రామగుండం ఎరువులఫ్యాక్టరీస్థలం

జర్మన్ నిపుణుని తనిఖీ

హైదరాబాద్, నవంబరు 2: రామగుండం వద్ద రసాయనిక ఎరువుల కర్మాగారం ఏర్పాటుకు సూచించబడిన స్థలాన్ని జర్మన్ నిపుణుడు డా. సెబెనీ (బొగ్గు ఆధారంగా పని చేసే రసాయనిక ఎరువుల కర్మాగారాల నిపుణుడు) ఈ వారంలో పరిశీలించారు.

శ్రీ నెబెషీమ్‌లో పాటు, భారత రసాయనిక ఎరువుల కార్పొరేషన్‌కు చెందిన శ్రీ వెంకట్రామన్, ఆ తరువాత అక్కడ మంత్రిని, అధికారులను కలుసుకుని ప్రాజెక్టు వివరాలు గూర్చి చర్చించారు.

భారత రసాయనిక ఎరువుల సంస్థ ఈ ఫ్యాక్టరీకి సంబంధించి ఒక నివేదిక తయారు చేసింది. దీని నిర్మాణానికి రు 70 కోట్ల 17 లక్షలు ఖర్చు కాగలదని అంచనా. ఇది సంవత్సరానికి 22,70,000 టన్నుల పదార్థాన్ని ఉత్పత్తి చేస్తుంది. దాన్ని రవాణా చేయడం కేంద్రం ఈ ప్రాజెక్టును ఆమోదించినట్లయితే 1973—74 నాటికి ఫ్యాక్టరీ ఉత్పత్తి స్థిరపడుతుంది. దీని నిర్మాణానికి రు. 20 కోట్ల 14 లక్షల విలువ చేసే విదేశీ ద్రవ్యం అవసరమవుతుందని అంచనా.

ప్రభుత్వరంగంలో ఏర్పాటు చేయదలచిన ఈ కర్మాగారానికి అవసరమయ్యే విదేశీద్రవ్యాన్ని ఫారిన్ సప్లయర్స్ క్రెడిట్ సంస్థ, ఈక్విటీ పెట్టుబడిని భారతప్రభుత్వం, భారత రసాయనిక ఎరువుల కార్పొరేషన్ సమకూరుస్తాయి.

రాష్ట్రప్రభుత్వం ఉచితంగా భూమి ఇస్తుంది.

ఈ ఫ్యాక్టరీ ఏర్పాటు వల్ల విదేశాలనుంచి రసాయనిక ఎరువుల దిగుమతులు తగ్గి, 15 ఏళ్ల కాలంలో రు. 546 కోట్లు విలువ చేసే విదేశీ ద్రవ్యం ఆదా అవుతుంది. అదిలో యంత్రాల దిగుమతికి గాను రు. 20కోట్ల 15 లక్షలు విలువ చేసే విదేశీ ద్రవ్యం మాత్రమే ఖర్చు అవుతుంది. విడిభాగాల దిగుమతికి గాను 15 ఏళ్ల కాలంలో రు. 60 కోట్లు విలువ చేసే విదేశీ ద్రవ్యం కావలసి ఉంటుంది.

హైదరాబాద్, నవంబర్ 2 : ఢిల్లీ, బొంబాయి నగరాలలోని పోలీసు కంట్రోల్ రూంలు ఎలా పనిచేస్తున్నాయో పరిశీలించటానికై నగర పోలీసు డిప్యూటీ కమీషనర్ శ్రీ కె.వి.వి. సుబ్రహ్మణ్యం రేపు ఆ నగరాలకు వెడుతున్నారు. ఆయన తిరిగి ఈ నెల 14 వ హైదరాబాద్ వస్తారు.

రాజధానిలో రంగోత్సవాలు

నాట్యసంఘం గౌరవ సభ్యులకు బంగారు పతకాలు బహూకృతి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 2 : ప్రతి సంవత్సరంలో జరుగుతున్న 5 రోజుల రంగోత్సవాలు నిన్న రవీంద్ర భారతిలో "ఉషా పరిణయం", "గయోపాఖ్యానం" నాటకాల ప్రదర్శనంతో ప్రారంభమైనాయి.

రాష్ట్ర సంగీత, నాటక, సాహిత్య, లలిత కళా అకాడెమీల సహకారంతో ఆంధ్రప్రదేశ్ నాట్య సంఘం నిర్వహిస్తున్న, ఈ రంగోత్సవాలకు ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంలోనే ఆయన ఒక ప్రత్యేక సంచికనుకూడా ఆవిష్కరించారు.

నాదస్వర విద్వాన్ విడుకుత్తేటి సుబ్బారావు బృందం నాదస్వరంతో సభ ప్రారంభమైనది. ముఖ్యమంత్రి సలీమణి శ్రీమతి రాధమ్మ బ్రహ్మానందరెడ్డి, అఖండ జ్యోతిని వెలిగించారు.

నాట్య సంఘం ఉపాధ్యక్షుడు, డాక్టర్ పి.ఎస్.ఆర్. అప్పారావు స్వాగతం పలికారు. సంగీత నాటక అకాడమీ నిర్వాహక కార్యదర్శి శ్రీ ఎం. ఎస్. పద్మారావు ఉత్సవ నివేదిక చదివారు. నాట్య సంఘం అధ్యక్షుడు శ్రీ శీలం సిద్దారెడ్డి (సీటిపాలుడల సంత్రి) అధ్యక్షత వహిస్తూ, ఈ ఉత్సవాలను ఆంధ్రప్రదేశ్ అవతరణ రోజున జరుపుకోవటం ఆనందదాయకంగా ఉందన్నారు.

నాట్య సంఘం వ్యవస్థాపక సభ్యులైన పద్మశ్రీ స్థానం నరసింహారావు, పి. వి. నరసింహారావు, బి. జి. రానడే, నారాయణదాస్, ఎం. ఆర్. అప్పారావు, అబ్బూరి రామకృష్ణ లకు, పి.వి.వి. సుబ్బారావుగారికు నాట్య సంఘం విభాగంలో తలూరయిన బంగారు పతకాలను ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రదానంచేసి గౌరవించారు. పతకాలు స్వీకరించినవారిలో వారలో డాక్టర్ పి. చెన్నారెడ్డి, శ్రీ బండారు లింగేశ్వరరావు లేరు. వీరంతా ప్రస్తుతం నాట్య సంఘం గౌరవ సభ్యులు.

శ్రీ స్థానం నరసింహారావు ప్రసంగిస్తూ, 40 సంవత్సరాలుగా స్త్రీ పాత్రను ధరించిన తాము, తమ తరువాత తరం వారిని చూస్తున్నప్పుడు బంగారు పతకం తమకు బహూకరించటంలో నాట్య సంఘం పొరపాటు చేస్తున్నట్లేనేమో అనిపిస్తున్నదని అన్నారు. స్త్రీ పాత్రల నిర్వహణలో ప్రత్యేకతను పలువురు సంపాదించుకుంటున్నందుకు ఆయన హర్షించారు. లలితకళా అకాడెమీ అధ్యక్షులు శ్రీ సూరం నరోత్తమరెడ్డి, సాహిత్య అకాడెమీ కార్యదర్శి శ్రీ దేవులపల్లి రామానుజరావుకూడా ప్రసంగించారు. నాట్య సంఘం కోశాధికారి శ్రీ వి.వి. మాణిక్యాలరావు వందన సమర్పణ చేశారు.

కూచిపూడి సిద్ధేంద్ర క్షేత్రంనాట్యప్రదర్శించిన "ఉషా పరిణయం" నృత్యనాటకంలో "ఉష" పాత్రను నిర్వహించిన శ్రీ వేదాంతం సత్యనారాయణశర్మ రెండు గంటల సేపు ప్రేక్షకులను ముగ్ధులను చేశారు.

"గయోపాఖ్యానం" లో శ్రీ పిలుపాటి నరసింహమూర్తి, వేమూరి రామయ్య ప్రభృతులు నటించారు.



భీమడోలు సహకార చక్కెర ఫ్యాక్టరీ పునరుద్ధరణ

రైతు సభలో నిర్ణయం: మెట్టప్రాంతాల్లో 3 వేల గొట్టంబావుల త్రవ్వకానికి ఏర్పాటు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) ఏలూరు, నవంబరు 2 :

నిన్నటి రోజు ఇక్కడి జిల్లాపరిషత్తు కార్యాలయంలో జరిగిన పశ్చిమ గోదావరిజిల్లా మెట్టప్రాంతి; భీమడోలు సహకార పందదార ఫ్యాక్టరీ ప్రాంతీయ రైతుల మహాసభలో సహకార పందదార ఫ్యాక్టరీని పునరుద్ధరించడానికీ, మెట్ట తాలూకాలలో మూడువేల గొట్టపుబావులను త్రవ్వడానికి నిశ్చయించి తగు కార్యక్రమాన్ని రూపొందించారు.

ఆంధ్రప్రదేశ్ అగ్రో ఇండస్ట్రియల్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ బి. ఎస్. రాజన్ ఈ మహాసభను ప్రారంభిస్తూ, వ్యవసాయాభివృద్ధికీ, రైతుల శ్రేయస్సుకు ఎన్ని సంస్థలు పనిచేస్తున్నా,ఇంకా ఎంతో కొరత కనిపిస్తూనే ఉంటుందన్నారు. తక్కువ ఖర్చులో రైతులకు ఎక్కువ ప్రయోజనం కల్పించడం కోసం కార్పొరేషన్ కొన్ని విషయాలలో గుత్తాధిపత్యాన్ని, మరికొన్ని విషయాలలో పోటీని, సమర్థతను పెంపొందించి ఖర్చు తగ్గిస్తోం దన్నారు.

మహాసభకు బిల్వాపిలెర్టర్ శ్రీ కె. ముబ్రహ్మణ్యం అధ్యక్షత వహించి, భూగర్భంలో నీటిని సైఫ

గంటల పంచాంగం

(శ్రీ కీలకనామ సం. కార్తీక శు. త్రయోదశి ఆదివారం)

1968 సం. నవంబరు 3 ఆదివారం అది: త్రయోదశి. ఉ 6.27 దేవతి: సా. 7.36, నక్షత్రం: ఉ. 6.38 ముందట 8.22 వరకు.

1968 సం. నవంబరు 4 సోమవారం సోమ: చతుర్దశి సా 8.1, అశ్విని: రా. 9.52, వర్జ్యం: సా. 5.30, వరకు 7.15 రకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరింపని
వరవర యప్రియము తన వనంబునకగు ద
కొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపరిమళ కిల్బిన్.
(మహాభారతము)

శ్రీ కీలకనామ సం. కార్తీక శు. త్రయోదశి ఆదివారం

ఆంధ్రప్రదేశ్‌కు పరిశ్రమలు

—:o:—

ఆంధ్రప్రదేశ్‌లో కేంద్ర రంగంపరిశ్రమలుఏర్పడాలిన్నది నిర్వివాదమైన విషయం. అంతేగాక జరిగిన మూడు ప్రణాళికలలో ఈ పరిశ్రమల వ్యవహారంలో ఆంధ్రప్రదేశ్‌కు జరిగి ఉన్న అన్యాయాన్ని కేంద్రం పరిష్కారం చెయ్యవలసి గూడా ఉన్నది. అంకెలు ఉదహరించి ఆంధ్రప్రదేశ్‌కు ఎక్కువ సహాయమే లభించింది అని చూపించే వారు కొంతమంది ఉండవచ్చు. కాని ఆ సహాయం పరమార్థాన్ని గ్రహించని పక్షంలో అది ఆర్థిక సహాయంగా కనిపించవచ్చుగాని, ఆంధ్రప్రదేశ్‌కు మాత్రం ఆ సహాయం వలన కలిగిన సార్థకత ఏమీ లేదు. ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ రంగంలో పాడిం బడిన అభివృద్ధి ఒక దశకు వచ్చింది. ఈ దశలలో ఆ అభివృద్ధిని అట్లా నిలిపి ముందుకు తీసుకుపోవాలి అంటే అందుకు అనుగుణంగా పరిశ్రమలు ఏర్పడాలి.

పరిస్థితి ఇది కాగా, రాష్ట్ర మంత్రులలో ఒకానొకరు పరిశ్రమల అవసరాన్ని గురించి కొంత ఉపదేశిస్తూ మాట్లాడటం విచిత్రంగానే గాక విపరీతంగా కూడా గోచరిస్తుంది. ఆ మంత్రి ఒకచోట మాట్లాడుతూ ఇట్లా అన్నారు: "ఈ దేశంలో తెలిసీ తెలియని ఆర్థికవేత్తలు ఉన్నారు వారు పరిశ్రమలను గూర్చి చెబుతూ ఉంటారు. పరిశ్రమల వల్ల సంపద పెరగవచ్చు. వృత్తి లేకుండా జోళిబిల్లలు పెట్టుకొని లాభం ఏమిటి? వ్యవసాయంవల్లనే ఆర్థికాభివృద్ధి, దేశాభివృద్ధి జరుగుతుంది." నిజమే. కాని ఒక్క వ్యవసాయం వల్లనే ఆ అభివృద్ధి సాధ్యం కాదు. అందుకే "తెలిసీ తెలియని ఆర్థికవేత్తలే" గాక, రాజకీయ వేత్తలుకూడా పరిశ్రమల అవసరం ఎంతున్నారు. వ్యవసాయం అభివృద్ధి చెందుతూ ఉన్నప్పుడు, శాస్త్రీయ మార్గాలలో సేద్యం జరుగుతున్నప్పుడు, భూమిమీద ఆధారపడే జనం యొక్క సంఖ్య అధికం అయినప్పుడు, ఆ వ్యవసాయంవల్ల అభివృద్ధి సాధింపబడినా పరిమితం కలగదు. అందువల్లనే ఈ 'అధిక జనానికి" ఉద్యోగ అవకాశాలను చూపించడానికి, పన్నుత్పత్తిని పెంచి, జనంయొక్క అనుభోగాన్ని అధికంచేసి, సమాజాన్ని ఉన్నతస్థాయిలోనికి తీసుకుపోవడానికి, జనంలో కొనుగోలు శక్తిని అధికం చెయ్యడానికి పరిశ్రమల అవసరం అవుతున్నాయి. ఈ విషయం "అసీ తెలిసిన రాజకీయ వేత్తలకు" అనుచితవిషయం అయితే కావచ్చు. కాని రాష్ట్రంయొక్క అభ్యున్నతికీ, ఆర్థికాభివృద్ధి వ్యవస్థ ఇప్పటివలె ఏకదేశమయిందిగా కాక, అధునాతనంగా సిద్ధమై కండేన అధునాతనంగా సిద్ధమై శంకుస్థాపనం అంటే ఏమిటో, రాష్ట్రంలో పెట్టుబడుల నిర్మాణ వ్యవహారాన్ని పరిశీలిస్తే తెలుస్తుంది. వ్యవసాయిక సమాజం, పారిశ్రామిక సమాజంగా పరిణమిస్తూ ఉన్నప్పుడు పెట్టుబడులు త్వరితగతిని పరిణతం చెందుతాయి. అనగా మిగులు డబ్బు అన్నది ఉంటే, అది పరిశ్రమలకు ఉన్ముఖంగా ముందుకు వస్తుంది. అది మన రాష్ట్రంలో జరగవలసినంతగా జరగడం లేదు. అంటే పెట్టుబడి రూపుకట్టడం అన్న ఆర్థిక ధర్మ పరిణామం యొక్క ప్రథమదశ కూడా మనరాష్ట్రంలో ఇంకా ఏర్పడలేదని అర్థం.

ప్రణాళికా పద్ధతిలో పారిశ్రామిక విస్తరాన్ని సాధించడానికి పెట్టుకున్నప్పుడు, ఆ పద్ధతిని విశాలమైన, అధిక సంఖ్యాక జనసంఖ్యగల దేశంలో అవలంబించినప్పుడూ, ఆ దేశం యొక్క ప్రదేశంయొక్క ప్రభాగంలోను అసమస్థితి ఏర్పడకుండా చూచుకోవాలి అసమస్థితి ఒకచోట ఏర్పడితే, దాన్ని తొలగబెలడము, అందువల్ల ఏర్పడే సమస్యలను పరిష్కరించుకోవగలగడము అసాధ్యం అయిపోతుంది. ఇందుకు అమెరికానే ఉదాహరణంగా పేర్కొనవచ్చు. ఇటలీ ఇందుకు ఇంకో ఉదాహరణం. ఈ అసమ అభివృద్ధి ఆ దేశాలలో ఎటువంటి సమస్యలను సృష్టిస్తున్నదో పరిశీలించుకొంటే ఇప్పుడు ఈ ప్రణాళికా పద్ధతిలో అటువంటి చారిత్రక లోపాలను సవరించుకొని, సమరసమైన అభివృద్ధిని దేశంలో అన్ని భాగాలలోను సాధించుకొని పలసిన అగత్యం గోచరిస్తుంది.

ఆంధ్రప్రదేశ్‌కు పరిశ్రమల విషయంలో అన్యాయం జరుగుతున్నదని ఆంధ్రులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి బావిస్తున్నారంటే, అందులో ఇంతటి అర్థం ఇముడి ఉంది. "అసీ తెలిసిన రాజకీయ వేత్తలు" ఎవరన్నా ఉంటే వారి అభిప్రాయం ఇంకో విధంగా ఉండవచ్చు. కాని అది అభివృద్ధి పద్ధతిని తెలిసి పెంచుకొన్న అభిప్రాయం కాదని నిక్కచ్చిగా చెప్పవలసి ఉంటుంది. అది అభివృద్ధి నిరోధకమైన ఆలోచన అని కూడా స్పష్టం చెయ్యవలసి ఉంటుంది.

కార్చిచ్చువల్ల 22 మంది మృతి

కాన్‌స్టన్‌స్టెన్స్,(అల్జీరియా):నవంబరు 2: అల్జీర్‌కుకడమరగ మిలియానాలనేచోట 100 హెక్టార్ల విస్తీర్ణం గల అడవికి నిప్పు అంటుకుని తగులబడడంతో 22 మంది వ్యక్తులు మంటలలో చనిపోయారు. వీరిలో నాలుగు మంది నడి వయస్సు వారే.

శాంతి చర్చలు థియూ ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

ఖులు సష్టం చేశారు.

థులు తన ప్రకటనలో ఇంకా ఇలా పేర్కొన్నారు:

"బాధ్యతా సహితమైన చర్యను మేము అంగీకరించజాలము. క్లుప్తంగా చెప్పాలంటే మీరు మేము పరస్పర విరుద్ధంగా వ్యవహరించలేము. సమగ్రమైన, సమతుల్య సంప్రదింపుల ద్వారా న్యాయ సమ్మతమైన, సమస్త్రమైన శాంతియోధం మేము అన్వేషిస్తున్నాము.

"వియత్నామ్ రిపబ్లిక్ దురాక్రమణకు గురి అయినప్పటికీ చర్చల విషయంలో వ్యాయ సమ్మతమైన వైఖరినే అనుసరిస్తూ వచ్చింది.

"యూ నైఖరి నిర్మాణాత్మకమైనదని మా మిత్రదేశాలు, ప్రపంచ ప్రజలకు చెప్పదలచాను. కమ్యూనిస్టు దురాక్రమణదారులకు లొంగిపోవడం తప్ప, ఇంకకంటే మరొక దోరణి దేనో మాకు తోచడంలేదు.

"ఏలాంటి పరిస్థితిలోను మేముకమ్యూనిస్టు దురాక్రమణ దారులకు లొంగిపోవడానికి సమ్మతించము. నన్ను నేను దేశ ద్రోహిగా చేసుకునే పరిస్థితి దేశంలో రానివ్వను. యుద్ధం కొనసాగితే తమ పిల్లల ప్రాణాలకోసమైనా మా సైనికులు కడకంటా పోరాడగలరన్న విశ్వాసం నాకు వున్నది.

ఈ పోరాటం మాదేనని మేము మరచిపోవడంలేదు.

"హానోయ్, సైగాన్‌ల మధ్య ముఖాముఖి చర్చలు జరిగితే పూర్తిగా కొత్త దశ ప్రారంభ మవుతుంది. అప్పుడు అమెరికా, హానోయ్‌ల మధ్య ప్రస్తుతం జరుగుతున్న ప్రాథమిక చర్చలు కొనసాగించే అవసరం వుండదు.

ఇలా కాక జాతీయ విముక్తి సంఘటనను చర్చలలో పాల్గొనమన్నే, దక్షిణ వియత్నాంలో ప్రమాదకరమైన నిశ్శమ ప్రభుత్వం ఏర్పాటు పథకానికి నాంది పలకడమే కాగలదని మేము భావిస్తున్నాము.

"తీవ్రమైన చర్చలు జరిగేందుకు ప్రస్తుత పరిస్థితులు అనుకూలంగా లేవు. అందునేత ఈ నెల ఆరవ తేదీన జరిగే పారిస్ సంభాషణలలో మా ప్రభుత్వం పాల్గొన జాలదని చెప్పడానికి విచారిస్తున్నాను.

"నిజమైన శాంతికి దారితీయని ఎలాంటి శాంతి చర్చలనైనా నే నెన్నడూ అంగీకరించను.

పారిస్ చర్చలలో ఎస్. ఎల్. ఎఫ్. ప్రతినిధివర్గం కూర్చొనడానికి నేను ఎన్నడూ సమ్మతి తెలిపలేదు. కాని అది హానోయ్ ప్రతినిధి వర్గంలో భాగంగానే కూర్చొనడానికి అంగీకరిస్తాను.

"ఉత్తర వియత్నామ్‌పై బాంబింగు విరమణ యుద్ధ తీవ్రతను తగ్గించడానికి తోడ్పడేదే అయినా, ఈ చర్యవల్ల దక్షిణ వియత్నామ్ సైనిక దళాలకు, ప్రజలకు ప్రమాదం తెచ్చిపెడుతుంది.

"మేము హానోయ్‌తోనే సంప్రతిస్తాము ఎన్. ఎల్. ఎఫ్‌తో మాట్లాడేదే లేదు."

సమగ్రమైన శాంతి చర్చలు జరగడానికి జాతీయ విముక్తి సంఘటనకు వుండే ప్రతిపత్తి విషయంలో తర్జన భర్జనజరుగుతోంది.

ఈ విషయంలో హానోయ్, సైగాన్ ప్రభుత్వాలు పరస్పరం విరుద్ధ వైఖరులు తెలుపుతూనే అప్పుడే ప్రకటనలు చేశాయి.

అజ్ఞాత నాగ ప్రభుత్వం రద్దు

(1వ పేజీ తరువాయి)

రించలేకపోవటం.

కొత్తపార్టీ లక్ష్యాలను శ్రీ కాగటో సుఘాయ్ యీ క్రిందివిధంగా పేర్కొన్నట్లు గూడా అభిజ్ఞవర్గాలవారు తెలియజేస్తున్నారు. 1. నాగభూమి సమస్యకు శాంతియుత పరిష్కార సాధన. 2. ప్రస్తుత కాల్పుల విరమణను కొనసాగించి, భారతప్రభుత్వంతో చర్చలు జరపటం. 3. నాగభూమి ప్రజలలో సమైక్యతాసాధన. 4. ప్రజాస్వామ్య లక్ష్యాల సాధన.

కొత్తపార్టీ, ప్రభుత్వం ఏర్పాటును అజ్ఞాత నాగాలలో ఫిజో, అంగామీ వర్గాలపై సేమాల విజయంగా పరిశీలకులు భావిస్తున్నారు.

కొత్తపార్టీ ఏర్పాటు

కోహిమా, నవంబరు 2 : అజ్ఞాత నాగాలలో సేమాతెగ నాయకత్వంలోగల వర్గం నాగాప్రజాసందరి అనే కొత్తపార్టీని స్థాపించటంలో అజ్ఞాత నాగాలు నేడు రెండుగా చీలిపోయినట్లయింది.

సేమాతెగ నాయకత్వంగల వర్గంవారు సమరసస్వభావానికి పేరుపొందినవారు. కోహిమా నుండి 60 కిలోమీటర్ల దూరంలో పటక్ వద్ద అజ్ఞాత స్థావరంలో సుదీర్ఘమైన చర్చల అనంతరం యీ కొత్తపార్టీ స్థాపన జరిగింది.

అజ్ఞాతనాగాలలో మాజీ ప్రధానిగా వ్యవహరించిన శ్రీ కుగటో సుఘాయ్‌ని కొత్తపార్టీకి అధ్యక్షుడిగా ఎన్నుకొన్నారు. నేడు జారీచేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

మిజో అనుకూల వర్గాలతోనిండి శ్రీ మిహమ్సూ నాయకత్వంలోగల ఫెడరల్ ప్రభుత్వాన్ని రద్దుచేసినట్లుగూడా ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

బుధవారంనాడు అవహరింపబడిన శ్రీ మెహమ్సూ, ఆయన ప్రధానసలహాదారులూ వ్యాలు స్థానా తీసుకు వెళ్ళినట్లు వర్తమానం అందింది. అయితే ఫెడరల్ ప్రభుత్వం రద్దుకు వారు అంగీకరించారో లేదో యింకా తెలియదు. వారు అంగీకరించటం అసాధ్యం అనగూడా భావిస్తున్నారు.

అజ్ఞాతనాగాలసేనగూడా రద్దు అయినట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అయితే ఆ సేనకు ప్రధానాధికారిగా చలామణి అవుతున్న మెహూ అంగామీతో అనేక ప్రముఖ అధికారులు యిప్పుడు చైనాలో వున్నారు. (యు.ఎన్.ఐ)

ప్రపంచ బ్యాంకు హెచ్చరిక

భారతదేశానికి ప్రపంచబ్యాంకు ఒక హెచ్చరిక చేసింది. ఆ హెచ్చరిక వ్యవసాయ పరిశోధనకు సంబంధించింది. 1970—80 లలోపలను భారతదేశం ఎటువంటి పరిస్థితి కొంత కిటికీలో పడుతుంది. అది అట్లా జరగరాదు అనుకుంటే, భారతదేశం వెంటనే వ్యవసాయపరిశోధన కార్యాన్ని ముమ్మరం చేయవలసి ఉంది అని ఆ హెచ్చరిక.

పంటలు పెంచాలనుకున్న భారతదేశంలో ఒక రకమైన ప్రయత్నాధిక్యం అయినట్లు ప్రపంచబ్యాంకు అధికారులు పొందరు భావిస్తున్నారు. ఈ వ్యవహారంలో జాగ్రత్త పడకపోతే 1966—67 లో వచ్చిన కరువుకన్నా పెద్ద కరువును దేశం ఎదుర్కొనవలసి రావచ్చునని ఆ అధికారులు అంటున్నారు.

ఇటీవల దేశ నుంచి కొంతమంది నిపుణులు వచ్చి భారతదేశం వ్యవసాయపు స్థితిగతులను పరిశీలించివెళ్ళారు. భారతదేశంలో వ్యవసాయ పరిశోధనలో జరిగవలసినంత పని జరగడంలేదని వారు అన్నారు. (ప్రపంచబ్యాంకువారు. ఈ అభిప్రాయంలో ఏకీభవిస్తున్నారు. ముఖ్యంగా ఈ లోటు కొత్తరకం విత్తనాలను పెంపొందించడం విషయంలో కన్పిస్తున్నది. ఈ కొత్త వంగడాలను ఒకసారి సాధించుకొని పిలుపేదు. వాటిసగురించి నిత్యపరిశోధన జరుగుతూ వుండాలి.

ఇదిగాక పంటలను సంరక్షించుకొనడం అన్న పని ఒకటి వుంది. అందుకు క్రిమి సంహారకాలు అవసరం అవుతాయి. ఆ సంహారకాలతో పంటలను సంరక్షించుకుంటూ ఉండాలి. ఈ విషయాన్నిగూడా ప్రపంచ బ్యాంకు అధికారులు పొక్కి చెబుతున్నారు.

ప్రపంచబ్యాంకు అధికారుల ప్రియాదు ఇంకొకటి ఉంది. అది విదేశీ సలహాదారులకు సంబంధించింది. వ్యవసాయం విషయంలోను, పరిశోధన విషయంలోను విదేశీ నిపుణుల సలహా అంటే భారత అహం వ్యవసాయశాఖ అదో విధంగా ఉంటున్నదని వారు అంటున్నారు. ఇట్లా విదేశీ నిపుణులనుగురించి పెడముఖం పెడుతూవుంటే, విదేశాలనుంచి సహాయం ముందుకు రావడం కూడా కష్టం కాగల పరిస్థితి ఏర్పడవచ్చునని అనేవారు కొందరు వున్నారు.

భారతదేశంలో నిపుణులు లేరు, వారు పనికిరారు అంటే, మేముచెప్పేది అదికాదు.— అని వారు సమాధానం ఇస్తారు. భారతదేశంలో శ్రేష్ఠమైన నిపుణులు వున్నమాట నిజమే. కాని భారతదేశంయొక్క సాంకేతిక విజ్ఞానం ఇరోపాకన్నా ఎంతో వెనకపడి వుంది. ఆ ఇరోపా, అమెరికాకన్నా వెనకపడివుంది. "పరిశోధన అన్నది నిత్యం నిరంతరం లేకుండా జరగవలసిన పని. అందుకు మంచి సౌకర్యాలు, అవి ఉండాలి. నిపుణులు నిపుణులు కలుసుకొని, ఒకరి కృషిని ఒకరు తెలుసుకుంటూ ఉండాలి. సమీక్షించుకుంటూ ఉండాలి. సాంకేతికంగా ఏదో సాధించాము అన్నప్పుడు, అది పూర్తికే మాలతోదాదు. ఇట్లా పరస్పరం ఒకరి పరిశోధనలను ఒకరు పంచుకుంటూ, సమీక్షించుకుంటూ ఉన్నప్పుడే వస్తుంది" అంటారు.

ఇప్పుడు భారతదేశంలో ఏదోక సాంకేతికత అంటే, బహుశా విత్తనాలు పెరిగి పోతున్నదని, అది మంచిదికాదని, దాని నిజమైన విజ్ఞానం ఇరోపాకన్నా ఎంతో వెనకపడి వుంది. ఆ ఇరోపా, అమెరికాకన్నా వెనకపడివుంది.

భారతదేశం అంటే, ప్రపంచబ్యాంకు గారాబం చేస్తున్నదన్న వాదం బలపడి వుంది. కొన్ని రాజ్యాలు ప్రపంచబ్యాంకును అట్లా ఆ దేశాన్ని గారాబం చేయవద్దని పత్రికా లెస్తున్నట్లు కూడా వినబడుతున్నది. ఈ పత్రికా లెస్తున్నవి, ప్రపంచ బ్యాంకును విమర్శిస్తున్న దేశాలలో ఆఫ్రికా దేశాలు, దక్షిణ అమెరికాదేశాలు గూడా వున్నాయి. ప్రపంచ బ్యాంకు పేరు, ప్రపంచబ్యాంకు పేరు— అంతర్జాతీయ అభివృద్ధి అసోసియేషన్ పేరు, భారతదేశానికి తక్కిన పశ్చిమ దేశాలన్నా అధికతర సహాయాన్ని చేయాలని వీరు పరిశీలిస్తున్నట్లు.

భారతదేశం అధికారులు ఈ వాదాన్ని తీవ్రంగా ఖండిస్తున్నారు. బహుశా దాదాపుగా పక్కన దక్షిణ అమెరికా దేశాలు అభివృద్ధి సహాయం పొందే, భారతదేశానికి అన్నిస్తున్న సహాయం చాలా అల్పంగా పులుస్తున్నారు ఈ అధికారులు. అంటున్నారు.

పోతే భారతదేశానికి సహాయం చేస్తున్న దేశాలలో అనేక దేశాలు—ముఖ్యంగా జపాన్, అమెరికా, పశ్చిమజర్మనీలు—భారతదేశం పరిస్థితి వ్యవహారాన్ని కొంచెం గట్టిగానూ లోతుగా పరిశీలించవలసి వుంటుందని అంటున్నట్లు తెలుస్తున్నది. అభివృద్ధిపరిగిరించి భారత దేశం చూపిన లక్ష్యాలవిషయంలో శంకలు చేస్తున్నవారున్నారు. కన్పిస్తున్నారు.

ఉదాహరణకు కుటుంబనియంత్రణ కార్యక్రమంవుంది. ఈ కార్యక్రమాన్నిగురించి కేంద్ర ఆరోగ్యశాఖవారు సిగ్గుపడి చెబుతున్నారు. ఆ సంగతి ఏమంటే మాదాన్నికి ప్రపంచబ్యాంకు ఒక బ్రుందాన్ని పంపుతోంది. ఈ వ్యవహారంలో భారతదేశం జారీ చేస్తున్న లెక్కలు కొంతవరకు శంకించబడుతున్నాయి.

ప్రపంచబ్యాంకును గురించి ఒక్క విషయం చెప్పవలసి వస్తే. భారతదేశానికి సహాయం చేయడం, చేయించడం విషయంలో బ్యాంకు నిజాయితీని, శ్రద్ధనుగురించి గొప్పగుకోలేదు. అయితే అభివృద్ధిపరిస్థితి సహాయం జనంలో కొన్ని అసమవిషయాలు కన్పిస్తున్నాయి. వాటిని సరిచేయాలని ప్రపంచ బ్యాంకు మాత్రమే చేతనే, ఆ సహాయాన్ని పుచ్చుకుంటున్నదేశ మాత్రంచేత ఏ దేశం హక్కులు పొందలేదు. ఏ దేశానికి కొత్త హక్కులు మీదపడకూడదు. ఏ దేశానికి ఆ దేశం తన దీర్ఘకాలిక లక్ష్యాలను నిర్ణయించుకోవచ్చు, నిర్ణయించుకోవాలి—అనే ప్రపంచ బ్యాంకు వారు అంటున్నారు.

అయితే భారతదేశం విషయం వేరు అని వారి అభిప్రాయం. భారతదేశం విషయంలో ఒక్క భారతదేశం సంగతి మాత్రమేకాదు, ఇంకా ఎక్కువ సంగతులు వున్నాయని, ఆసియా ఆర్థిక వ్యవహారాలలో భారతదేశం భౌగోళిక అత్యంతము ప్రత్యేకమైనదని, భారతదేశం అభివృద్ధిచెందే తీరు మీద ఆసియా భవిష్యత్తు అంతా ఆధారపడి వున్నదని వారు భావిస్తున్నారు.

భారతదేశం అధికారులు ఈ వాదాన్ని తీవ్రంగా ఖండిస్తున్నారు. బహుశా దాదాపుగా పక్కన దక్షిణ అమెరికా దేశాలు అభివృద్ధి సహాయం పొందే, భారతదేశానికి అన్నిస్తున్న సహాయం చాలా అల్పంగా పులుస్తున్నారు ఈ అధికారులు. అంటున్నారు.

ఇదంతా ఇప్పుడు ఇంకో బాధ గూడా వుంది. అది పరస్పరం కమ్యూనిస్టుల వ్యవహారానికి సంబంధించింది. ఈ విషయంలో భారతదేశం అడుగు ముందుకు పడటంలేదు. అది ప్రపంచబ్యాంకుకు కన్పిస్తున్నది. ఆ ఫ్యాక్టరీలను నిముక త్వరితగతిని నిర్మించుకుంటే, అప్పుడు దేశం సాధించా 20 కోట్ల రూపాయల విదేశీద్రవ్యాన్ని పొదుపు చేసుకోగలుగుతుంది.

ఈ అన్ని విషయాలను గురించిన్నీ ప్రపంచబ్యాంకు అధ్యక్షుడు శ్రీ మెక్‌నమారా భారత ప్రభుత్వం మంత్రులతోనూ, అధికారులతోనూ మాట్లాడుకుంటున్నారు బహుశా వచ్చే నెలలో ఆయన న్యూఢిల్లీకి రావచ్చు. ఆ వచ్చేప్పుడు ఆయనతో కొంత మంది ప్రపంచ బ్యాంకు నిపుణులుగూడా వస్తారు. వారు పట్ట నిపుణులు కాదు. ప్రపంచబ్యాంకు విధానాలను నిర్ణయించే నిపుణులు.

ప్రపంచబ్యాంకులో అందరికీ భారతదేశం అంటే సానుభూతి వుంది. భారతదేశం కృషి పట్ల వారికి మన్నన వుంది. కాని సహాయం విషయంలో బ్యాంకు కొంచెం కఠినంగా భారతదేశంపట్ల వ్యవహరించగల లక్షణాలు కన్పిస్తున్నాయి.

ఇందుకు కొన్ని కారణాలు చెప్పబడుతున్నాయి. నిర్ణయాలు చేయడంలో భారత ప్రభుత్వం తాత్సారం అధికంగా చేస్తున్నది. రెడ్ టేపు లంపాలు కొన్ని, నిధ్దాంత ఆలస్యాలు కొన్ని. ఈ ప్రపంచ బ్యాంకును విసిగిస్తున్నాయి.

భారతదేశం అంటే, ప్రపంచబ్యాంకు గారాబం చేస్తున్నదన్న వాదం బలపడి వుంది. కొన్ని రాజ్యాలు ప్రపంచబ్యాంకును అట్లా ఆ దేశాన్ని గారాబం చేయవద్దని పత్రికా లెస్తున్నట్లు కూడా వినబడుతున్నది. ఈ పత్రికా లెస్తున్నవి, ప్రపంచ బ్యాంకును విమర్శిస్తున్న దేశాలలో ఆఫ్రికా దేశాలు, దక్షిణ అమెరికాదేశాలు గూడా వున్నాయి. ప్రపంచ బ్యాంకు పేరు, ప్రపంచబ్యాంకు పేరు— అంతర్జాతీయ అభివృద్ధి అసోసియేషన్ పేరు, భారతదేశానికి తక్కిన పశ్చిమ దేశాలన్నా అధికతర సహాయాన్ని చేయాలని వీరు పరిశీలిస్తున్నట్లు.

శ్రీ ప్రకాశ్ చంద్ర

మాలంగా సహాయం గట్టిమనుకుంటున్న వారుకూడా వెనక్కు తీస్తున్నారని పరిశీలకులు అంటున్నారు.

ఏమి గాక, ఇప్పుడు ఇంకో బాధ గూడ వుంది. అది పరస్పరం కమ్యూనిస్టుల వ్యవహారానికి సంబంధించింది. ఈ విషయంలో భారతదేశం అడుగు ముందుకు పడటంలేదు. అది ప్రపంచబ్యాంకుకు కన్పిస్తున్నది. ఆ ఫ్యాక్టరీలను నిముక త్వరితగతిని నిర్మించుకుంటే, అప్పుడు దేశం సాధించా 20 కోట్ల రూపాయల విదేశీద్రవ్యాన్ని పొదుపు చేసుకోగలుగుతుంది.

ఈ అన్ని విషయాలను గురించిన్నీ ప్రపంచబ్యాంకు అధ్యక్షుడు శ్రీ మెక్‌నమారా భారత ప్రభుత్వం మంత్రులతోనూ, అధికారులతోనూ మాట్లాడుకుంటున్నారు బహుశా వచ్చే నెలలో ఆయన న్యూఢిల్లీకి రావచ్చు. ఆ వచ్చేప్పుడు ఆయనతో కొంత మంది ప్రపంచ బ్యాంకు నిపుణులుగూడా వస్తారు. వారు పట్ట నిపుణులు కాదు. ప్రపంచబ్యాంకు విధానాలను నిర్ణయించే నిపుణులు.

ప్రపంచబ్యాంకులో అందరికీ భారతదేశం అంటే సానుభూతి వుంది. భారతదేశం కృషి పట్ల వారికి మన్నన వుంది. కాని సహాయం విషయంలో బ్యాంకు కొంచెం కఠినంగా భారతదేశంపట్ల వ్యవహరించగల లక్షణాలు కన్పిస్తున్నాయి.

ఇందుకు కొన్ని కారణాలు చెప్పబడుతున్నాయి. నిర్ణయాలు చేయడంలో భారత ప్రభుత్వం తాత్సారం అధికంగా చేస్తున్నది. రెడ్ టేపు లంపాలు కొన్ని, నిధ్దాంత ఆలస్యాలు కొన్ని. ఈ ప్రపంచ బ్యాంకును విసిగిస్తున్నాయి.

భారతదేశం అంటే, ప్రపంచబ్యాంకు గారాబం చేస్తున్నదన్న వాదం బలపడి వుంది. కొన్ని రాజ్యాలు ప్రపంచబ్యాంకును అట్లా ఆ దేశాన్ని గారాబం చేయవద్దని పత్రికా లెస్తున్నట్లు కూడా వినబడుతున్నది. ఈ పత్రికా లెస్తున్నవి, ప్రపంచ బ్యాంకును విమర్శిస్తున్న దేశాలలో ఆఫ్రికా దేశాలు, దక్షిణ అమెరికాదేశాలు గూడా వున్నాయి. ప్రపంచ బ్యాంకు పేరు, ప్రపంచబ్యాంకు పేరు— అంతర్జాతీయ అభివృద్ధి అసోసియేషన్ పేరు, భారతదేశానికి తక్కిన పశ్చిమ దేశాలన్నా అధికతర సహాయాన్ని చేయాలని వీరు పరిశీలిస్తున్నట్లు.

భారతదేశం అధికారులు ఈ వాదాన్ని తీవ్రంగా ఖండిస్తున్నారు. బహుశా దాదాపుగా పక్కన దక్షిణ అమెరికా దేశాలు అభివృద్ధి సహాయం పొందే, భారతదేశానికి అన్నిస్తున్న సహాయం చాలా అల్పంగా పులుస్తున్నారు ఈ అధికారులు. అంటున్నారు.

ఇదంతా ఇప్పుడు ఇంకో బాధ గూడ వుంది. అది పరస్పరం కమ్యూనిస్టుల వ్యవహారానికి సంబంధించింది. ఈ విషయంలో భారతదేశం అడుగు ముందుకు పడటంలేదు. అది ప్రపంచబ్యాంకుకు కన్పిస్తున్నది. ఆ ఫ్యాక్టరీలను నిముక త్వరితగతిని నిర్మించుకుంటే, అప్పుడు దేశం సాధించా 20 కోట్ల రూపాయల విదేశీద్రవ్యాన్ని పొదుపు చేసుకోగలుగుతుంది.

ఈ అన్ని విషయాలను గురించిన్నీ ప్రపంచబ్యాంకు అధ్యక్షుడు శ్రీ మెక్‌నమారా భారత ప్రభుత్వం మంత్రులతోనూ, అధికారులతోనూ మాట్లాడుకుంటున్నారు బహుశా వచ్చే నెలలో ఆయన న్యూఢిల్లీకి రావచ్చు. ఆ వచ్చేప్పుడు ఆయనతో కొంత మంది ప్రపంచ బ్యాంకు నిపుణులుగూడా వస్తారు. వారు పట్ట నిపుణులు కాదు. ప్రపంచబ్యాంకు విధానాలను నిర్ణయించే నిపుణులు.

ప్రపంచబ్యాంకులో అందరికీ భారతదేశం అంటే సానుభూతి వుంది. భారతదేశం కృషి పట్ల వారికి మన్నన వుంది. కాని సహాయం విషయంలో బ్యాంకు కొంచెం కఠినంగా భారతదేశంపట్ల వ్యవహరించగల లక్షణాలు కన్పిస్తున్నాయి.

ఇందుకు కొన్ని కారణాలు చెప్పబడుతున్నాయి. నిర్ణయాలు చేయడంలో భారత ప్రభుత్వం తాత్సారం అధికంగా చేస్తున్నది. రెడ్ టేపు లంపాలు కొన్ని, నిధ్దాంత ఆలస్యాలు కొన్ని. ఈ ప్రపంచ బ్యాంకును విసిగిస్తున్నాయి.

భారతదేశం అంటే, ప్రపంచబ్యాంకు గారాబం చేస్తున్నదన్న వాదం బలపడి వుంది. కొన్ని రాజ్యాలు ప్రపంచబ్యాంకును అట్లా ఆ దేశాన్ని గారాబం చేయవద్దని పత్రికా లెస్తున్నట్లు కూడా వినబడుతున్నది. ఈ పత్రికా లెస్తున్నవి, ప్రపంచ బ్యాంకును విమర్శిస్తున్న దేశాలలో ఆఫ్రికా దేశాలు, దక్షిణ అమెరికాదేశాలు గూడా వున్నాయి. ప్రపంచ బ్యాంకు పేరు, ప్రపంచబ్యాంకు పేరు— అంతర్జాతీయ అభివృద్ధి అసోసియేషన్ పేరు, భారతదేశానికి తక్కిన పశ్చిమ దేశాలన్నా అధికతర సహాయాన్ని చేయాలని వీరు పరిశీలిస్తున్నట్లు.

భారతదేశం అధికారులు ఈ వాదాన్ని తీవ్రంగా ఖండిస్తున్నారు. బహుశా దాదాపుగా పక్కన దక్షిణ అమెరికా దేశాలు అభివృద్ధి సహాయం పొందే, భారతదేశానికి అన్నిస్తున్న సహాయం చాలా అల్పంగా పులుస్తున్నారు ఈ అధికారులు. అంటున్నారు.

ఇదంతా ఇప్పుడు ఇంకో బాధ గూడ వుంది. అది పరస్పరం కమ్యూనిస్టుల వ్యవహారానికి సంబంధించింది. ఈ విషయంలో భారతదేశం అడుగు ముందుకు పడటంలేదు. అది ప్రపంచబ్యాంకుకు కన్పిస్తున్నది. ఆ ఫ్యాక్టరీలను నిముక త్వరితగతిని నిర్మించుకుంటే, అప్పుడు దేశం సాధించా 20 కోట్ల రూపాయల విదేశీద్రవ్యాన్ని పొదుపు చేసుకోగలుగుతుంది.

ఈ అన్ని విషయాలను గురించిన్నీ ప్రపంచబ్యాంకు అధ్యక్షుడు శ్రీ మెక్‌నమారా భారత ప్రభుత్వం మంత్రులతోనూ, అధికారులతోనూ మాట్లాడుకుంటున్నారు బహుశా వచ్చే నెలలో ఆయన న్యూఢిల్లీకి రావచ్చు. ఆ వచ్చేప్పుడు ఆయనతో కొంత మంది ప్రపంచ బ్యాంకు నిపుణులుగూడా వస్తారు. వారు పట్ట నిపుణులు కాదు. ప్రపంచబ్యాంకు విధానాలను నిర్ణయించే నిపుణులు.

ప్రపంచబ్యాంకులో అందరికీ భారతదేశం అంటే సానుభూతి వుంది. భారతదేశం కృషి పట్ల వారికి మన్నన వుంది. కాని సహాయం విషయంలో బ్యాంకు కొంచెం కఠినంగా భారతదేశంపట్ల వ్యవహరించగల లక్షణాలు కన్పిస్తున్నాయి.

ఇందుకు కొన్ని కారణాలు చెప్పబడుతున్నాయి. నిర్ణయాలు చేయడంలో భారత ప్రభుత్వం తాత్సారం అధికంగా చేస్తున్నది. రెడ్ టేపు లంపాలు కొన్ని, నిధ్దాంత ఆలస్యాలు కొన్ని. ఈ ప్రపంచ బ్యాంకును విసిగిస్తున్నాయి.

భారతదేశం అంటే, ప్రపంచబ్యాంకు గారాబం చేస్తున్నదన్న వాదం బలపడి వుంది. కొన్ని రాజ్యాలు ప్రపంచబ్యాంకును అట్లా ఆ దేశాన్ని గారాబం చేయవద్దని పత్రికా లెస్తున్నట్లు కూడా వినబడుతున్నది. ఈ పత్రికా లెస్తున్నవి, ప్రపంచ బ్యాంకును విమర్శిస్తున్న దేశాలలో ఆఫ్రికా దేశాలు, దక్షిణ అమెరికాదేశాలు

చింతపల్లి మేజరు కాల్వ ప్రారంభం

26 వేల ఎకరాలకు నీటి సప్లయి

పాలకొండనగరం, నవంబరు 2 : వాగర్జున సాగరం ఎడమకాల్వ 13 వ బ్రాంచికు 1969 జూలై నాటికి నీరు నిమిత్తం చేయబడునని మిర్యాలగూడెం ఇరిగేషన్ ఇంజనీరు శ్రీ డి. బాలకృష్ణరావు చింతపల్లి మేజరు కాల్వ ప్రారంభోత్సవ సందర్భంలో వెల్లడించారు.

చింతపల్లి మేజరు కాల్వకు 29 వ తేదీన శ్రీ నక్కా సంజీవరెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

రైతులు, కూలీలు సంఘాలు నిర్మాణాలిస్తే అధికారులు అమలు కృషి సల్పితే జాలైలో నీరు నమలులు అవకాశం ఉందనుని సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ బాల కృష్ణారావు తెలిపారు.

జిల్లా పరిషత్తు రోడ్లపై ఆయకట్టు రోడ్లుగా స్వీకరించి పెంపొందించబడునని కూడా శ్రీ రావు తెలిపారు.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు డివిజన్ నం 3 శ్రీ వి. శ్రీహరి, ఎడమ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ యస్. వెంకటేశం ముఖ్య అతిథులుగా హాజరైనారు.

చింతపల్ల మేజరు కాల్వక్రింద 23702 ఎకరాలను సాగుచేస్తారు. నేర్నే, చెరువు, నుల్లా రెడ్డి గూడెం, చేపూరు, పేరూరు, బుగ్గమాధవరం, తమ్మారం మరియు చింతపల్ల గ్రామాలకు దీని ద్వారా నీటిని అందచేస్తారు.

—:o:—

తిరువూరు సమితి కాంగ్రెసు సంఘం

అధ్యక్షునిచే కార్యవర్గం ఏర్పాటు

తిరువూరు,నవంబర్2: తిరువూరు పంచాయితీ సమితి కాంగ్రెసుసంఘానికి యీ దిగువ వారిని అధ్యక్షులు శ్రీ మురుకుంట్ల వెంకటప్పయ్య నామినేషను చేశారు. పర్వశ్రీ అత్తుమూరి బాబిరెడ్డి (ఉపాధ్యక్షులు) కంచి రామారావు ((ప్రధానకార్యదర్శి), వంకమామిడి శేషగిరిరావు (సహాయ కార్యదర్శి), నాళ్లా అంజయ్య (సహాయ కార్యదర్శి), బారుగుండ్ల వెంకటమబ్బారావు (కోశాధికారి).

కార్యవర్గ సభ్యులు:— శ్రీయుతులు నన్నపరాజు కృష్ణయ్య, బండి జనపయ్య, నాళ్ల సుబ్బారావు, కోగంటి విశ్వేశ్వరరావు, చల్లా నరసయ్య ,చిపిచప్పయ్య, గుడి పూడి రంగయ్య స్వర్గం వారాయణరావు, రామిశెట్టి రంగారావు, నక్కా పకీరు (హరిజన).

ప్రత్యేకాహ్వానితులు:—శ్రీయుతులు పేట బాపయ్య, వేముల కూర్మయ్య, (ఎం. ఎల్.ఏ.), మనుమోలు వెంకటరావు (ఎం. ఎల్.ఏ.), కె.పి. వి. రావువరావు, మారేపల్లి సుబ్బారావు, చారుగుండ్ల జగన్నాథం.

—:o:—

హరిజనులకు ఇళ్ల స్థలాలు

కోయకొండ సమితి గ్రామ. లో మంజూరు

రాజమండ్రి, నవంబర్ 2: రాజమండ్రి తాలూకా—కోరుకొండ పంచాయితీ సమితి లోని "కాపవరం" గ్రామంలో 99 హరిజన కుటుంబాలకు యు: 8—54 సెంట్లు భూమి నివేశన స్థలాలుగా మంజూరు చేసి ఆ గ్రామములో పౌర సభలో సబ్ కలెక్టరు శ్రీ ఆర్. పార్థసారథి పట్టాలు అందజేశారు. సమితి అధ్యక్షులు శ్రీ కోర్బుతమ్మయ్య శాసనసభ్యుడు శ్రీ బత్తిన సుబ్బారావు, శ్రీ ఎ. రామకోటయ్య (జిల్లా సాంఘిక సంక్షేమాధికారి) బి. డి. ,. శ్రీ బి. సుబ్బారాయుడు సభలో పాల్గొన్నారు.

హరిజనులు కట్టుకున్న యిండ్లలో ప్రథమశ్రేణి ఎన్నికైన యింటి యజమానికి, ఒక ఆరోగ్యవంతుడైన శిశువుకు న్యూట్రులకు హాజరులో ఎక్కువగా హాజరైన విద్యార్థికి—శాసన సభ్యుడు శ్రీ బత్తిన సుబ్బారావు బహుమతి ప్రదానం చేశారు.

ఇంటికి రు: 100లు చొప్పున ప్రభుత్వ గ్రాంటు యిస్తామని సబ్‌కలెక్టరు—బావికి శుభ్రు సమితి మంజూరు చేస్తుందని బి. డి. ఒ. సమితి అధ్యక్షులు ప్రకటించారు.(స్వ.వి.)

—:o:—

తుని షాపు ఎంప్లాయీస్ సంఘం కార్యవర్గం

తుని, నవంబరు 2 : తుని షాపు ఎంప్లాయీస్ సంఘం ప్రథమ వార్షిక మహాసభ తుని వర్తక సంఘం వారి భవనంలో సర్వసభ్య సమావేశము జరిగాయి. శ్రీ కుసుమంచి రామేశ్వరరావు రాష్ట్రీయ పతాకమును ఎగురవేశారు.

శ్రీ పైల సాంబమూర్తి అధ్యక్షతను సర్వసభ్య సమావేశం జరిగింది. సంఘ ప్రధాన కార్యదర్శి, శ్రీ వేలా కన్నారావు నివేదిక సమర్పించారు.

నూతనసంవత్సరానికి ఈ దిగువ కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోబడినది.

శ్రీపైల సాంబమూర్తి అధ్యక్షులు, శ్రీ గేదెల అప్పారాజు ఉపాధ్యక్షులు, శ్రీ నామన అప్పారావు (ప్రధాన కార్యదర్శి), శ్రీ కర్రి సత్య నారాయణ ఉప కార్యదర్శి, శ్రీ దాసరి పీర్‌రాజు కోశాధికారి, మరియు నలుగురు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు.

తెనాలిలో అగ్గిపెట్టెల పరిశ్రమ

మంత్రి తమ్మారెడ్డిచే సందర్శన

తెనాలి, నవంబరు 2 : ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ పరిపాలనాశాఖామంత్రి శ్రీ తమ్మారెడ్డి తమ్మారెడ్డి ఆంధ్రప్రదేశ్ భారత పిలిబిలుంస్ట్రేడ్‌వారి ఆర్థిక సహకారంతో తెనాలిలో నమునమునుప్పు లగ్గిపెట్టెల పరిశ్రమ ఆన్నోవరు 27వ తేదీనుండి ప్రారంభించారు. సమితి అధ్యక్షులు శ్రీ రూపాకులు, బ్యాంకు మంత్రి స్వాగత మొసంగారు. మంత్రి పరిశ్రమ కేంద్రాన్ని సందర్శించి అక్కడ నమూనాలను పరిశీలించారు. అనంతరి శ్రీ సుబ్రహ్మణ్యం అసిస్టెంటు కార్యక్రమాలను వివరించారు.

మంత్రితో పరిశ్రమకు సహకరించారు. మంత్రి యీ సందర్భము ప్రభుత్వంనుండి తగిన సహాయం లభించగలదని వాగ్దానం గావించారు. మంత్రి గౌరవార్థం వారి బృందానికి, మిత్రులకు అల్పాహారమిచ్చి జరిగింది. (స్వ. వి.)

—:o:—

భాషా రాష్ట్రాలు ఆంధ్రులత్యాగఫలం

మల్లెల శ్రీరామమూర్తి స్పష్టీకరణ

విజయవాడ, నవంబరు 2 ఆంధ్రుల త్యాగఫలంగనే దేశంలో అన్ని ప్రాంతాలలో భాషా రాష్ట్రాలు ఏర్పడ్డాయని, ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడ్డ 12 సంవత్సరాలలో రాష్ట్రం చెప్పుకోదగ్గట్టుగా అభివృద్ధిని సాధించిందని ఇటీవల ఇక్కడ ఆంధ్ర కేసరి లంగుటూరి ప్రకాశంపంతులు మున్సిపల్ హైస్కూలు తెనుగు భాషా సమితి అధ్వర్యాన జరిగిన ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవ సభలో శ్రీ మల్లెల శ్రీరామమూర్తి పేర్కొన్నారు. సభకు అధ్యక్షత వహించిన శ్రీ తుర్లపాటి కృష్ణమూర్తి (సనంగేసూ) ఆంధ్రోద్యమ చరిత్ర హైస్కూలు విద్యార్థులకు 'నాన్‌డిక్షెలు బుక్‌స్టు' పుస్తకంగా నిర్ణయించాలని సూచించారు. లేక పోతే ఆంధ్రోద్యమ నాయకుల పేర్లుకూడా విద్యార్థులకు తెలియకుండా పోయే దుస్థితి ఏర్పడుతుందని స్పష్టంచేశారు.

శ్రీ బి. భువన ఋషిరావు (అసిస్టెంటు హెడ్‌మాష్టరుకూడా ప్రసంగించిన పిదప కన్వీనరు శ్రీ మారెళ్ల సుబ్బారావు వందన సమర్పణ చేశారు.

రాజమండ్రిలో ప్రకృతి చికిత్సాలయం

నూతన భవనానికి ప్రారంభోత్సవం

రాజమండ్రి, నవంబరు 2: పహిల్వాన్ శ్రీ గాడేపల్లి సోమరాజుచే యేడాది క్రితం స్థాపించబడ్డ— ప్రకృతి చికిత్సాలయంకోసం నిర్మింపబడిన భవనానికి పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ పాతుల వీరభద్రరావు అధ్యక్షతను జరిగిన పౌరసభలో— పెద్దాపురం నగర పాలకాధ్యక్షులు శ్రీ ముప్పన రామారావు ప్రారంభోత్సవం జరిపారు. మానవ శరీర రుగ్మతల ప్రకృతి పద్ధతి విశిష్టత, ప్రాశస్త్య విధానం పట్ల ఎట్టి ఆసక్తి ఆదరణ చూపే వారో వారుభయులూ పేర్కొన్నారు. శ్రీ సోమరాజు చికిత్సాలయమునకు ప్రజలు అన్ని విధాలా అండదండ యివ్వాలని కోరారు.

శ్రీ జి. ఎస్. కృష్ణ— శ్రీ జెహారం రామస్వామి—శ్రీ నారిన కెదారీశ్వరుడు—మున్సిపల్ కౌన్సిలరు శ్రీ నార శ్రీరాములు— ప్రభృతులు ప్రసంగించారు.

శ్రీ సోమరాజు సముచిత రీతిని సమాధానం చెప్పారు. కృతజ్ఞత తెలిపారు. (స్వ. వి.)

—:o:—

హరిజనుల అభివృద్ధి: ముఖ్యమంత్రి కృషి

హరిజన, హరిజన క్రైస్తవ సభలో అప్పికట్ల జోసెఫ్ వివరణ

విజయవాడ, నవంబరు 2 : చర్మకారులు చచ్చిన మాంసము తినకూడదని, మద్యపానాన్ని కట్టుదిట్టంగా అమలు చేయటంలో ప్రభుత్వంతో సహకరించాలని మన్న చర్చి వద్ద జరిగిన హరిజన, హరిజన క్రైస్తవుల సభలో శ్రీ అప్పికట్ల జోసెఫ్ (ఎం. ఎల్. సి.) ఉద్బోధించారు.

శ్రీ గోపిరెడ్డి అధ్యక్షత వహించిన ఈ సభలో శ్రీయుతులు సి. హెచ్. ఏసుదాసు, సందేటి ఆనందం, ఏలియాగారు ప్రసంగించారు. శ్రీ పిరపా సుబ్బారావు వందన సమర్పణ చేశారు.

శ్రీ అప్పికట్ల, జోసెఫ్ తమ ప్రసంగంలో, హరిజన అభివృద్ధి కొరకు ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నాయకత్వాన ఆంధ్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని వివరించి [illegible] గుర్తించారు. వారి [illegible] క్షమి ఆపరేషన్లకోసం శిబిరాలకు వస్తున్నారు. అయితే లూపుల అమరిక విషయంలో అంత ఆసక్తి కనబరచడంలేదు.

కర్నూలు జిల్లాలో సెప్టెంబర్‌లో 4537 వాసెక్టమీ ఆపరేషన్లు చేశారు. కుటుంబ నియంత్రణ పక్షోత్సవాల సందర్భంగా కర్నూలు జిల్లాలో 3186 వాసెక్టమీ చికిత్సలు చేసినట్టు డాక్టర్ జె. నారాయణరావారి పేర్కొంటున్నారు.

వెలిగండ్ల సమితిలో

కనిగిరి, నవంబరు 2 : నెల్లూరు జిల్లా కనిగిరి తాలూకా వెలిగండ్ల పంచాయితీ సమితిలో ఇటీవల నిర్వహించిన కుటుంబ నియంత్రణ కార్యక్రమంలో 73 మంది పురుషులకు వేసెక్టమీ చికిత్స చేశారు. డాక్టర్ డి. రామారావు, డాక్టర్ టి. రవీంద్రనాథ్ రెడ్డిలు ఆపరేషన్లు చేశారు.

నిర్మల్ సమితిలో

నిర్మల్, నవంబరు 2 : నిర్మల్ సమితి లోని సారంగపూర్, వడ్డియూర్, నర్సాపూర్, పెంకల్‌లలో కుటుంబ నియంత్రణ శిబిరాలు నిర్వహించారు. వాటిలో 154 వేసెక్టమీ శస్త్రచికిత్సలు చేశారు.

బి. డి. ఒ. శ్రీ మసూద్ అలీఖాన్ ఏర్పాట్లను తనిఖీ చేశారు. డాక్టర్ హనుమంతరావు, డాక్టర్ అనంతరావు, డాక్టర్ దామోదరరెడ్డిలు శస్త్రచికిత్సలు చేశారు.

కృష్ణాజిల్లా వెటర్నరి అసిస్టెంటు సర్జన్ల సమావేశం

విజయవాడ, నవంబరు 2 : కృష్ణా జిల్లా పెంబర్తి అసిస్టెంటు సర్జన్ల సర్కిలు అసిసియేషన్ సర్వసభ్య సమావేశం నవంబరు 10 వ తేదీన విజయవాడ వెటర్నరి ఆసుపత్రిలో జరుపటానికి నిశ్చయించినట్లు అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ సి. రాఘవేంద్రరావు ప్రకటిస్తున్నారు.

ఈ సమావేశంలో రాష్ట్ర వెటర్నరి అసిస్టెంటు సర్జన్ల సర్కిలు అసోసియేషన్ సమావేశం డిసెంబరు నెలలో విజయవాడలో జరిపే విషయం చర్చించబడుతుందని, వెటర్నరి అసిస్టెంటు సర్జన్ల పోస్టులు గెజెటెడ్ పోస్టులుగా మార్చవలసిందిగా వ్యవసాయ మంత్రిని కోరటానికి ఒక రాయబారవర్గం వెళ్లటం విషయం ఈ సమావేశంలో చర్చించబడుతుందని అయన తెలియచేశారు.

నల్గొండకాంగ్రెసుసర్వసభ్య సమావేశం వాయిదా

నెందుర్తి, నవంబరు 2: నల్గొండజిల్లా కాంగ్రెసు కార్యాలయంలో నవంబర్ 7వ జరుగవలసి ఉన్న నల్గొండ కాంగ్రెసు సర్వసభ్య సమావేశం 10వ తేదీకి వాయిదా వేశారు. ఆ రోజు సాయంత్రం మూడు గంటలకు అధ్యక్ష, కార్యదర్శి ఎన్నికలు జరుపుతామని జిల్లా రిటర్నింగ్ అధికారి శ్రీ అప్పలనాయుడు తెలియజేస్తున్నారు.

వ్యవసాయ విస్తరణ ఉద్యోగులకు శిక్షణ

—కాకినాడలో ప్రారంభం

కాకినాడ, నవంబర్ 2: హెక్టారులుబడి నష్టే నివిధ రకాల ధాన్యాల ఉత్పత్తికి వ్యవసాయ క్షేత్రాలలో రీప్రకృషి చేసే నిమిత్తం వ్యవసాయ విస్తరణ ఉద్యోగుల మూడురోజుల శిక్షణా కార్యక్రమానికి తూర్పు గోదావరిజిల్లా కలెక్టరు శ్రీ పి. ఎస్. కృష్ణన్ కాకినాడలో ప్రారంభోత్సవం జరిపారు. ఈ దేశం ఉనికికి క్షేత్రపరిస్థితుల నెదుర్కొనవలసి యున్నదని, ఒకరిపై ఒకరు తప్పులెంచే బదులు కార్యసాధనకు అందరూ పూనుకొనవలయునని కలెక్టరు ఉద్బోధించారు.

వ్యవసాయ డిప్యూటీ డైరెక్టరు శ్రీ జి. రామారావు స్వాగతోపన్యాసంలో ఫర్తిలో నైట్రోజన్, సమర్థ్యం చూపించే నిమిత్తం యీ విస్తరణ కార్యక్రమములో ఉద్యోగులు చిత్తశుద్ధిగా పనిచేయవలసిందిగా, ఇప్పుడు ధాన్యం అనేది రాజకీయమైనదని, పంట కార్యక్రమం గురించి ప్రభుత్వోద్యోగులు రైతులకు బోధ చేయవలసి యున్నదని చెప్పారు.

జిల్లా కలెక్టరుగారిలా యిలా అన్నారు : మనదేశం రీప్రకృతిని ఎదుర్కొంటున్నది. భారతీయులు యితరులపై ఎల్లకాలం ఆధారపడుతూంటే యీ దేశానికి భవిష్యత్తు అంధకారమయి పోవటానికి అవకాశం ఏర్పడుతుంది. జనాభా సమస్య తీవ్రమయింది. దీన్ని హెచ్చుకుండా చేయాలి. సాంకేతిక విధులు అధికమోత్పత్తిపై కేంద్రీకరించాలి. సంతాన నిరోధక కార్యక్రమము కొంత సరకు సఫలమయిందనే చెప్పవచ్చు. వైద్య, ఆరోగ్య శాఖవారు యీ విషయంపై చేసే కృషి కొనియాడ తగినదని అన్నారు. వ్యవసాయ నిపుణులు జనాభా పెరుగుదల సమస్యను దృష్టిలో పుంజుకొని అధికంగా పంటలు పండించడంలో ప్రముఖ పాత్ర వహించాలి. కొంతకాలం హైబ్రిడ్ రకాలు లేక యిబ్బంది పడవలసి వచ్చింది. ఇప్పుడు బి. ఆర్. 8, ఎడిటి 27, వాసు మొదలైన ధాన్యపు రకాలు రావటంతో సాంఘిక ,ఆర్థిక విప్లవ రంగాలలో ఏకముమ్మడిగా పని చేయవలసిన కార్యక్రమం ఏర్పడింది అని అన్నారు.

జిల్లా వ్యవసాయాధికారి శ్రీ జి. ఎస్. షెరీఫ్ వందన సమర్పణ గావించారు.

గ్రామాలలో పాదయాత్ర

అవనిగడ్డ జిల్లాకు కాంగ్రెసు నిర్ణయం

అవనిగడ్డ, నవంబర్ 2: గాంధీ శతజయంతి ఉత్సవాల సందర్భంలో గ్రామ గ్రామాన పాదయాత్రద్వారా ప్రజల సమస్యలను తెలుసుకొనుటకు, గాంధీ సిద్ధాంతాలను ప్రచారం చేయుటకు నిర్ణయమునుబట్టి అవనిగడ్డజిల్లాకు కాంగ్రెస్ కార్యవర్గము శ్రీ సిద్ధినేని వెంకటసుబ్బారావు అధ్యక్షతను సమావేశమై తీర్మానించింది.

సమావేశములో జిల్లా పరిషత్తు ఉపాధ్యక్షులు శ్రీమండలి వెంకట కృష్ణారావు మాట్లాడుతూ, ప్రజల కష్టాలతో పరిచితులయి సుఖశాంతులు యివ్వటానికి గాంధి మార్గం తప్ప గత్యంతరం లేదని, గాంధి సిద్ధాంతములు గ్రామములలో బహుళప్రచారము చేయటానికి, నిర్మాణ కార్యక్రమాలు అమలు జరుపటానికి కాంగ్రెస్ కార్యకర్తలు గాంధి శతజయంతి సందర్భమున దీక్షగా పని చేయాలని కోరారు.

అవనిగడ్డ పంచాయితీ సమితి అధ్యక్షులు శ్రీ అన్నపరెడ్డి సత్యనారాయణ కాంగ్రెస్ కార్యకర్తలు సమైక్యంగా పనిచేసి విచ్ఛిన్నకర శక్తులను ఎదుర్కొనాలన్నారు.

ప్రజా సమస్యలను సత్వరంగా పరిష్కరించటానికి గాంధి శతజయంత్యుత్సవములు తీవ్ర కృషి జరుపవలసిందిగా శ్రీ సిద్ధినేని సుబ్బారావు ప్రభుత్వాన్ని కోరారు.

—:o:—

సంతమాగులూరు సమితిలో అభివృద్ధి

గాంధీజీ శతజయంతి సందర్భంగా నిర్మాణ కార్యక్రమం

సంతమాగులూరు, నవంబర్ 2: సంతమాగులూరు సమితి అధ్యక్షులైన శ్రీ చింతా వీరయ్య అధ్యక్షతన సమితి సర్వసభ్య సమావేశం ఇటీవల జరిగింది. శ్రీ చింతా వీరయ్య మహాత్మాగాంధీజీ భారతదేశ ప్రజలకు చేసిన సేవను వివరించారు.

శ్రీ కందిమళ్ల బుచ్చయ్య గాంధిమహాత్ముడు భారత ప్రజలకోసం తన సర్వస్వమును త్యాగము చేశాడని దాని ఫలితమే మన మీనాడు అనుభవిస్తున్నామని చెప్పారు.

1968 అక్టోబరునకు గాంధీజీకి 100వ సంవత్సరము పూర్తియగునని శత సంవత్సరం పూర్తియగులోపల ప్రతి గ్రామ సర్పంచ్ కనీసం ఒక అభివృద్ధి కార్యక్రమము అయినను ప్రజల సహకారంతో గాంధిజీపేర పూర్తి చేయవలసిందిగా గ్రామ సర్పంచీలను సర్వరావుపేట ఆర్. డి. వో. శ్రీ టి. జె.సాలమన్ కోరారు.

సంతమాగులూరు సమితి గ్రామ సర్పంచ్‌లు ఒక్కొక్కరు ఒక్కొక్క అభివృద్ధి కార్యక్రమములను—రోడ్లు, పాఠశాల భవనములు (గ్రంథాలయ భవనములు, ఆస్పత్రి భవనములు, చెర్వులు కట్టించుట మొదలగునవి) పంచాయితి, ప్రజల సహకారంతో వచ్చే అక్టోబరు 1969 నాటికి పూర్తి చేయుటకు నిర్ణయించుకొన్నారు.

—:o:—

'అభ్యుదయ ఫైనాన్సు ఎంటర్‌ప్రైజెస్'

విజయవాడ, నవంబరు 2: చిట్ ఫండు కంపెనీలు విజయవంతం కావాలంటే పటిష్ఠమైన ఆర్థిక పునాదులు. నీతి నిజాయితీ గల పరిపాలనా సామర్థ్యం ఎంతైనా అవసరం అని ఈ రోజు సాయంత్రం ఇక్కడ అభ్యుదయ ఫైనాన్సుఎంటర్‌ప్రైజెస్‌కు ప్రారంభోత్సవం చేస్తూ విజయవాడ పురపాలక సంఘ మాజీ చేర్మన్ శ్రీ జనాబ్ ఎస్. ఎం. ఎ. ఖుద్దూస్ ఉద్ఘాటించారు.

సభ్యులవద్దనుండి బకాయిలు వసూళ్లు కొంత ఆలస్యం అయినా చెల్లించవలసిన డబ్బు మాత్రం నెలనే చెల్లించకపోతే ప్రజలలో విశ్వాసం సన్నగిల్లుతుంది అని హెచ్చరించారు.

సంస్థ మేనేజింగ్ డైరక్టరు శ్రీ ఎం. ఎ. నల్తార్ ప్రసంగిస్తూ, ఇతర రాష్ట్రాల వారనేకులు వచ్చి మన రాష్ట్రంలో ఇటువంటి కంపెనీలు ప్రారంభించి జయప్రదంగా నిర్వహిస్తున్నారని అటువంటి సందర్భంలో ఆంధ్రులు, ముఖ్యంగా కృష్ణా, గుంటూరు జిల్లావారు తమకు తాముగా ఇటువంటి సంస్థను ఎందుకు నిర్వహించరాదు అనే భావంతో ఈ సంస్థ ప్రారంభించటం జరిగిందని ఇటువంటి సంస్థల ద్వారా మన కుల సామరస్యం కూడా సాధించవచ్చు అని స్పష్టం చేశారు.

శ్రీ సుంకర కనకరావు ప్రసంగించిన తరువాత శ్రీ అతీఫ్ వందన సమర్పణ చేశారు. అతిథులకు రేసిటి విందు జరిగింది.

వివాహం

రాజమండ్రి, నవంబర్ 2: ప్రీస్టెట్‌ఇండ్ కాంక్రీట్ కంపెనీ, హైదరాబాద్, శ్రీ సుబ్బా సుబ్రహ్మణ్యం, పేనల్లుడు చి. శంకరనారాయణకు శ్రీ వెన్నా రామచంద్రరావు కుమార్తె చి: సౌ: నారాయణమ్మకు జిల్లా తణుకు గ్రామములో కన్యాదాత గృహమందు వివాహం జరిగింది. ఈ వివాహానికి శాసన సభ్యులు, సమితి అధ్యక్షులు, పురపాలక సంఘపు అధ్యక్షులు, అధికారులు, అధికారులు విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు.

గ్రామీణ ప్రాంతాలకు బ్యాంకు సౌకర్యాల విస్తరణ

స్టేట్ బ్యాంకు చెయిర్మన్ సూచన

బొంబాయి, నవంబరు 2 — గ్రామీణ ప్రాంతాలకు బ్యాంకుల సౌకర్యాన్ని కొనిపోయే రంగం, జిల్లా స్థాయి ప్రాంతీయస్థాయి బ్యాంకుల నిర్వాహకులు రూపొందించాలని స్టేట్ బ్యాంకు చైర్మన్ శ్రీ పి. టి. దేశాయి సూచించారు.

"ఇటీవలి మధ్య గ్రామీణ ప్రాంతాలలో నడిచే 'నాలిగల నడిచే' బ్యాంకులు పుండాలని ఎంతో అలవాటు పడిన బ్యాంకు ఖాతాలలో కలసి పనిచేయాలని" స్టేట్ బ్యాంకు చెయిర్మన్ వివరించారు.

ఆయన ఇంకా ఇలా వివరించారు: జిల్లా బ్యాంకులు చిన్న నగరాలలోనే నిలుపబడి తమ కార్యకలాపాలలోనే నిమగ్నమయి పనిచేయాలి. పెద్దవి [illegible] నగర బ్యాంకులే సేవలు అందిస్తాయి. గ్రామీణ స్థాయి బ్యాంకులలో పండితోక్కర్లకేకు. ఆ ప్రాంతం అభివృద్ధి చెందగానే అవి పెద్ద బ్యాంకులలోపోటు ఎయిపోతాయి. గ్రామీణ ప్రాంతాలలో నని కెత్తున్న సంస్థలాగా సహకార బ్యాంకుల ప్రధాన స్థానాన్ని ఆక్రమిస్తాయి గాని గ్రామ స్థాయి దగ్గర పెరుతాలను పోటు పు చేయించటంలో యివి విఫలమవుతున్నాయి. ఇది యిలా వుండగా వాణిజ్యబ్యాంకులు పట్టణాలలోనే తమవ్యాపారాన్నికేంద్రీకరిస్తున్నాయి. అయితే ప్రభుత్వరంగంలోని బ్యాంకులు తమ దృష్టిని గ్రామాలపైకి మళ్లించకపోలేదు.

దేశంలో 570,000 గ్రామాలున్నాయి. వందులో 5 వేలకు మాత్రమే బ్యాంకు సౌకర్యాలున్నాయి. కనీసం 25 వేల బ్రాంచీలు ప్రారంభించాలి అన్న పెద్ద పథకమొకటి అవుతోంది. అప్పటికీ 20 గ్రామాలకు ఒక బ్యాంకు అవుతుంది."

ఆయన గ్రామీణ ప్రాంతాలలో వున్న బ్యాంకులలోని సిబ్బందికి కూడా నగరంలోని అన్నిసౌకర్యాలు జేరాలు యివ్వవలసి రావటం చేతనే అవి లాభదాయకం గాకుండాపోయాయని అంటూ, దేశంలో వాణిజ్య బ్యాంకులు సరిగా 440 చొప్పున వాటి సంఖ్యను విస్తరించకోడం ముదావహం అన్నారు. గ్రామీణ ప్రాంతాలకు బ్యాంకులు వచ్చితేనే ఆర్థిక వ్యవస్థలో మార్పురావడం నిరుద్యోగ సమస్య పరిష్కారం జరుగవు అన్నారు.

ఆంధ్ర యూనివర్శిటీ:

ఓరియంటల్ టైటిల్ పరీక్షా ఫలితాలు

వాల్తేరు, నవంబరు 2 : 1968 సెప్టెంబరులో జరిగిన ఓరియంటల్ పరీక్షా ఫలితాలు:—

విద్యాప్రవీణ ప్రిలిమినరీ

88 మరియు 117

విద్యాప్రవీణ ఫైనల్

ఫస్ట్‌క్లాస్ : లేరు

సెకండ్‌క్లాస్ : లేరు

థర్డ్‌క్లాస్ : 224 మరియు 410

భాషాప్రవీణ ప్రిలిమినరీ

పూర్వపరీక్షి ప్యాసైనవారు : 122 250—ఎ 51 52 378 414 18 22 507

మొదటి ఇండియన్ లాంగ్వేజ 8 12 90 120 26 30 31 93 225 27 28 54 55 56 58 61 62 63 64 65 66 68 71 77 380 81 424 99 501 02 03 08 12 13 15

సాంస్కృత్ : 19 20 67 94 135 37 43 46 52 53 204 08 10 11 26 78 79 80 82 83 84 86 87 88 90 91 93 94 98 99 300 01 02 03 04 05 06 07 85 86 87 88 89 90 91 411 16 17 19 20 21 30 32 35 37 38 40 41 42 43 44 45 46 47 506 18 19 20

121 275 నెంబర్ల ఫలితాలు తరువాత ప్రకటింపబడును

భాషాప్రవీణ ఫైనల్

ఫస్ట్‌క్లాస్ : లేదు

సెకండ్‌క్లాస్ : లేరు

థర్డ్‌క్లాస్ : 310 450 451 528 529

మొదటి ఇండియన్ లాంగ్వేజ : 23 24 27 29 31 157 58 59 60 64 212 15 33 34 35 40 41 312 14 16 18 20 25 26 27 29 31 32 33 95 455 525 27 30

సాంస్కృత్ : 33 34 35 37 167 68 71 72 73 74 245 338 39 41 98 400 01 52 61 62 64 68 69 70 74 539

24—ఎ నెంబరు ఫలితం తరువాత ప్రకటింపబడును.

319 నెంబరు ఫలితం నిలిపివేయబడినది,

భాషాప్రవీణకు ప్రవేశపరీక్ష : 40 42 46 47 48 50 52 73 76 77 85 102 04 05 10 11 13 16 75 81 82 247 344 47 48 50 52 55 59 65 67 69 70 73 402 03 06 07 09 88 89 93 545 46 48 51 52 54 555 57 59 62 64 65

ఎం.ఇడి. పరీక్షా ఫలితాలు

వాల్తేర్, నవంబర్ 2 : 1968 ఏప్రిల్‌లో ఆంధ్ర విశ్వవిద్యాలయంవారు నిర్వహించిన ఎం. ఇడి. డిగ్రీ పరీక్షలలో ఉత్తీర్ణులయిన అభ్యర్థుల నెంబర్లు ఈ దిగువ ప్రచురిస్తున్నాము.

పార్టు—i (వ్రాత) పరీక్ష 1068 69 71 73 75 77 78 79* 81* 82 85* 86 * డిస్టింక్షన్‌తో కృతార్థులు

పార్టు ii ఎస్సేటేషన్ 1068* 70 72* 73 74 75* 77 78 79* 80 81 82 * డిస్టింక్షన్‌తో కృతార్థులు

1069 1071 1076 నెంబర్లుగల అభ్యర్థుల ఫలితాలు తదుపరి ప్రకటిస్తారు.

ఎం. ఇ. పరీక్షాఫలితాలు

వాల్తేర్, నవంబరు 2: 1968 జూలైలో ఆంధ్ర విశ్వవిద్యాలయం వారు నిర్వహించిన సెకండ్ సెమిస్టర్ ఆఫ్ ఎం. ఇ. డిగ్రీ పరీక్షలో కృతార్థులయిన అభ్యర్థుల నెంబర్లు యీ దిగువ ప్రచురిస్తున్నాము

ఎలెక్ట్రికల్ ఇంజనీరింగ్ బ్రాంచ్

(ఎ) ఎంక్ట్రికల్ మెషిన్స్:

మొత్తం పరీక్షలో ఉత్తీర్ణులు: 21 23 24.

18 19 22 నెంబర్లు గల అభ్యర్థులు పవర్ సిస్టమ్ అనాలిసిస్, స్టేబిలిటి మెషిన్ అన్ని సబ్జక్టులలోను ఉత్తీర్ణులయినారు.

20 నెంబరు గల వ్యక్తి పవర్ సిస్టమ్ అనాలిసిస్, స్టేబిలిటి, సెలోమెకానిజమ్ మెషిన్ అన్నింటిలో ఉత్తీర్ణుడయినాడు,

(బి) పవర్ సిస్టమ్ ఇంజనీరింగ్.

మొత్తం పరీక్ష : 26 27.

అడ్వాన్సుడు మేథమేటిక్స్ ii 25 28 29 30.

ఎల్క్ట్రానిక్స్ ఇన్‌స్ట్రుమెంటేషన్ 25 28 29 30 32.

పవర్ సిస్టమ్ అనలిసిస్, స్టేబిలిటి 30 31 32.

సెలోమెకానిజమ్ : 25 28 29 32

థర్మల్ సెషనల్ వర్క్: 25 28 29.

సెమినార్ సెషనల్ వర్క్: 25 28 29.

—:o:—

తెనాలిలో టూరిస్టుహోం

తెనాలి, నవంబర్ 2: తెనాలి పురపాలక సంఘం ఆధ్వర్యంలో నిర్మించబడిన అందమైన టూరిస్టుహోమ్‌ను శాసన సభ్యులు శ్రీ యడ్లపాటి వెంకటరావు ప్రారంభోత్సవం చేశారు. శాసన మండలి సభ్యులు శ్రీ కె. రోశయ్య సభకు అధ్యక్షత వహించారు. పట్టణం పెరుగుతున్నకొలది యిట్టి భవనాల అవసరమని పురపాలక సంఘం ప్రసంగించారు. శ్రీ కాలాతి నాగభూషణం అతిథులకు స్వాగతం చెప్పారు. అల్పాహారవిందు జరిగింది.

పాండ్స్ పోటీ ఫలితాలు

బొంబాయి, నవంబరు 2 — లీవర్ బ్రదర్స్ ఇండియా లిమిటెడ్ 'పాండ్స్ బ్రదర్స్' పేరు పూచించేందుకు ఏర్పాటుచేసిన పోటీ ఫలితాలు ప్రకటించారు. ఈ పోటీకోసం సంబంధించి దేశమంతటా ఆమోదించిన ఉత్తరాలు, అట్టి పోటీలు నిర్వహించారు.

బొంబాయికి చెందిన శ్రీమతి పిలాబార్న్ 'పాండ్స్' అనే పేరు సూచించి 4 డార్స్టాండర్డు హోలు బ్రదర్సు సమదు బహుమతిగాను, అంబాలాకు చెందిన శ్రీమతి సుజ 'డాయిలీకిలి' అనే పేరు సూచించి లాంబ్రెట్టా స్కూటర్సు రెండవ బహుమతిగా గెల్చుకున్నారు. ఇంకా 150 మంది అమ్మాయిలు బహుమతులు సాంటియున్నారు. దేశం నలుమూలలనుంచి వేలాదిగ ఈ పోటీకి ఎంట్రీలు వచ్చాయి. ఫెమినా సంపాదకురాలు డాక్టర్ ఇ. బి. జాగిరియా, సెంట్ స్టీఫెన్స్ కళాశాల ప్రొఫెసర్, ఇ. మెండోంకా, ప్రఖ్యాత చిత్రకారుడు, జి. సాబావాల, మహారాష్ట్ర ప్రభుత్వంలో సాధారణ పరిపాలనా శాఖలో డిప్యూటీ సెక్రటరీ శ్రీమతి మాలతి లాంబే న్యాయ, చేస్బ్రో పాండ్స్‌నుంచి జె. పెరేరియా, హిందూస్థాన్

ఆహార సహాయానికి సమగ్ర అంతర్జాతీయ విధానం

సమితి ఉప సంఘానికి భారత్ సూచన: అధికోత్పత్తి సమస్యలపై వివరణ

ఐక్యరాజ్యసమితి, నవంబరు 2:

ప్రపంచ ఆహార సహాయ కార్యక్రమం విషయంలో సమగ్రమైన అంతర్జాతీయ విధానం రూపొందించాలని భారత్ మొన్న కోరింది.

ఐక్యరాజ్యసమితిలో భారత శాశ్వత ప్రతినిధి శ్రీ జి. పార్థసారథి సమితి ఆర్థిక, సాంఘిక మండలి సమావేశంలో మాట్లాడుతూ పై విధంగా విజ్ఞప్తి చేశారు.

వ్యవసాయాభివృద్ధికి ప్రస్తుత హామీలను అమలు జరపడానికి అంతర్జాతీయంగా వెంటనే చర్యలు తీసుకొనవచ్చో, "చరిత్రాత్మకమైన అవకాశాన్ని" కోల్పోగలమని ఆయన హెచ్చరించారు.

అంతకు ముందు ప్రపంచ ఆహార, వ్యవసాయ సంస్థ ప్రతినిధి శ్రీ డొనాల్ట్ వుడ్ వర్ట్ మాట్లాడుతూ, ప్రపంచ ఆహార సహాయ కార్యక్రమం కొన్ని సంవత్సరాలపాటు పెద్ద ఎత్తున కొనసాగవలసిన ఆవశ్యకత కలదని, అత్యవసర ప్రాతిపదికపై భారీ ఎత్తున ఆహార సహాయానికి నూతన విధానం అవలంబించాలని కోరారు.

భారత ప్రతినిధి శ్రీ పార్థసారథి తమ ప్రసంగంలో వ్యవసాయోత్పత్తి పెంపుదలకు భారత్ జరుపుతున్న కృషిని, 1970—71 నాటికి ఆహార రంగంలో స్వయం సమృద్ధి సాధనకు తమ ఆశాభావాన్ని వెల్లడించారు.

"అయితే వ్యవసాయోత్పత్తి అభివృద్ధి విషయంలో ఇటీవల కొన్ని కొత్త సమస్యలు ఏర్పడినవి. ముఖ్యంగా ఎరువులు, క్రిమిసంహారక ఔషధాలు, వ్యవసాయ పనిముట్లు వంటివి సంపాదించడం సమస్యగా తయారైనవి. వ్యవసాయోత్పత్తిని, రవాణా, ప్రాసెసింగ్ సౌకర్యాలను పెంపొందించడానికి తోడ్పడే పెట్టుబడులు కూడా మాకు శీఘ్రంగా అవసరం" అని ఆయన వివరించారు.

సమగ్రమైన అంతర్జాతీయ విధానం ఆవశ్యకతను గురించి ఆయన పేర్కొంటూ, సర్వ దేశాల దేశీయ ఆహార విధానాల పునర్వ్యవస్థీకరణ, జనాభా అదుపు, వాణిజ్య నియంత్రణ, వ్యవసాయోత్పత్తి పెంపుదలవంటివీ ఈ విధానంలో భాగం కావాలన్నారు.

ఎదన్న దేశాలు అందజేసే మొత్తం సహాయంలో ఆహార సహాయాన్ని కూడా చేర్చే ఉద్దేశాన్ని ఆయన విమర్శిస్తూ, దీని వల్ల వర్ధమాన దేశాల ఆర్థిక ప్రగతి దెబ్బ తినదలదన్నారు.

—:o:—

మద్యనిషేధానికి గోవా కాంగ్రెస్ ప్రాతికూల్యం

పనాజి, నవంబర్ 2: నవంబరు అయిదు, ఆరు తేదీలలో ఎ. ఐ. సి. సి. యిక్కడ సమావేశమైనప్పుడు గోవా కాంగ్రెస్‌మద్య నిషేధానికి ప్రాతికూల్యం వ్యక్తీకరించనున్నది.

ఈ కేంద్ర పాలిత ప్రాంతంలో మద్య నిషేధం విధింపుజరగదని 1963లో జరిగిన మొదటి సార్వత్రిక ఎన్నికలలో ప్రకటించిన ప్రణాళికలో గోవాకాంగ్రెస్ ప్రకటించివున్నది. తద్విరుద్ధమైన తీర్మానమేదీ జరుగలేదు కనుక ఆ వాగ్దానం యిప్పటికీ అమలులోనే వున్నదని గోవా కాంగ్రెస్‌కు చెందిన ప్రముఖ నాయకులొకరు యు. ఎస్. ఐ. విలేఖరితో చెప్పారు. (యు. ఎస్. ఐ.)

—:o:—

రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి సంస్థ డైరెక్టర్‌ల బోర్డు

హైదరాబాద్, నవంబరు 2 : ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక అభివృద్ధి సంస్థ డైరెక్టర్‌ల బోర్డుచ ప్రభుత్వం పునర్నిర్మాణం చేసింది. కొత్త డైరెక్టర్‌ల బోర్డు శ్రీ పి. బసిరెడ్డి అధ్యక్షులుగా ఏర్పాటయింది. మొన్నటినుంచి ఈ బోర్డు అధికారంలో ఉన్నట్టు లెక్క.

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక వాణిజ్య మండలి సమాఖ్య అధ్యక్షులు శ్రీ బనార్సీలాల్ గుప్తా, పార్లమెంటు సభ్యులు శ్రీ మద్ది సుదర్శనం బోర్డు సభ్యులుగా నామినేటు చేయబడ్డారు.

ఈ క్రిందివారు బోర్డులో ఇతర అధికార సభ్యులుగా నియమితులయినారు. శ్రీయుతులు ఎం.ఎ. అబ్బాసీ, ఎస్. రామేశన్, ఆలీజ్‌హుస్సేన్, రామ్ కె. వేపా, జి.ఎస్. సిద్దు, హుస్సేన్‌జహీర్.

ఖుర్దారోడ్డు-పలాసా మార్గం మూసివేత

ఆగ్నేయ రైల్వే ప్రకటన

కలకత్తా, నవంబరు 2 : తిరిగి తెలియజేసేవరకు ఖుర్దారోడ్డు—పలాసా సెక్షన్‌ను రైలు బండ్ల రాకపోకలకు బంద్ చేస్తున్నట్లు ఆగ్నేయ రైల్వే కార్యాలయం తెలియజేసింది.

ఒరిస్సా కోస్తాలో ఇటీవల వచ్చిన తుఫాను వల్ల దెబ్బతిన్న రైలుమార్గాన్ని పూర్తిగా పునరుద్ధరించేందుకు పట్టే వ్యవధి దృష్ట్యా ఈ చర్య తీసుకొనడం జరిగిందని రైల్వే కార్యాలయం జారీ చేసిన ఒక పత్రికా ప్రకటన తెల్పుతోంది.

ఇతర మార్గాల ద్వారా మళ్లించిన రైలు బండ్లలో ప్రయాణికులకు, సరుకులకు దూరాన్ని బట్టి ఛార్జీలు వసూలు చేయడం జరుగుతుందని కూడా ఆ ప్రకటనలో వివరించారు.

రాజస్థాన్ ప్రజల ధైర్య సాహసాలు

రాష్ట్రపతి ప్రశంస

జైపూర్, నవంబర్ 2 : రాజస్థాన్ ప్రజలు రాజపుత్ర సంప్రదాయం గలవారు కనుక అనేకానేక కష్టాలున్నా అధిగమించి నిలదొక్కుకుంటారని తాము విశ్వసిస్తున్నామని రాష్ట్రపతి డా. జాకీర్‌హుస్సేన్ అన్నారు.

రాజస్థాన్ గవర్నరుకు ఒక ఉత్తరం వ్రాస్తూ రాష్ట్రపతి "తాము అక్కడి కరువు కాటక పరిస్థితుల పట్ల తమ ఆందోళనను వ్యక్తం చేశారు. ఆందోళనేకాదు. వారి కష్టాలను ధైర్యంగా అధిగమించగలరని విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.



భారత ప్రధాన న్యాయమూర్తి శ్రీ హిదయతుల్లా అక్టోబరు 28 న హైదరాబాదులో సిటీ కోర్టు భవనాలకు ప్రారంభోత్సవం చేసిన అనంతరం ప్రసంగిస్తున్న దృశ్యం. వేదికపైన వున్నవారు రాష్ట్ర ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. జగన్మోహనరెడ్డి, సుబ్బనంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి.

జాన్సన్ నిర్ణయంపై సమితివర్గాల హర్షం

ఈ చర్య ఆలస్యంగా తీసుకున్నా శాంతికి దోహద పడగలదని ఆశాభావం

ఉత్తరవియత్నామ్‌పై అమెరికా దాడులు, వైమానిక, శతఘ్ని దళాల బాంబు దాడులు జాన్సన్ ఉత్తర్వుల ప్రకారం నిన్న సాయంత్రం 6-30 గంటల నుంచి పూర్తిగా విరమించబడినాయి. జాన్సన్ చర్యపట్ల అమెరికాలోను, న్యూయార్క్‌లోని ఐక్యరాజ్య సమితి దౌత్యవర్గాలవారు హర్షం ప్రకటించారు.

న్యూయార్క్, నవంబర్ 2.

తుది సంప్రతింపుల కోసం విధాన నిర్ణయ సంఘమైన జాతీయ భద్రతామండలి సమావేశం ఏర్పాటు కావడానికి ముందే జాన్సన్ ప్రసంగం రేడియో టెలివిజన్‌లో రికార్డు చేయబడింది.

జాన్సన్ చర్య ఆలస్యంగా తీసుకోబడిందని, వచ్చే జనవరిలో కొత్త అధ్యక్షుడువైట్ హౌస్‌లో ప్రవేశించే వరకు శాంతి సంభాషణలలో ఆశించదగ్గ పురోగతి వుండకపోవచ్చునని సమితిలో దవుత్య వర్గాలవారు వ్యాఖ్యానించారు.

అమెరికాలో మరి మూడు రోజులలో ఎన్నికలు జరుగనున్నందున జాన్సన్ చర్య ఎన్నికలపై ఎలాంటి ప్రభావం కలిగించగలదో అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్న అభ్యర్థులు గాని, వారిని బలపరుస్తున్న వారు గాని, లేదా రాజకీయ పండితులు గాని వూహించలేకున్నారని పి. టి. ఐ. విలేఖరి సి. రాఘవన్ వ్రాస్తున్నాడు.

జాన్సన్ నిర్ణయం హంఫ్రీ విజయానికి చాలినన్నిమోట్లు సంపాదించ లేకపోయినా మొత్తం మీద ఎన్నిక ఫలితం హంఫ్రీకి అనుకూలం కావడానికి ఈ చర్య తోడ్పడవచ్చునని భావిస్తున్నారు.

ముఖ్యంగా అమెరికా ఉత్తరాది రాష్ట్రాలలో హంఫ్రీకి అనుకూలంగా వున్నది. ఈ రాష్ట్రాలలో నిక్సన్‌కు చాలా తక్కువ మోట్లు రావచ్చు.

జాన్సన్ చర్య ఫలితంగా సెనెట్ పోటీలలో పాల్గొంటున్న డెమొక్రాట్లు, ఫుల్‌బ్రైట్, చర్చ్, మాక్‌గవర్న్‌లకు ఇప్పుడు అనుకూల వాతావరణం ఏర్పడింది.

ఏమైనా ఇవన్నీ వూహాగానాలు మాత్రమే. తుది ఫలితాలు నవంబరు అయిదవ తేదీన గాని తెలియవు.

జాన్సన్ తన ప్రకటనలో చెప్పక పోయినప్పటికీ ఉత్తరవియత్నామ్‌పై బాంబింగు విరమణకు దారి తీయడానికి ఉభయపక్షాలవారు సడలింపు వైఖరి తీసుకున్నారని వెల్లడైంది.

హానోయ్ తన వంతు చర్యగా దక్షిణ వియత్నామ్‌లో యుద్ధ తీవ్రతను తగ్గించింది. అమెరికా గడుక బాంబింగు విరమిస్తే, హానోయ్ ఆ అవకాశాన్ని సైనిక ప్రయోజనాలకు వినియోగించుకోదని ఉత్తర వియత్నామ్ మిత్రులు అమెరికాకు హామీ యిచ్చారు.

నిన్న బాంబింగు విరమణకు ముందు దక్షిణ వియత్నామ్‌లో వియత్కాంగ్‌లు రాకెట్ దాడి జరిపారు కాని ఈ దాడికి ప్రాధాన్యం లేదని పరిశీలకులు పేర్కొన్నారు.

జాన్సన్ చర్య వల్ల కలిగిన ముఖ్యమైన ఫలితం ఏమిటంటే జాతీయ విముక్తి సంఘటనతో పాటు సైగాన్ ప్రభుత్వ ప్రతినిధులు కూడా చర్చలకు హాజరు కావడానికి అమెరికా, హానోయ్‌లు అంగీకరించడం.

ఉత్తరవియత్నామ్ ప్రతిఘటన ధైర్యాన్ని వేడెక్కించడంలో 1965 లో బాంబు దాడులు ప్రకటించి ఇంతవరకు కొనసాగించారు. కాని ఈ చర్యవల్ల హానోయ్ సడలింపు మరింత పెరిగింది. తుదకు జాన్సన్ తన చర్యను ఉపసంహరించుకోక తప్పలేదు.

ఉత్తర వియత్నామ్ పై బాంబింగు ఎంత తీవ్రంగా వుంటే, దక్షిణ వియత్నామ్‌లో యుద్ధతీవ్రత అంత ఉధృతం గానే వుండేది. అమెరికా సైనిక స్థానాలు అనేకం ధ్వంసమైనవి. నిన్నటి సమరంలో పెద్ద ఆయుధాలు ఎంత కట్టుదిట్టాలు చేసినా ఉత్తరవియత్నామ్ నుంచి కమ్యూనిస్టు సేనల నిరంతర ప్రవాహం ఆగలేదు.

ఉత్తర వియత్నామ్ పై బాంబింగు జరపరాదని జాన్సన్ తీసుకున్న నిర్ణయం పరిణామాల దృష్ట్యా వియత్నామ్ ప్రజలు మరొక్కసారి అధికంగా నష్టపోవలసివస్తుంది. సైగాన్ లోని ప్రజలలోనే దీనిపట్ల తీసుకున్నారనిగా. జాన్సన్‌ను దాదాపు అప్రతిష్ఠ పాలై మరొక సారి అధ్యక్షపదవికి పోటీ చేసే అవకాశాన్ని కోల్పోవడం జరిగింది.

చివరిదశలో బాంబింగు విరమణకు జాన్సన్ నిర్ణయించినప్పటికీ యుద్ధం పూర్తిగా అంతం కాలేదు కాబట్టి జాన్సన్ ఆశించినట్లు చరిత్రలో పేర్కొనదగిన స్థానాన్ని ఆయన కోల్పోయారని కూడా పరిశీలకులు అన్నారు.

ఈ నెల ఆరవతేదీనుంచి శాంతి సంభాషణలు విస్తృత స్థాయిలో ప్రారంభం కానున్నవి. అయినా కొత్త అధ్యక్షుడు ఎన్నికయ్యే వరకు పారిస్ చర్చలలో పురోగతి వుండదని పరిశీలకులు భావిస్తున్నారు.

జాన్సన్ ఉత్తర్వు అమలులోకి వచ్చే వరకు అమెరికా విమానాలు ఉత్తర వియత్నామ్‌పై దాడులు జరిపాయి.

లండన్‌లో స్టెర్లింగ్ విలువ పెరుగుదల

లండన్, నవంబరు 2: ఉత్తర వియత్నామ్‌పై బాంబు దాడులు విరమిస్తూ జాన్సన్ తీసుకున్న నిర్ణయం ఫలితంగా లండన్‌లో నిన్న స్టెర్లింగ్ విలువ పెరిగింది. దీనికి బదులు బంగారం, వెండి ధరలు కొద్దిగా తగ్గాయి.

బంగారం ధర 40 సెంట్లు, వెండి ధర పది సెంట్లు తగ్గింది.

"పదవులలోగల శాస్త్రజ్ఞుల ఈర్ష్య"

మన శాస్త్రజ్ఞులు విదేశాలపాలుకావటానికి కారణమని డా॥ జాహీర్‌హుస్సైన్ విమర్శ

న్యూఢిల్లీ నవంబర్ 2:

విదేశాలలో నున్న అత్యుత్తమ లనదగ్గ మన శాస్త్రకారులు దేశంలోకి తిరిగి రాకుండా పోవడానికి కారణం దేశంలో పదవులలో నున్న ఓ డజనుమంది సీనియర్ సైంటిస్టుల ఈర్ష్య దురహంకార ధోరణియే కారణమని భారత శాస్త్ర పారిశ్రామిక పరిశోధనా మండలి మాజీ డైరెక్టర్ జెనరల్ డా॥ హుస్సయిన్ జాహీర్ నేడిక్కడ అన్నారు.

దేశంలో యువ శాస్త్రకారుల విషయంలోకూడా ఈ అధికార సైంటిస్టుల అతిశయ ధోరణి నిస్పృహ నిరాశలకు దారి తీస్తుంది అనికూడా డా. జాహీర్‌హుస్సయిన్ అన్నారు. ఇదే కారణంగా నోబుల్ బహుమాన గ్రహీత అయిన డా. ఖొరానా హరగోబిందర్‌కు దేశంలో ఉద్యోగమేలభించకుండా పోయిందని యు.ఎస్.ఐ. విలేఖరికి ఇచ్చిన ఇంటర్‌వ్యూలో ఈ మాజీ శాస్త్ర పరిశోధనా మండలి అధ్యక్షులు అన్నారు.

డా. ఖొరానా లోగడ ఉద్యోగం కోసం 1955—56 లో ఢిల్లీ విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ టి.ఆర్. శేషాద్రిని, భారతీయ వ్యవసాయ పరిశోధనామండలికి చెందిన డా. బి.పి. పాల్‌ను, సి.ఎస్.ఐ.ఆర్. డైరెక్టర్‌గా ఉన్న ఎం.ఎస్. థాకర్‌ను కలుసుకొన్నారని ఆయన పేర్కొన్నారు.

డా. ఖొరానాకు ఈ సైంటిస్టులు "మనకు చాలామంది ఆర్గానిక్ కెమిస్ట్రీ వేత్తలున్నారు" అని చెప్పారు. హైదరాబాదులోగల ప్రాంతీయ జీవరసాయనిక శాస్త్ర కార్యాలయాన్ని మూసివేయాలని కూడా వీరిలో కార్యవర్గ మండలిలోని కొందరు శాస్త్రజ్ఞులు కోరుతున్నారని శ్రీ జాహీర్‌హుస్సయిన్ అన్నారు. ఈ సంస్థకు డా. భార్గవ నాయకుడని, దేశంలో నిస్పృహకు లోనైన యువ శాస్త్రకారులలో ఈయన ఒకరని ఆయన అన్నారు.

విదేశీ మారకద్రవ్యం లేదని, నిధులు లేవని అనడం అర్థం లేని మాట అని డా. ఖొరానాలాంటి శాస్త్రజ్ఞుని తిరిగి తెచ్చుకోడానికి ఒక లాబొరేటరీని పెట్టాలంటే 3 లేదా 4లక్షలకన్నా ఎక్కువ విదేశీ మారకద్రవ్యం అక్కరలేదని డా. జాహీర్‌హుస్సయిన్ అన్నారు. 18 కోట్ల రూపాయల వార్షిక బడ్జెట్‌గల సి.ఎస్.ఐ.ఆర్.కు ఇదేం పెద్ద విషయం కాదు. అమెరికాలో డా. ఖొరానాకు సాలీనా 1500000 రూ. లు మాత్రమే గ్రాంటుగా లభ్యమవుతున్నాయనికూడా శ్రీ జాహీర్‌హుస్సయిన్ వివరించారు. కనీసం అరడజనుమంది దాకా అత్యుత్తమ సైంటిస్టులను మనం తగు ఏర్పాట్లు చేసుకుంటే తెచ్చుకోవచ్చునని ఆయన చెప్పారు. వీరిలో ముఖ్యులు, డా. హరిశ్చంద్రా, డా. నంఫీన్, డా. సుదర్శన్, డా. చంద్రశేఖర్‌లు అమెరికాలో ఉన్నారు.

శాస్త్రీయ పరిశోధనా మండలి డైరెక్టర్ జనరల్ ప్రభుత్వంమీద ఆధారపడకుండానే, పరిశోధనా మండలుల ఏర్పాటు చేయవచ్చునని ప్రభుత్వం ఈ విషయంలో ఏమీ చేయనక్కరలేదని అన్నారు. తన హయాంలో తాను విదేశాలనుంచి 4 వేలమంది శాస్త్రకారులను మనవారిని మన దేశానికి రప్పించానికూడా ఈ సందర్భాలలో డా. జాహీర్‌హుస్సయిన్ చెప్పారు.

ప్రస్తుతం ఉన్న డైరెక్టర్ జెనరల్ మన శాస్త్రజ్ఞులకు ఉద్యోగాలు చూపించ లేము అనడం విడ్డూరమైన మాట అని ఆయన అన్నారు.

అంతేకాదు విదేశాలలో ఉంటూ ఉన్న మన సైంటిస్టులు ముఖ్యంగా కోరేది గౌరవం, వారు దేశానికి ప్రత్యేక 'సంపద' అనే భావన మనలో ఉండాలని వారు ఆకాంక్షిస్తారు.

గుంటూరులో పట్టపగలు దొంగతనాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, నవంబర్ 2 : ఇక్కడ పట్టణం బజార్‌లో అక్టోబర్ 29వ తేదీన చెరుకూరునుంచి వ్యాపారం నిమిత్తం వచ్చిన ఒక వర్తకుని వద్ద విచిత్ర రీతిలో దొంగలు సుమారు 18 వందల రూపాయలు అపహరించారు. ఆ వర్తకునిపై ఉమ్మి పడింది. శుభ్రం చేసుకొనేందుకు వర్తకుడు కుళాయి వద్దకు వెళ్లాడు. ఆ సమయంలో 12 ఏండ్ల బాలిక అతనివద్దగల నగదు సంచి దొంగలముఠాకు అందజేసింది. కొంతమంది వ్యక్తులు ఆ బాలికను పట్టుకొని పోలీసులకు అప్పగించారు. ఆ బాలిక ఇచ్చిన సమాచారం ఆధారంగా పోలీసులు 4 గురు వ్యక్తులను అరెస్టుచేశారు. సొమ్ము మాత్రం స్వాధీనం కాలేదు దొంగల ముఠా స్టూవర్ట్‌పురముకు చెందినవారని తెలుస్తున్నది.

వారం రోజులుగా పట్టణంలో దొంగల ముఠా చర్యలు ఎక్కువైనాయి. ఈ వారంలోనే పట్టాభిపురంలోనే రెండు దొంగతనాలు జరిగాయి. రెండు ఇళ్లలో 2 వేల రూపాయల నగదు, 6 వేల రూపాయల విలువగల ఆభరణాలు అపహరించబడినవి. దొంగతనాలు పెచ్చు పెరగడంతో ప్రజలు భయాందోళనలు చెందుతున్నారు. పట్టణంలో రౌడీ చర్యల మూలంగా శాంతిభద్రతల పరిస్థితి దిగజారిపోయింది.

శీఘ్రంగా అన్ని రకాల బాధల ఉపశమనం

జలుబు: ముక్కులోపల, బయట, చుట్టూ, అమృతాంజనం రాసి దాని ఆవిరి పీల్చాలి.

గుండెజలుబు: రొమ్ము మీద, గొంతుకమీద, నిషుమిత్ర అమృతాంజనాన్ని మర్దనా చెయ్యాలి.

75 ఏళ్ల పైగా ప్రఖ్యాతి చెందిన అమృతాంజనము

AMR-3/Tel

భారత్ నుంచి దిగుమతుల అభివృద్ధిపట్ల జపాన్ ఆసక్తి

త్వరలో నిపుణుల బృందాన్ని పంపాలని టోక్యో నిర్ణయం: రాయబారి వెనర్జీ ప్రకటన

టోక్యో, నవంబరు 2 :

భారతదేశం నుంచి దిగుమతుల విస్తరణకు గల అవకాశాలను పరిశీలించేందుకు వచ్చే సంవత్సరం జనవరి మాసంలో నిపుణుల బృందాన్ని ఒకటి భారతదేశం పంపాలని జపాన్ ప్రభుత్వం నిశ్చయించుకున్నదని జపాన్‌లోని భారత రాయబారి శ్రీ ఎస్. కె. బెనర్జీ మొన్న ఇక్కడ చెప్పారు.

కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి శ్రీ కె. సి. పంత్, జపాన్ వాణిజ్య, పరిశ్రమల మంత్రి శ్రీ ఎట్సు సబురోషినాను అక్టోబరు 30 న తేదీన కలుసుకున్నప్పుడు ఈ నిర్ణయం తెలియచేయబడిందని రాయబారి తెల్పారు.

భారత దేశం నుంచి ముడి పదార్థాలేకాక కొంటరకు రకమైన ఎగుమతులను కూడా దిగుమతి చేసుకునే అవకాశాలను నిపుణుల బృందం పరిశీలించాలని శ్రీ పంత్, శ్రీ షినాను కోరగా ఆయన అందుకు అంగీకరించారని శ్రీ బెనర్జీ చెప్పారు.

శ్రీ పంత్ నిన్న మధ్యాహ్నం ఇక్కడి నుంచి స్వదేశానికి బయలుదేరి వెళ్లారు. సియోల్‌లో జరిగిన కొలంబో ప్రణాళిక మంత్రుల స్థాయి సమావేశంలో భారతీయ ప్రతినిధి వర్గానికి అధ్యక్ష వహించారు.

శ్రీ పంత్ అక్కడ నాలుగు రోజులు ఆగి జపాన్ ప్రభుత్వ నాయకులతో, పరిశ్రమల, వ్యాపార సంస్థల ప్రతినిధులతో చర్చలు జరిపారు.

భారతదేశం ఎదుర్కొంటున్న ఆర్థిక చిక్కులను జపాన్ ప్రభుత్వ నాయకులకు వివరించానని, ఆదుకోవలసిన ప్రాజెక్టులను జపాన్ సహాయాన్ని తిరిగి అభించవలసినదిగా కోరానని శ్రీ పంత్ ఇక్కడ నుంచి బయలుదేరి వెళ్లే ముందు పత్రికా విలేఖరులకు తెల్పారు.

భారతదేశం నుంచి జపాన్ ఇనుప కంగా దిగుమతులు చేసుకోవడం అనేది కూడా అయిన నొక్కి చెప్పారు.

విద్రోహుల దాడి

సంఫీర్, నవంబర్ 2: సుమారు 70 మంది సాయుధ కుర్రవారు, సుమారు 70 మంది సాయుధ కుర్రవారు, మిలో విద్రోహులు అక్టోబరు27న తేదీన జరిపిన సబ్ డివిజన్‌కు చెందిన హోకోమ్ పోలీసుస్టేషన్ పరిధిలోగల ప్రాంతీయ జీవరసాయనిక శాస్త్ర కార్యాలయాన్ని మూసివేయాలని కూడా వీరిలో కార్యవర్గ మండలిలోని కొందరు శాస్త్రజ్ఞులు కోరుతున్నారని శ్రీ జాహీర్‌హుస్సయిన్ అన్నారు. ఈ సంస్థకు డా. భార్గవ నాయకుడని, దేశంలో నిస్పృహకు లోనైన యువ శాస్త్రకారులలో ఈయన ఒకరని ఆయన అన్నారు.

విదేశీ మారకద్రవ్యం లేదని, నిధులు లేవని అనడం అర్థం లేని మాట అని డా. ఖొరానాలాంటి శాస్త్రజ్ఞుని తిరిగి తెచ్చుకోడానికి ఒక లాబొరేటరీని పెట్టాలంటే 3 లేదా 4లక్షలకన్నా ఎక్కువ విదేశీ మారకద్రవ్యం అక్కరలేదని డా. జాహీర్‌హుస్సయిన్ అన్నారు. 18 కోట్ల రూపాయల వార్షిక బడ్జెట్‌గల సి.ఎస్.ఐ.ఆర్.కు ఇదేం పెద్ద విషయం కాదు. అమెరికాలో డా. ఖొరానాకు సాలీనా 1500000 రూ. లు మాత్రమే గ్రాంటుగా లభ్యమవుతున్నాయనికూడా శ్రీ జాహీర్‌హుస్సయిన్ వివరించారు. కనీసం అరడజనుమంది దాకా అత్యుత్తమ సైంటిస్టులను మనం తగు ఏర్పాట్లు చేసుకుంటే తెచ్చుకోవచ్చునని ఆయన చెప్పారు. వీరిలో ముఖ్యులు, డా. హరిశ్చంద్రా, డా. నంఫీన్, డా. సుదర్శన్, డా. చంద్రశేఖర్‌లు అమెరికాలో ఉన్నారు.

శాస్త్రీయ పరిశోధనా మండలి డైరెక్టర్ జనరల్ ప్రభుత్వంమీద ఆధారపడకుండానే, పరిశోధనా మండలుల ఏర్పాటు చేయవచ్చునని ప్రభుత్వం ఈ విషయంలో ఏమీ చేయనక్కరలేదని అన్నారు. తన హయాంలో తాను విదేశాలనుంచి 4 వేలమంది శాస్త్రకారులను మనవారిని మన దేశానికి రప్పించానికూడా ఈ సందర్భాలలో డా.

కాల్గేట్‌తో రోజంతా చెడ్డ శ్వాసను నిరోధించండి దంతక్షయాన్ని నివారించండి!



ఎందుకేమంటే: కాల్గేట్ టెంటర్ క్రీమ్‌తో ఒక్కసారి తోమినంతనే 85% వరకు నోటి దుర్వాసన పరియు దంతక్షయ కారకులైన సూక్ష్మ క్రిములు తొలగిపోవును.

కాల్గేట్ 10 మంచిలో 7 గురు చెడ్డ శ్వాసను పెంచే బాక్టీరియలను మరియు కాల్గేట్ పద్ధతిలో లోతైనంతరం పళ్ళ లోపలి కావిటీలు దంతక్షయమును బాగా ఆపగల్గుతుందని శాస్త్రవేత్తలు నిరూపించారు!

కాల్గేట్‌లో మాత్రమే ఈ ఔషధ ఉన్నది.

ఎంతో తక్కువ పిప్పరమెంటు దురుసుదా—కాల్గేట్‌తో సౌకర్యంగా పళ్ళ తోమడం పిల్లలకు చాలా ఇష్టం.

ముద్రలకు, బాలా శ్వాసకు, దవడ దంతాల కోసం...ప్రపంచంలోని ప్రతి ఒక్క ఇతర టూత్‌పేస్టుకన్నా కాల్గేట్‌కే ఎక్కువ మంది వాడుతున్నారు.

మీకు పొడవు కావాలంటే, ఈ ప్రయోజనాలున్నవి కాల్గేట్ టూత్‌పౌడర్‌ను పళ్ళకు పొయండి... ఒక దమ్ము నలుగు రోజులకు వస్తుంది!

DC.G.371.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd. by S. Radhakrishna at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: V. Sambhu Prasad. Phone: Vijayawada 6667, 5226.

[illegible] నుంచి [illegible]

[illegible] (గత పేజీ తరువాయి)

[illegible] పర్యటించారు.

అర్థికంగా ఈ పద్ధతి ఇప్పుడున్న మాంసోత్పత్తి ఉత్పత్తి పద్ధతులన్నింటికంటే ఉత్తమమైంది. దీనిని గ్రామాలకు స్థాపించి ఉత్పత్తి చేయవచ్చును. ఇక ఇది గ్రామీణ ప్రాంతాలలో జనాభా అధిక సమస్యను గూడా పరిష్కరిస్తుంది.

థోర్న్‌స్టెడ్ సమూనా యంత్రం పెట్టుబడి 8,000 స్టెర్లింగులు. అయితే చిన్నవి, తక్కువ వ్యయం అయిన యంత్రాలను కూడా నిర్మించుకోవచ్చు.

గ్రామాలలో ఆహారాన్ని పుష్టీకరం చేయడం చాల జరూరైన విషయం కాని, ఈ గ్రామాల వారు ఇంత ధర పెట్టి ఈ యంత్రాన్ని కొనలేరు. కాని, ఈ యంత్రాన్ని తయారు చేసిన బయో— కెమిస్ట్ శ్రీ నార్మన్ డబ్ల్యు. పైడి చెప్పడమేమిటంటే వర్తమాన దేశాల ప్రభుత్వాలు కొన్ని యంత్రాలను ప్రయోగాత్మకంగా పెట్టుబడి పెట్టడంలో కొంత శ్రద్ధ వహిస్తే తర్వాత అవి ప్రయోజన కరమయినవని రూఢి అవుతుందని.

భారత్, ఉగాండా, న్యూగినీ అప్పుడే ఇలాటి కొన్ని యంత్రాలను దిగుమతి చేసుకున్నాయి. తక్కిన ప్రాంతాలనుంచి కూడా దీనికి ఆర్డర్లు వస్తాయని భావిస్తున్నారు.

అవు వాడకం అవసరం లేకుండా అంత కన్న పొదుపుగా గడ్డిని మానవాహారంగా మార్చే ప్రయోగాలు 25 సంవత్సరాల క్రితమే ప్రారంభమయ్యాయి. దీనికి బ్రిటన్ వ్యవసాయ పరిశోధన మండలి అండదండలున్నాయి. ఈ పథకానికి రాక్‌ఫెల్లర్ సంస్థ, ఫుల్‌బ్రైట్ సంస్థ సహకరించాయి.

అయినా ఈ భావం సర్వమామదేశాలకు ప్రోత్సాహం కలిగించలేదు. అందువల్ల ఈ వైజ్ఞానికుడు ఇప్పుడు వంటవాడిలోపే తలమీద పెట్టుకొని, మాంసకృత్తులని తీయడానికి తగిన పరిశోధనా ప్రక్రియలను కనుగొనడానికి పూనుకున్నాడు.

ఈ ప్రయోగ కేంద్రం పరిసరాలు వున్న ఇర్లాండ్రు రాయబరు సహారు పడ్డారు. వారు జూపిటర్, ఉక్కు, అవి ఆకులనుంచి తీసిన మాంసకృత్తులు కూరలు వండారు. గోధుమ ఆకులనుంచి తీసిన మాంసకృత్తులలో మరి కొన్ని మూరగాయలు వండారు. బార్లీ ఆకు మాంసకృత్తులతో సన్నటి పులుగులు వండారు.

ఇంతవరకు విజయం కొంతమేరకు లభించింది. ఈ ఆహారం బాగుంది. దీనిని బ్రిటిష్ సంస్థలకు పేశారు. అది అంత శ్రద్ధ చూపలేదు.

కాని, తమ విజయం పొందేశామనే వున్నారని విజ్ఞాన శాస్త్రజ్ఞులకి తెలుసు. ఎందుకంటే ఇటీవల కరువు కాటకాలకు గురి అయిన తూర్పు, మధ్య దక్షిణ ఆఫ్రికా వంటి దేశాలు ఈతని యంత్రం నమూనా పనులు విభిన్న పైభాగాలను అవలంబించాయి. ప్రస్తుతం మాంసకృత్తులు లేక సతమతమవుతున్న ప్రత్యేక పాలుపుతున్న ఈ దేశాలు మాంసకృత్తులకోసం ఇవి పట్టుకు ఈ యంత్రం సరైన జవాబు కావచ్చు.

రంజీ ట్రాఫీ క్రికెట్

85 పరుగులకు ఆంధ్ర ఆలౌట్

హైదరాబాద్‌చే 3కి 130 పరుగులు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) గుంటూరు, నవంబరు 2:

ఇక్కడి ఆంధ్ర - హైదరాబాద్ జట్లమధ్య నేడు ప్రారంభమైన దక్షిణ మండలం రంజీ ట్రాఫీ క్రికెట్ పోటీలో నేడు లంచ్ తర్వాత 25 నిముషాలకి 5 పరుగులు చేసి ఆంధ్రజట్టులో అంతా ఔటయ్యారు.

లంచ్‌వేళకు 6 వికెట్ల నష్టానికి 82 పరుగులు చేసిన ఆంధ్రజట్టు ఆ తర్వాతకి 5 పరుగులు మాత్రం సాధించి నాలుగు వికెట్లు కోల్పోయింది.

హైదరాబాద్ జట్టులోని బపులర్ గోవిందరాజు 21 పరుగులకు 8వికెట్లు పడగొట్టాడు.

అనంతరం హైదరాబాద్ జట్టుబ్యాటింగ్ ప్రారంభించింది. టెస్ట్ క్రికెటర్లు జైసింహా, ఆలీఖలీ, అబ్బాస్

ఆంధ్రపత్రిక సారస్వతానుబంధం

ఆంధ్రపత్రిక - ఆదివారం నవంబరు 3, 1968



భగత్‌సింగ్ ఉరిశిక్ష రద్దుకు గాంధీజీ చేసిన ప్రయత్నం

అది సైమన్ కమిషన్ భారతదేశంలో పర్యటిస్తున్న రోజులు. దేశమంతటా "సైమన్ కమిషన్ వెళ్లిపో" అనే నినాదాలు దిగంతాలను ప్రతిధ్వనించాయి. పంజాబ్‌లోను సైమన్ కమిషన్‌కు ప్రతికూలంగా ప్రదర్శనలు జరిగాయి. 'పంజాబ్ కేసరి' లాలా లాజపత్‌రాయ్ శాంతిప్రదర్శనలకు నాయకత్వం వహించడానికి లాహోర్ రైలు స్టేషనుకు వెళ్లారు. పంజాబ్ కేసరి రాగానే జనం ఆనందంతో నినాదాలు చేసింది. ఆయన మంచి ఉత్సాహంతో ఉన్నాడు.

లాహోర్ జిల్లా పోలీస్ సూపరింటెండెంటీ సాండర్స్ లాలా లాజపతిరాయ్‌ని తక్కిన నాయకులను ఎలా బాదిందీ, పోలీసులతో ఎలా బాదించిందీ జగద్విదితం.

ఈ వార్త లాహోర్ నగరంలో నిప్పులాగా వ్యాపించింది. ఆ సాయంకాలమే మునిసిపల్ తోటలో ప్రజ్వోండమైన జహీరంగ సభ జరిగింది. దానిలో లాలా లాజపత్‌రాయ్ చేసిన ప్రకటన చరిత్రాత్మకమైంది. నాపైన పడిన (ప్రతి లాఠీదెబ్బ బ్రిటిష్ సామ్రాజ్య శవపేటికకు కొట్టే మేకు వంటిది" అని ఆయన ఉద్ఘోషించారు.

1929 ఏప్రిల్ 8

పంజాబ్‌కేసరిపై పోలీసులుచేసిన దుర్జన్యానికి భగత్‌సింగ్, అతని సహచరులు ఆవేశంతో ఊగిసలాడిపోయారు. వారు ఆ ఆవేశంతో పోలీసు సూపరింటెండెంటు సాండర్స్‌ను హత్య చేయడం మారువేషాలతో డయాసంద్ ఆంగ్లోవేదిక్ (డి. ఎ. వి.) కాలేజీగుండా తప్పించుకొని పోయి, కొన్ని నెలవరకు పోలీసుల కంటబడకుండా వుండడం సుప్రసిద్ధ గాథ. ఆరోజులలో భగత్‌సింగ్ తనఖాను తిసివేసి ముందితమస్తకుడై శిఖపాగకు మారుపాటు పెట్టుకునేవాడు. అతడు ఢిల్లీ నుంచి వెలువడే 'అర్జున్' అనే దినపత్రికలో సహాయ సంపాదకుడుగా పనికి కుదిరాడు. దాని ప్రధాన సంపాదకుడు పండిట్ ఇందర్ విద్యా వాచస్పతి. సాండర్స్ హత్యానేరంలో అతడు పోలీసులకు కావలసిన వాడు గనుక ఢిల్లీలో అతని వునికిని చాల రహస్యంగా దాచారు. భగత్‌సింగ్, నేను తరచు మధ్యాహ్నం ఒక సిఖ్ హోటల్లో రెండణాల భోజనం చేసేవారం.

1929 ఏప్రిల్ 8వ తేదీన భగత్‌సింగ్ బట్కేశ్వర్‌దత్ కేంద్ర శాసనసభలో బాంబులతోను పిస్తోళ్లతోను చరిత్రాత్మకమైన ప్రదర్శనం జరిపారు. నేను వారికోసం వారి మిత్రులకోసం 26 విజిటర్ల టికెట్లు సంపాదించాను. అంతకు సంవత్సరం ముందు నేను కేంద్ర శాసనసభలో పైనవున్న నా సీటునుంచి కిందవున్న ఆర్థిక మంత్రి బాసిల్‌బ్లాకెట్ తలమీద నాకాయితాల పెట్టి — ఆటాచ్‌కేసు — పడవేశాను. అందువల్ల నా ప్రెస్ పైనును లాక్కున్నారు. కనుక నేను ప్రేక్షకులగ్యాలరీ నుంచి శాసనసభ వార్తలు పంపేవాడిని.

శాసన సభ ప్రారంభం కాకముందే భగత్‌సింగ్ వచ్చి నాపక్కన కూర్చున్నాడు. తర్వాత బి. కె. దత్తు వచ్చి అతనికి ఎడమ పక్కన కూర్చున్నాడు. న్యూఢిల్లీని నిర్మించిన ముగ్గురు కంట్రాక్టర్లులో ఒకరు, అప్పటి ఢిల్లీ మునిసిపల్ కమిటీ అధ్యక్షుడు గౌరవ మేజిస్ట్రేటు అయిన సర్దార్ శోభాసింగ్ నా కుడివైపున కూర్చున్నారు. భగత్‌సింగ్ ప్రెసిడెంట్ గ్యాలరీలోవున్న సర్ జాన్ సైమన్‌పై తన పిస్తోలు గురిపెట్టాడు. సైమన్ పక్కనే కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు మవులానా మహమ్మదాలీ కూర్చున్నారు. భగత్ సింగ్ పిస్తోలు గురిపెట్టి మవులానా మహమ్మదాలీ, తీవ్రమైన హిందూ ముస్లిం పోట్లాటలు ప్రారంభమవుతాయని లాలా భయపడ్డాను. అదృష్టవశాత్తు పిస్తోలు గుర్రం బిగుసుకుపోయింది. కాని, బి. కె. దత్తుమాత్రం తన జేబులో పెట్టుకొని వచ్చిన రెండు నాటు బాంబులను పూర్తిగా వినియోగించాడు. బాంబులు ప్రేలి పెద్దగా ధ్వని బయలు దేరింది. గుమ్మటంనుంచి ఒక ఇటుక పడింది. హాలంతా పొగతో నిండిపోయింది. ఇంతకు ముందే మరే దుష్పరిణామమూ లేదు. నేను ఖాళీతోటాలను నా అటాచీ పెట్టెలో పడవేసుకొన్నాను. సర్దార్ శోభాసింగ్ నాతో తను గౌరవ మేజిస్ట్రేటు గనుక సాక్షిగా వెళ్లవలసివుంటుంది గనుక ఖాళీ తోటాలను తనకు ఇవ్వాలి నాతో అన్నారు. నేను అలాగే అతనికి వాటిని అప్పగించాను.

"ఇంకిలాబ్ జిందాబాద్"!

పూర్తి పోలీసు బలగం, ప్రతి కేంద్ర శాసన సభ్యుడు, వందిల కొలది ప్రేక్షకులు భయంతో వందర వందరగా పరుగెత్తారు. చాలమంది చెప్పులు గూడా వదిలి పారిపోయారు. పోలీసులు ఎంతగా గాభరా పడ్డారంటే వెంటనే—భగత్ సింగ్‌ను, దత్తును అప్పుడే అరెస్టు చేయలేక తర్వాత తర్వాత గంటకు పూర్తి బలగంతోవచ్చి అరెస్టు చేశారు. భగత్‌సింగ్, దత్ తప్పించుకొని పోదలచివుంటే ఆ గందరగోళంలో ముఖ్యంగా వారిని గుర్తు పట్టేవారు ఎవరూ లేరు గనుక సులభంగా తప్పించుకొనిపోయేవారే. కాని, వారి ఉద్దేశం—పట్టుబడి విచారణ జరిగితే, విచారణలో న్యాయస్థానంలో తమ విప్లవ సందేశాన్ని ప్రచారం చేయడం గనుక వారు పారిపోలేదు.

పంపి చేయకపోతే, అరెస్టు చేయవలసి వుంటుందని మా చీఫ్ ఎడిటర్‌ను హెచ్చరించాడు. ఎడిటర్ నన్ను పిలచి సిమ్లాకు వెళ్లమని, అక్కడనుంచి "సిమ్లా లేఖ" వ్రాయమని, భగత్‌సింగ్ విచారణ ప్రారంభమయ్యే వరకు అక్కడే ఉండమని అన్నారు.

కేంద్ర శాసనసభ ప్రేక్షకుల గ్యాలరీలో నేను పోలీసులకోసం కాచుకొని వున్నప్పుడు భగత్‌సింగ్ నాతో, తన తరపున వాదించేందుకు ఏర్పాట్లు చేయవలసిందని చెప్పారు. నేను సాజవాన్ భారత్‌సభా కార్యదర్శి, భగత్‌సింగ్ సభ్యుడు. అందువల్ల ఆయన పక్షాన వాదించడానికి ఏర్పాటు చేయడం నా కర్తవ్యంగా భావించాను. లాహోర్‌లోని ఉరుదూ దినపత్రిక "జెయిలీ విలాప్" కార్యాలయానికి ఫోను చేసి, తన తండ్రికి తన సంగతి తెలిపి, వెంటనే ఆయన న్యూఢిల్లీకి రావలసిందని, నన్ను చూడడంకోసం దరఖాస్తు పెట్టుకోవలసిందని చెప్పమని భగత్‌సింగ్ నాతో అన్నాడు.

నేను పోలీసు గ్యాలరీలో వున్న భగత్‌సింగ్‌కు, దత్‌కు గుడ్‌బై చెప్పిన తర్వాత, సరాసరి కాంగ్రెస్ నాయకుడు శ్రీ ఆసఫ్‌అలీ వద్దకు పోయాను. మరునటి ఉదయంనుంచే ఈ కేసును తీసుకోవాలని, ఆ జాతీయ వీరులిద్దరి ఇంటర్వ్యూకోసం దరఖాస్తు పెట్టుకోవాలని కోరాను. ఆసఫ్‌అలీ "మీరు జజ్బాగా రు. 500 లు ఇచ్చే వరకు ఏమి చేయను" అన్నారు. నాకు మహాశ్చర్యం కలిగింది. నా జీతం నెలకు రూ. 250 మాత్రమేనని, అంత మాత్రం అడ్వాన్సు ఇవ్వగలనని నేను అన్నాను. సరేసరి, ఆయన ఒప్పుకోలేదు. వెంటనే అక్కడే 500 రూపాయలు అడ్వాన్సు చెల్లించాలని ఆయన పట్టుపట్టారు. నేను నా మిత్రుడు లాలా శివన్ చంద్ అనే కంట్రాక్టరుకు ఫోను చేశాను. ఆయన చేరుతోనే న్యూఢిల్లీలో దివాన్‌చంద్ సమాచార కేంద్రం స్థాపించబడింది—వెంటనే రు. 250 కావాలని, భగత్‌సింగ్ కేసును తీసుకొనడానికి శ్రీ ఆసఫ్‌అలీకి రు. 500 అడ్వాన్సుగా ఇవ్వవలసివుందని ఆయనకు తెలియజేశాను. లాలా దివాన్ చంద్ గౌరవ మేజిస్ట్రేటు. వెలువలికి బ్రిటిష్ వారికి భక్తుడు. తన శిఖ్కు ఖజాంచి ద్వారా రూ. 500 వెంటనే పంపాడు. మా విప్లవ మిత్రుల కోసం డబ్బు అవసరమైతే అడగమని కూడా అంతకుముందు ఆయన నాతో అన్నారు. ఒకమారు ఆయన తప్పించుకొని పోయిన ఒక విప్లవకారునికి మొదటి తరగతి ప్రయాణంకోసం రూ. 1000 లు ఇచ్చాడు.

రెండు రోజుల తర్వాత నేను మునిసిపల్ కమిటీ సమావేశాన్ని రిపోర్టు చేస్తున్నప్పుడు, సమావేశం వాయిదా పడిన తర్వాత సర్దార్ శోభాసింగ్ నా దగ్గరికి వచ్చారు. మూడు కొత్త 100 రూపాయల నోట్లను నా టేబులో కుక్కుతూ, "ఇది భగత్‌సింగ్ రక్షణ నిధికి నా మొదటి వినయ పూర్వకమైన విరాళం" అన్నారు. ఒక నెల తర్వాత ఆయన నన్ను భోజనానికి పిలిచి, మరో 300 రూపాయలు ఇచ్చాడు. కీర్తిశేషుడు లాలా మదన్ మోహన్‌లాల్ ఆనవిధంగానే యువ విప్లవకారుల సహాయానికి ఇంకా విరాళమిచ్చారు.

గాంధీజీపై అభాండాలు

గాంధీజీ గాంధి—ఇర్విన్ ఒడంబడిక సంప్రతింపులు జరిపేటప్పుడు, ఆ తర్వాత కరాచీ కాంగ్రెస్ సమయంలోను, రవుండ్ టేబుల్ మహాసభకోసం లండన్‌కు బయలు దేరినప్పుడు భగత్‌సింగ్‌ను, అతని సహచరులు రాజాగురు, సుఖ్‌దేవ్‌లను ఉరి శిక్షనుంచి కాపాడడానికి ప్రయత్నించ లేదని దేశంలోని కోటానుకోటి యువకులకు ఆశ్చర్యావేశాలు కలిగాయి. వారు ఆయనపై అకారణంగా అభాండాలు వేశారు. విషయమంతా పూర్తిగా తెలియకుండా గాంధిజీని విమర్శించినవారిలో నేనూ ఒకణ్ణి. యువ వీరుల రక్షణకు గాంధిజీ చేసిన ప్రయత్నాలు ఒక పంజాబ్ నాయకుని బాధ్యతా రహితత్వంవల్ల వ్యర్థం అయాయి. ఆ పంజాబ్ నాయకుని గౌరవం కాపాడడంకోసం గాంధిజీ అసలు సంగతిని ఎప్పుడూ బయట పెట్టలేదు.

భగత్‌సింగ్‌ను, ఆయన సహచరులు రాజాగురు, సుఖ్‌దేవ్‌లను ఉరితీస్తార్న వార్త

(II వ పేజీ చూడుడు)

ధూమపానంవల్ల చర్మానికి చల్లదనం

సిగరెట్లు పొగ పీల్చినప్పుడు చేతి వ్రేళ్ళ, కాలివ్రేళ్ళ, ముంజేతులు చల్లబడతాయని అమెరికాలో థర్మోగ్రాఫ్ అనే ఒక ఆధునిక సాధనంతో జరిపిన పరీక్షలవల్ల తేలింది.

ఈ థర్మోగ్రాఫ్ సాధనం చర్మపు టెంపరేచర్‌లో వచ్చే అతి స్వల్పమైన మార్పులనుకూడా తెలుపగలదు.

అట్లా చేస్తూనే చర్మ పైభాగాన్ని ఎలెక్ట్రానికల్‌గా పరీక్షిస్తుంది. తన పరిశీలనలను ఫోటోగ్రాఫుల రూపంలో నమోదు చేస్తుంది. ఇతర విషయాలతోపాటు రొమ్ము కాన్సర్‌ను కనుగొనటానికికూడా ఈ సాధనాన్ని ప్రయోగ రీత్యా ఉపయోగిస్తున్నారు.

ఫిలడెల్ఫియాలో నల్గురు డాక్టర్లు ఈ సిగరెట్లు పొగ పరీక్షలు జరిపారు. వీరంతా వైద్యవిద్యాలయాలతోసంబంధం ఉన్నవారే. థర్మోగ్రాఫ్ టెంపరేచర్ కొలతలను ఎంత బాగా ఉపయోగపడుతుందో నిరూపించటానికి వీరి పరీక్షలు జరిపారు.

ఆరోగ్యం బాగా ఉన్న వ్యక్తులను కొందరు సిగరెట్టు కాల్చేవారినీ, కాల్చనివారినీ వారు పరీక్షించారు. యువకులను మధ్యవయస్కులనూ పరీక్షించారు. ఈ చల్ల బడటం ఒక్కొక్కరి విషయంలో ఒక్కొక్కలాగా ఉన్నది. ఒకే వ్యక్తిలో కూడా ఒక్కొక్కసారి ఇది ఒక్కొక్క విధంగా జరిగింది.

అయితే, ప్రతివారిలోనూ ఈ చల్లబడటం అనేది జరిగింది. చర్మ రక్తనాళాలమీద నికోటిన్ ప్రభావం దీనివల్ల తెలుస్తున్నది, అని వారు తెలిపారు.

పొగ పీల్చినతరువాత రెండు నిమిషాలలో చల్ల బడటం ప్రారంభమైంది. 45 నిమిషాల తరువాత బాగా హెచ్చింది. 90 నిమిషాల అనంతరం మళ్లీ చర్మపు ఉష్ణం మామూలు అయింది.

చెర్లోపల్లిలో

పునాదిరాయి గూడా నిలవని హిందూస్తాన్ కేబిల్ కర్మాగారం

వార్తయందు జగము వర్తిల్లుచున్నది. వార్త లేనిదే జగత్తు అంధకార బంధురమే. అందు నిమిత్తం వార్తా ప్రసార సౌకర్యానికి ఆధునిక యుగంలో టెలిఫోన్ల వ్యాప్తి చేస్తున్నారు. వార్తల వ్యాప్తికి కేబిల్స్ ఉత్పత్తి కావాలి. కేబిల్స్ ఉత్పత్తికోసం భారత ప్రభుత్వం హిందూస్థాన్ కేబిల్ కంపెనీని స్థాపించింది. కేబిల్స్ ఉత్పత్తికి సీసం, రాగి, విదేశాలనుంచి దిగుమతి చేసుకోవాలి. పశ్చిమ బెంగాల్‌లోని రూపనారాయణపూర్‌లో ఈ కేబిల్స్ కర్మాగార ప్రథమ విభాగాన్ని నెలకొల్పారు.

1967 జనవరి 10 వ తేదీన ఈ కర్మాగారం రెండవ విభాగానికి చెర్లోపల్లిలో అప్పటి పరిశ్రమల మంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య శంఖు స్థాపన చేశారు. హైదరాబాద్ కీర్తి పన్నెండు మైళ్లు. రైలు స్టేషను గూడా ఈ మధ్యనే ఏర్పడింది. చెర్లోపల్లి కర్మాగారానికి 9 స్థర కోట్ల రూపాయలు పెట్టుబడి ఖర్చు అవుతుందని అంచనా వేశారు. నాలుగు వేలమందికి ఉపాధి కల్పిస్తుందని ఆశించారు. రెండవ కర్మాగారానికి కావలసిన యంత్రాలను భారత ఇంజినీర్లే తయారు చేశారని 1967 జనవరి 7 తేదీన హైదరాబాద్‌లో జరిగిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో సంస్థ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ సేన్ గుప్త ఘనంగా ప్రకటించారు. 1969 నాటికి ఉత్పత్తి ప్రారంభిస్తుందని ఉద్ఘాటించారు. ఏటా 8 వేల కిలో మీటర్ల కేబిల్స్‌ను చెర్లోపల్లి కర్మాగారం తయారు చేస్తుందని ఆశపెట్టారు.

1967 గడచినది. 1968 గూడా గడచిపోయినట్టే. అంత ఆశలు కల్పించిన చెర్లోపల్లి కర్మాగార పథకం ఎక్కడ? ఆకాశపథంలో! ఇప్పుడు చెర్లోపల్లిలో పునాదిరాయి గూడా మిగులేదు! పని జరపకుండా ఆ రాయి అక్కడే ఉంటే దాన్ని ఎవరైనా ఎత్తుకు పోతారేమోనని రాష్ట్ర పరిశ్రమల శాఖ కార్యాలయంవారు అక్కడనుంచి తీసి జాగ్రత్త పెట్టారట. మీ రాయి మీరు జాగ్రత్త పెట్టుకోండి' అని టెలిఫోన్ల జిల్లా మేనేజరు కార్యాలయంవారికి రాష్ట్ర పరిశ్రమలశాఖ కార్యాలయంవారు హెచ్చరిక ఇచ్చారు. అయితే ఆ రాయిని వారు ఇంకా తీసుకు వెళ్లిన జాడ కానరాలేదు. పరిశ్రమల శాఖ డైరెక్టరు కార్యాలయంలోనే అది మూలుగుతూ ఉంది.

ఈ సందర్భంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అల్పమత్తులయ్యారు. కేంద్ర ప్రభుత్వాన్ని పదేపదే నిమ్మకు నీరెత్తినట్లు కూర్చున్నారేమని హెచ్చరిస్తున్నారు. భారత ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వరంగంలో పెట్టే పరిశ్రమల స్థాపనలలో చూపిస్తున్న అలసత్వాన్ని నిరసిస్తూ ఘాటైన ఒక లేఖ వ్రాశారు. ప్రాంతీయ అసమానత్వం కూడదని విన్నవించారు. హిందూస్థాన్ కేబిల్స్ చెర్లోపల్లి కర్మాగారం పనిని ఇప్పటికైనా ప్రారంభించం డన్నారు. పని కొనసాగించకపోతే పరిశ్రామికంగా వెనుకపడిన ఆంధ్ర ప్రాంత ప్రజా హృదయం ఎంత ఆక్రోశం పొందుతుందో, ఎంత క్షోభిస్తుందో గ్రహించమన్నారు. నిర్లిప్తతను విడనాడి త్వరగా కార్యాచరణకు పూనుకోమని అర్థించారు.

భారత ప్రభుత్వం వెనుకపడిన ప్రాంతాలను ముందుకు తెస్తామంటూనే పారిశ్రామికంగా ముందంజవేసిన బొంబై, కలకత్తా, మద్రాసు ప్రాంతాలకే కొత్త పరిశ్రమలను చాలవరకు కట్టబెట్టుతోందనటానికి అనేక నిదర్శనాలున్నాయి. విశాఖపట్నంలో అయిదవ ఉక్కు కర్మాగారాన్ని నెలకొల్పుతామని మాట ఇచ్చారు. మాట తప్పారు. ఉక్కు కర్మాగారంకోసం ఆంధ్రా పని యావత్తూ ఒక్కుమ్మడిగా ఉరుకెత్తిపోయింది. ఉక్కు కర్మాగారం మటుకు హుళక్కి అయింది. ఈ అవమానాన్ని ఆంధ్రులు ఇప్పటికీ దిగమింగారుకాని మరచిపోలేదు. ఎప్పటికైనా అన్న మాటను పాలించకపోతారా అనే ఆశతో ఎదురు చూస్తున్నారు.

రామచంద్రపురంలో బారీ విద్యుత్ కర్మాగారాన్ని పెద్ద ఎత్తున పెడతామని మాట ఇచ్చారు. తేలా కర్మాగార స్థాపన వచ్చేసరికి బాయిలర్ల విభాగాన్ని తిరువిరాపల్లికి తరలించారు. ఇక కూకట్‌పల్లిలో మిశ్రమ ఔషధాగారాన్ని నెలకొల్పుతామన్నారు. అది పెద్ద ఎత్తునే సుమా అన్నారు. తీరా కర్మాగార స్థాపన వచ్చేసరికి శత్రు విభాగాన్ని మద్రాసుకు తరలించుకుపోయారు. అణుశక్తినుంచి విద్యుత్తును ఉత్పత్తి చెయ్యడానికి శ్రీశైలం అనువైన ప్రదేశాల్లో ఒకటి అని ప్రవీణులు చెప్పారు. దాన్నికూడా కల్పకేక్యానికే తరలించారు. కొత్తగూడెంలో చక్కని బొగ్గు దొరుకుతుంది. దాన్ని పారిశ్రామిక కేంద్రంగా చెయ్యండయ్యా అంటే చెవికి ఎక్కదు. అంతకన్న నాసి రకం బొగ్గు ఉన్న నైవేలినుంచి వారి దృష్టి తిరిగిరాదు. విశాఖపట్నంలో తుత్తునాగం కరిగించే కర్మాగారం పెడ్తామన్నారు. ఇప్పుడు దాన్ని గూడా 'హాల్ట్—పెమ్మం'టున్నారు. విశాఖ వెలుపలి పోర్టు పథకం గూడా నత్తగుల్ల నడకగా ఉన్నది. రామగుండంలో ప్రభుత్వరంగంలో ఎరువుల కర్మాగారం పెట్టడని ప్రవీణులు చెప్పారు. అందుకు మీన మేషాలు లెక్కపెడ్తున్నారు. ఎంత సేపటికి భారత ప్రభుత్వ వైఖరి అర చేతిలో వైకుంఠాన్ని చూపించడమే. క్రియలో తృప్తికరమైన పని చెయ్యడం లేదనే ప్రజల అనుభవం.

చెర్లోపల్లి కర్మాగారానికి పునాదిరాయి వేసిన అప్పటి మంత్రి ఈనాడు పరిశ్రమల మంత్రిగా లేకపోవచ్చు, గాని ప్రభుత్వం పక్షాన ఇచ్చిన హామీ హామీయే గదా! తరువాత కొనసాగుతున్న ప్రభుత్వంలో వచ్చిన మంత్రులు దాన్ని పాలించవలసిన బాధ్యత లేదా? మంత్రి మారినంత మాత్రాన ప్రభుత్వ యంత్రాంగం చేసిన నిర్ణయాలకు కూడా తిలోదకాలు ఇవ్వవలసినదేనా? ఇప్పుడు దీనికి అభ్యంతరం భారత ప్రభుత్వ ఆర్థికశాఖది అంటున్నారు. ప్రయివేటురంగంలో దీన్ని విస్తృతం చేసుకోవచ్చు. డబ్బు లేని ఇబ్బంది లోజల్లో ప్రభుత్వరంగం దీన్ని పెట్టే దీనికి డబ్బు ఎందుకు పెట్టాలి అనలు! కేంద్ర ఆర్థిక శాఖ ఇబ్బంది ఆంధ్ర వచ్చేసరికే వస్తుంది కాబోలు!

టెలిఫోను, టెలిగ్రాఫ్ సంబంధాలను కలపడానికి టెలి కమ్యూనికేషన్లు ముఖ్యమైనవి. టెలిఫోన్ల విస్తరణకు ఈ కేబిల్ ఉత్పత్తి అత్యంతం ముఖ్యమైనది. చెర్లోపల్లి కర్మాగారానికి శంఖుస్థాపన జరుపుతూ అప్పటి పరిశ్రమల మంత్రి ఈ మాటను నొక్కి వక్కాణించారు. స్వాతంత్ర్యం వచ్చేసరికి మనదేశంలో టెలిఫోన్ల సంఖ్య 112 వేలు. 1967 జనవరికి ఆ సంఖ్య 881 వేలుకు పెరిగింది. టెలిఫోన్ ఎక్స్‌ఛేంజిల సంఖ్య స్వరాజ్యం చేసేసరికి 321. 1967 జనవరి నాటికి ఆ సంఖ్య 2688 కి పెరిగింది. నాల్గవ ప్రణాళిక అంతానికి ఎక్స్‌ఛేంజిల సంఖ్య 4500 లకు, టెలిఫోన్ కనెక్షన్ల సంఖ్య 1530 వేలకు పెంచాలనుకున్నారు.

నాల్గవ పంచవర్ష ప్రణాళికలో టెలి కమ్యూనికేషన్ల అభివృద్ధికి 408 కోట్ల రూపాయలు వెచ్చించాలని భారత పరిశ్రమల శాఖ అంచనా. హిందూస్థాన్ కేబిల్స్ 1967 నాటికి పెట్టిన పెట్టుబడి 565 లక్షల రూపాయలు. అందులో 188 లక్షల రూపాయలు కంపెనీ తన స్వంత వనరుల నుంచి సేకరించినది. అయిదేళ్లు కంపెనీ శాశ్వత పెట్టుబడులపై ఆరు శాతం నిలకడగా డివిడెండ్ ఇస్తూవచ్చింది. కార్మికవాడలో సహా విస్తరణ కార్యక్రమాలపాలు 16 కోట్ల రూపాయల వరకు గూడా పథకాలు ఆమోదించినది.

కో—ఆక్సియల్ కేబిల్స్ విషయంలో ఆ విదేశాలపై ఆధారపడవలసిన అవసరం గూడా రాదని ఆశించారు. "లాంచనప్రాయంగా మంజూరు నివ్వడంలోగాని, పని నిర్వహణలోగాని ఎలాంటి ఇబ్బందులు రావు అని మేనేజింగ్ డైరెక్టరుకు, సంస్థ ఇంజనీర్లకు హామీ ఇస్తున్నాను" అని భారత పరిశ్రమలమంత్రిగా చెర్లోపల్లి కర్మాగారానికి ఇంఖా స్థాపన జరుపుతూ శ్రీ దామోదరం సంజీవయ్యలనాడు హామీ ఇచ్చారు.

ఈనాడు శ్రీ సంజీవయ్య కేంద్రంలో మంత్రిగా లేకపోవచ్చు. ఆ సభకు అధ్యక్షుడు వహించిన శ్రీ మహిదీ నవాజ్‌జంగ్ జీవించి శేషులు అయి ఉండవచ్చు. ప్రభుత్వసమక్షాన ఇచ్చిన హామీలు అంతటితో ఏమయ్యాయి అయి పోవలసిందేనా?

రాష్ట్ర ప్రభుత్వ, రాష్ట్ర ప్రజల అంత

(II వ పేజీ చూడుడు)

1967 జనవరి 10వ తేదీన చెర్లోపల్లిలో హిందూస్థాన్ కేబిల్స్ రెండవ విభాగానికి శంఖుస్థాపన జరుపుతున్న శ్రీ సంజీవయ్య. సభాధ్యక్షతవహించిన కీ. శే. మెహిదీ నవాజ్‌జంగ్.

ప్రాణి జాత వినియంత- డి. ఎన్. ఏ. కథ

మనలో ప్రతి ఒక్కరం, అంగుళంలో మరారవ మూడు వంతుల వంతు (సెంటిమీటరులో నూట పద్దెనిమిదో ఎంతు) వ్యాసం ఉండే గోళాకారపు ఏక కణం నుండి పెరుగుతాం. ఇది పొదగబడిన మనిషిగుడ్డు తాలూకు జీవకణం.

ఈ కణం చాలా చిన్నదిగా ఉంటుంది. ఇది కంటికి బాగా ఆనదు. తల్లితండ్రుల పద్ధ నుండి మనకు సంక్రమించే లక్షణాలు దీని లోనే ఉంటాయి.

ఈ లక్షణాలలో అనేకం (అన్నికావు)— కణం మధ్యలోని బీజస్థానం (న్యూక్లియస్)లో ఉంటాయి. అవి క్రోమోజోమ్‌లు అనే పదార్థాలలో ఉంటాయి. క్రోమోజోమ్‌లు మొత్తం నలభై యారు. తల్లి నుండి ఇరవై

శ్రీ పి. వి. ఆర్. శర్మ

మూడు క్రోమోజోమ్‌లు, తండ్రి నుండి ఇరవై వేడు క్రోమోజోమ్‌లు సంక్రమిస్తాయి. ఈ 46 క్రోమోజోమ్‌లలో 'జీన్'లు ఉంటాయి. జీన్లు ఎన్నో రకాలుగా ఉన్నాయి. అవి బహుశా లక్ష రకాలు ఉంటాయి.

సమిష్టిగా ఈ జీన్లు, ఆ చిన్న గ్రుడ్డు కణం నుండి మనం ఎలా పెరగాల్సి వున్నదో నిర్దేశించే ఆదేశాల సముదాయం వంటివి. వాటిని మనుష్యకు వంటకం తయారు చేసుకొనడానికి ఉద్దేశింపబడిన పద్ధతులు —రిసిపీలు— అని చెప్పుకోవచ్చును.

ఈ రిసిపీని ఉపయోగించుకోవాలంటే ముడి పదార్థాలు అవసరం. పూర్తిగా ఎదగటానికి పది టన్నులు మొదలుకుని పదిహేను టన్నుల వరకు మనం తీసుకునే ఆహారం, మనం త్రాగే నీళ్ళు, మనం పీల్చుకునే గాలి ఈ ముడి పదార్థాలు. సరైన మోతాదులో, సక్రమంలో ఈ ముడి పదార్థాలు మనకు లభించాలి. లేకపోతే బెరబెరి, పెల్లగ్రా (చర్మం పగలటం, చివరకు మతి చాంచల్యం సంభవించే ఒక జబ్బు), రికెట్స్ వంటి జబ్బులు—పోషకాహారం లేకపోవటం వల్ల వచ్చే జబ్బులు వస్తాయి.

వీటన్నిటికితోడు దేహానికి సంబంధించిన స్థితిగతులు, రసాయనిక స్థితిగతులు సరిగ్గా ఉండాలి. ఉదాహరణకు మన చుట్టుపక్కల ఉండే ఉష్ణోగ్రత ఒక హద్దు లోపల ఉండాలి. కేక్‌ను కాల్చటం (బేక్ చేయటం) వంటిది. ఈ వంటకం చేసే పద్ధతి తెలిసి వుండాలి. ముడి పదార్థాలు అన్నిటినీ సరైన మోతాదులో, సరైన క్రమంలో కలిపి వుండాలి. వాతావరణం, ఉదాహరణకు పొయ్యి ఉష్ణోగ్రత సరిగ్గా ఉండాలి. పోతే మనుష్యులు కేక్ కన్నా ఎంతో చిక్కు వ్యవహారం వంటారు.

వంశ పారంపర్య లక్షణాలకు సంబంధించిన ఆదేశాలు మన దేహాలలో ఎలా వ్రాయబడి వున్నాయి?

ఈ భాష చాలా సులభంగా ఉన్నట్టు మనకు ఈనాడు తెలుసును. దీనిలో కొద్ది దక్షిణ్ణ మాడక్షరాల మాటలు ఉన్నాయి. అవి నాలుగు అక్షరాల వర్ణమాల నుండి తయారైనాయి.

ఈ అక్షరాలు సరిగ్గా మన అక్షరక్రమంలోని అక్షరాల మాదిరిగా లేని మాట నిజమే. అవి అలా ఉండవు. ఈ అక్షరాలు డిఆక్సిరిబో న్యూక్లిక్ యాసిడ్ (దీనిని సూక్ష్మంగా డి. ఎన్. ఏ. అంటారు) అనే పేరుకల నిడివైన అణువులలోని భాగాలు)యానిట్లు).

డాక్టర్ జార్జ్ డబ్ల్యూ. బీడిల్.

డాక్టర్ జార్జిడబ్ల్యు.బీడిల్

మూడు క్రోమోజోమ్‌లు, తండ్రి నుండి ఇరవై వేడు క్రోమోజోమ్‌లు సంక్రమిస్తాయి. ఈ 46 క్రోమోజోమ్‌లలో 'జీన్'లు ఉంటాయి. జీన్లు ఎన్నో రకాలుగా ఉన్నాయి. అవి బహుశా లక్ష రకాలు ఉంటాయి.

సమిష్టిగా ఈ జీన్లు, ఆ చిన్న గ్రుడ్డు కణం నుండి మనం ఎలా పెరగాల్సి వున్నదో నిర్దేశించే ఆదేశాల సముదాయం వంటివి. వాటిని మనుష్యకు వంటకం తయారు చేసుకొనడానికి ఉద్దేశింపబడిన పద్ధతులు —రిసిపీలు— అని చెప్పుకోవచ్చును.

